Sri Chaitanya
NEET-LONG TERM
VAIDYAH 2026
ADMISSIONS OPEN

WWW.nindam.co.in


తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, జూన్ 15, 2025 | సంపుటి - 21 | సంచిక 269 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## NEET 2025 Results

# పిల్లలు డాక్టర్ కావాలని ఎన్నో త్యాగాలు చేసి... అలుపెరుగని శ్రమ చేసిన తల్లిదండ్రులకు తమ పిల్లలకు దేశం గర్వించే ర్యాంకులను అందించిన హైదరాబాద్ శ్రీచైతన్య

Infinity Learn



Smt. Sushma
Academic Director

### ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 1000 లోపు 98 ర్యాంకులు

| RANK | Name | Appl. No. |
|---|---|---|
| 108 | R BRAHMANI | APPL. NO. 250410053079 |
| 116 | KANDREGULA NITHI | APPL. NO. 250411110941 |
| 129 | B V ABHINAY CHOWDARY | APPL. NO. 250410061099 |
| 132 | UTKARSH JHA | APPL. NO. 250410441511* |
| 133 | S KAMMUGARI MD SOHAEL | APPL. NO. 250410233201 |
| 158 | DIVYA | APPL. NO. 250410401431 |
| 170 | TANMAY TEJUS | APPL. NO. 250411343969* |
| 192 | NAGA MANASVINI SIVA | APPL. NO. 250410556842 |
| 206 | PRATEEK SINGH | APPL. NO. 250410166703* |
| 208 | ADIVISWAMY MATAM A | APPL. NO. 250410017501 |
| 222 | PONTHALA TRIVIKRAM | APPL. NO. 250410169349 |
| 225 | PANSHUL SINGH | APPL. NO. 250410078657* |
| 228 | CHADA AKSHITH | APPL. NO. 250410097993 |
| 233 | NIVEDITA GUPTA | APPL. NO. 250410106793* |
| 238 | TATINENI SREENIDHI | APPL. NO. 250411598023 |
| 249 | V VALLI DEVASENA | APPL. NO. 250410014655 |
| 258 | R JAGANNIVASAM | APPL. NO. 250410083597* |
| 265 | SABBANI LALITH VARENYA | APPL. NO. 250410057971 |
| 286 | HEM HASITH NATTAVA | APPL. NO. 250410009889 |
| 294 | NITESH R DIPALI | APPL. NO. 250410268406 |
| 298 | SAUMYE GOYAL | APPL. NO. 250410002220* |
| 308 | SHRUTI BOYANI | APPL. NO. 250410269921 |
| 311 | YASHITA | APPL. NO. 250410303113* |
| 336 | P RACHALA SHAINAND | APPL. NO. 250410061602 |
| 341 | MOHAMMED YUSUF | APPL. NO. 250410017595* |
| 345 | M VAISHNAVI | APPL. NO. 250411403613 |
| 358 | DASARI JAHNAVI | APPL. NO. 250410750810 |
| 363 | ANUJ GUPTA | APPL. NO. 250410719335* |
| 388 | LALIT SAI KOSARAJU | APPL. NO. 250410041557 |
| 401 | ANAS MUZAFFAR | APPL. NO. 250410040852 |
| 403 | ASHUTOSH VERMA | APPL. NO. 250411080554* |
| 430 | OM ANAND | APPL. NO. 250410002649* |
| 432 | AYAN AADEEP | APPL. NO. 250410016650* |
| 433 | PAGADPWAR HARSHIT | APPL. NO. 250410177804 |
| 443 | RUCHI GOYAL | APPL. NO. 250410071325 |
| 443 | GORANTLA SAI RITHVIK | APPL. NO. 250410042963 |
| 444 | KRUTHIKA J | APPL. NO. 250411497663 |
| 464 | UNNATI GARG | APPL. NO. 250411402080 * |
| 469 | K AKHIRANAND REDDY | APPL. NO. 250410050112 |
| 473 | JASWATH C S | APPL. NO. 250410134137 |
| 510 | PRATYUSH PANDEY | APPL. NO. 250410702013* |
| 516 | O AARUSH LAKSHMAN | APPL. NO. 250410097734 |
| 519 | SURYANSH SINGH PATEL | APPL. NO. 250410056570* |
| 551 | M CHANDAN ABHINAV SAI | APPL. NO. 250410600042 |
| 553 | SIDDHARTH SASIKUMAR | APPL. NO. 250410002036 |
| 565 | GURU SAI L V | APPL. NO. 250410428332 |
| 583 | AGARWAL ANANYA | APPL. NO. 250410044730* |
| 601 | NAVEEN JAYAVEL V | APPL. NO. 250410202861 |
| 609 | DAVAN BABU | APPL. NO. 250410128098 |
| 612 | HEMILA PATEL | APPL. NO. 250410052230* |
| 617 | PRITHVI S | APPL. NO. 250410169533 |
| 629 | SARTHAK S VALEKAR | APPL. NO. 250410228418 |
| 643 | AVANTHIKA SUBASH | APPL. NO. 250410442476 |
| 654 | SHAIK NIHAL PARVEZ | APPL. NO. 250411053696 |
| 660 | HARISH GOUTHAM | APPL. NO. 250410235806 |
| 672 | MARRAPU JAYADEEP | APPL. NO. 250410050652 |
| 681 | SYEDA FARIYA ADEEN | APPL. NO. 250410017889 |
| 682 | HARDIK KAPOOR | APPL. NO. 250410007041 |
| 706 | NALLAM VAMSI KRISHNA | APPL. NO. 250410077741 |
| 710 | KOSURI EEKSHITH VARMA | APPL. NO. 250410620416 |
| 714 | CHENNAMARAJU PRAKHYA | APPL. NO. 250410051947 |
| 718 | BEHARA SAI SAATVIKA | APPL. NO. 250410081021 |
| 723 | MADHUMITA JOSHI | APPL. NO. 250410112258 |
| 738 | TIRUMANI DEZINY | APPL. NO. 250410243206 |
| 764 | NIDHEESH VINAY RAO | APPL. NO. 250410058172 |
| 765 | ASHUTHOSH M | APPL. NO. 250410079723 |
| 767 | BANDLAMUDI CHANAKYA | APPL. NO. 250410579953 |
| 803 | NIHAL SAGAR VISHNU | APPL. NO. 250410180924 |
| 817 | ZAHEDA AREEBA | APPL. NO. 250410026151 |
| 830 | P RUDRA SRI GANESH | APPL. NO. 250410282124 |
| 840 | M AKUL YADAV | APPL. NO. 250410530843 |
| 857 | VEDANT PATIL | APPL. NO. 250410014255* |
| 861 | KORADALA PRAGNA | APPL. NO. 250410383865 |
| 871 | A TANUSHREE | APPL. NO. 250410191374 |
| 875 | GIRADA LAKSHMI CHARAN | APPL. NO. 250410455787 |
| 879 | CHETAN SAI V | APPL. NO. 250410094970 |
| 903 | ATHARVA | APPL. NO. 250410588881* |
| 933 | ADVIKA MULLAPUDI | APPL. NO. 250410652496 |
| 935 | JAVVAJI RUPESH | APPL. NO. 250410422563 |

*T & C apply | Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice | Note: The information is as per students feedback | *DLP / AITS

## VAIDYAH-26
NEET LONGTERM PROGRAM
**Admissions Open**

## WHILE OTHERS TEACH, WE TRANSFORM ASPIRANTS INTO TOPPERS

Sri Chaitanya's revolutionary **VAIDYAH Program** for NEET Long-Term aspirants has delivered unmatched success in NEET . With a focused curriculum, expert mentorship and rigorous training, 2 out of every 3 students have achieved their dream of entering top medical colleges!

- Personalized guidance by senior faculty
- Daily practice & intensive revision
- Stress-free, student-friendly learning environment
- Proven track record of top ranks and high selection ratio

**Merit concessions based on NEET-2025 Marks in Telangana**

| Marks range | Concession |
|---|---|
| >370 | 90% |
| 360 to 369 | 75% |
| 350 to 359 | 60% |
| 340 to 349 | 50% |
| 330 to 339 | 40% |
| 320 to 329 | 30% |
| 300 to 319 | 20% |

Note: above concessions are applicable upto 20th June 2025

**HYDERABAD: DILSUKHNAGAR ZONE: BOYS RESIDENTIAL:** HERITAGE BUILDING A/C: **9177529351** | PANANIYA SEMI A/C: **8247845513** | **GIRLS RESIDENTIAL:** BANDLAGUDA A/C: **8247008202** | LB NAGAR SEMI A/C: **9177034563** | DSNR DAYS ZONAL: **9100114830** | **NARAYANAGUDA** NEW LTC CAMPUS: **9154137370** | **KUKATPALLY ZONE:** BOYS RESIDENTIAL: AGASTYA SRI BHAVAN-3 A/C: **9100984961** | AGASTYA SRI BHAVAN-2 SEMI A/C: **9949436457** | VYAS BHAVAN MALLAMPET: **9963964188** | GIRLS RESIDENTIAL: SAI SOUDHAM-2 A/C: **9177507382** | LAND MARK NON-A/C: **9701640765** | VIDHATHRI BHAVAN SEMI A/C: **8977002958**, **KPHB RAMAN BHAVAN: 9676990309** | **KUKATPALLY DAY SCHOLAR: 9177111845** | **MADINAGUDA**: **9177016306** | **SR NAGAR**: AKSARA BHAVAN: **8099287694**

# శ్రీచైతన్య
విద్యాసంస్థలు

Scan the QR code for Registration

## Sri Chaitanya ACADEMY
**India's Most Trusted**
**Result-Oriented Coaching Center!**

**ADMISSIONS OPEN**
**NEET & IIT-JEE**
**1 & 2 Years Courses**



GUKESH DOMMARAJU
World Chess Champion

HYDERABAD: KUKATPALLY - **91778 67087** | KONDAPUR - **95151 11428** | SUCHITRA - **70931 27444** | TRIMULGHERRY - **91774 44837** | DILSUKHNAGAR - **91774 44326** | HIMAYATHNAGAR - **91774 44341** | AMEERPET - **95151 11054** | SHAIKPET - **91774 44350**

## Know Your Place Among Crores of Students
Want to Know Your level for National Success? Discover the Only Way to Find Out...

India's largest scholarship amount
Get UPTO **100% SCHOLARSHIP***
- NASA Trips
- Gadgets
- Cash Prizes

FOR GRADES 7-12
**SCORE 2025**
INDIA S LARGEST SCHOLARSHIP EXAM

For students of classes 3 to 11 (CBSE & STATE)
శ్రీచైతన్య స్కూల్ టెక్నో కరిక్యులమ్
ఐఐటీ, మెడికల్, ఒలింపియాడ్ & ఇతర పోటీ పరీక్షలకు సాటిలేని ఎంపిక

Sri Chaitanya Educational Institutions | Infinity Learn

రిజిస్ట్రేషన్లు జరుగుతున్నవి
Scan the QR code for Registration

**Exam Dates ≫ 28 సెప్టెంబర్ & 12 అక్టోబర్ 2025**

SCHOOL: 040 7104 5045 | COLLEGE: 040-6606 0606 | SCORE: 1800 121 600 600 | INFINITY LEARN: www.infinitylearn.com/score

WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, జూన్ 15, 2025 | సంపుటి - 21 | సంచిక 269 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

శుభాంశు శుక్లా అంతరిక్ష
## యాత్రకు రెడీ
19న స్పేస్ స్టేషన్‌కు ముహూర్తం ఖరారు



TV3 CHANNEL

జగన్‌తో మిలాఖత్ అయి
## కృష్ణా జలాల దోపిడీ
హరీష్ వ్యాఖ్యలపై
మండిపడ్డ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
10






నివేదిక రాగానే
# చర్యలు
## విమాన ప్రమాదాన్ని అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నాం

- విమాన ప్రమాద ఘటనపై ఐదుగురితో కమిటీ
- వివిధ రంగాల నిపుణులతో ఉన్నతస్థాయి దర్యాప్తు
- బ్లాక్‌బాక్స్ సమాచారం కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నాం
- భవిష్యత్‌లో ప్రమాదాలు జరక్కుండా లోతుగా అధ్యయనం
- కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు

**న్యూఢిల్లీ,జూన్14 (నినాదం):**

అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన దుర్ఘటనను పౌర విమానయాన శాఖ అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. విమానయాన భద్రతపై శనివారం ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం దిల్లీలో మీడియాతో మాట్లాడారు. ప్రమాదం జరిగిన వెంటనే ఘటనాస్థలిలో సహాయచర్యలు చేపట్టినట్లు తెలిపారు. గుజరాత్ ప్రభుత్వం, పౌరవిమానయాన శాఖ సంయుక్తంగా స్పందించినట్లు పేర్కొన్నారు. ఘటన జరిగిన వెంటనే మంటలార్పి.. మృతదేహాలను అక్కడి నుంచి తరలించాం. దుర్ఘటనపై విచారణకు తక్షణమే ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశాం. అవసరమైతే మరికొంత మంది సభ్యులనూ బృందంలో చేరుస్తాం.

10లో..

విమాన ప్రమాద బాధితులకు
### రూ.25లక్షల తక్షణ సాయం
ఆర్థిక సాయం ప్రకటించిన ఎయిర్ ఇండియా సంస్థ

### విమాన ప్రమాదాలు జరక్కుండా అప్రమత్తం
అంతర్గత ఆడిటింగ్‌లు..ప్రత్యేక తనిఖీలు

ఎయిరిండియా బోర్డు నిర్ణయం
వివరాలు 10లో..





# ఎన్టీపీసీలో బొగ్గు దొంగలు

- పట్టుకున్న సిఐఎస్ఎఫ్ అధికారులు
- రూ 30 వేల బొగ్గు స్వాధీనం
- నగదు,మూడు వాహనాలు,రెండు సెల్ ఫోన్లు సైతం
- ఏజీఎం హేమంత్ భీంసేన్ షిండే వెల్లడి

**గోదావరిఖని,జూన్ 14(నినాదం):**

సుమారు ఆరేళ్లక్రితం అప్పటి ఏఎస్పీ విష్ణు ఎస్ వారియర్ చర్యలతో ఆగిన ఎన్టీపీసీ బొగ్గు అక్రమ రవాణా కొద్దిరోజుల క్రితం మళ్లీ మొదలైంది. ఎల్కలపల్లికి చెందిన శ్రీను అనే వ్యక్తి సాగిస్తున్న ఈ దందాలో ఎన్టీపీసీ సంస్థకు చెందిన రూ కోట్లాది విలువచేసే బొగ్గు స్మగ్లింగ్ కు గురవుతోంది.

కాగా శనివారం సిఐఎస్ఎఫ్ అధికారులు ప్రత్యేక దాడులు నిర్వహించి అక్రమార్కుల ఆట కట్టించారు.

**వివరాలిలా ఉన్నాయి..**

ప్లాంట్ సమీపంలోని లక్ష్మీ పురం ప్రాంతంలో ఎన్‌టిపిసి రైల్వే వ్యాగన్ల నుండి బొగ్గును దొంగిలించడానికి కొంతమంది దొంగలు ప్రయత్నిస్తున్నారని, సుమారు మధ్యాహ్నం 3 గంటల ప్రాంతో సిఐఎస్ఎఫ్ అధికారులకు నమ్మదగిన సమాచారం అందింది.దీంతో యూనిట్ కమాండర్,అరవింద్ కుమార్, సీనియర్ కమాండెంట్ పర్యవేక్షణలో స్పార్ష్ తాలియన్, ఎసి/ప్లాంట్, సిఐడబ్ల్యు, క్యూఆర్టి, ఇతర సిఐఎస్ఎఫ్ సిబ్బంది వెంటనే దాడులు నిర్వహించారు.ఈ క్రమంలో కొంతమంది బొగ్గును అక్రమంగా దొంగిలించి వాహనాల్లోకి లోడ్ చేస్తున్నట్లు గమనించారు. కాగా సిఐఎస్ఎఫ్ సిబ్బందిని చూసి, దుండగులు పారిపోయారు. వి. శ్రీను అనేవ్యక్తిని అక్కడికక్కడే పట్టుకున్నారు. అనంతరం బొగ్గుతో నిండిన రెండు వాహనాలు,ఓ మోటారు సైకిల్ ను పట్టుకున్నారు.
దీంతో పాటు శ్రీను నుండి రూ 18,470/- నగదు, 02 కీప్యాడ్ ఫోన్లు, స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం ఎన్‌టిపిసి పోలీస్ స్టేషన్‌కు శ్రీనును అప్పగించినట్లు ఏజీఎం హేమంత్ భీం సేన్ తెలిపారు.

## జి-7 సదస్సులో పాల్గొననున్న ప్రధాని
నేటినుంచి మూడ్రోజుల పాటు విదేశీ పర్యటన



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం నాడు మూడు దేశాల పర్యటనకు వెళ్తున్నారు. ఈనెల 15-16 తేదీల్లో సైప్రస్ లో పర్యటిస్తారు. 16-17 తేదీల్లో కెనడాలోని జీ-7 సదస్సులో పాల్గొంటారు. 18న క్రొయేషియా లో పర్యటిస్తారు.
10

## ఆధార్ అప్‌డేట్ గడువు పొడిగింపు




ఆధార్ అప్‌డేట్ చేసుకునే వారికి భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ఉడాయ్ మరోమారు వెసలుబాటు కల్పించింది. ఆధార్ అప్‌డేట్ చేసుకునేందుకు ఇచ్చిన గడువును మరోసారి పొడిగిస్తున్నట్లు ప్రకటించింది.

ఇజ్రాయెల్,ఇరాన్ పరస్పర
# దాడులతో ఉద్రిక్తత

క్షిపణి దాడులు ఆపకుంటే టెహ్రాన్‌ను ధ్వంసం చేస్తామన్న ఇజ్రాయిల్

ఇజ్రాయెల్,ఇరాన్ పరస్పర దాడులతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తత పెరుగుతోంది. ఇరాన్ క్షిపణి దాడుల క్రమంలో శనివారం ఇజ్రాయెల్ రక్షణ మంత్రి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఇజ్రాయెల్ పై క్షిపణి దాడులు ఆపకపోతే టెహ్రాన్ నగరాన్ని మొత్తం కాల్చి బూడిద చేస్తామని హెచ్చరించారు.
10

హైటెక్స్‌లో
# సినీ సందడి
## అట్టహాసంగా గద్దర్ అవార్డుల వేడుక

- తరలివచ్చిన తెలుగు తారా లోకం
- అల్లు అర్జున్ , బాలకృష్ణలకు రేవంత్ అవార్డుల అందచేత
- సీఎం రేవంత్‌ను ఆలింగనం చేసుకున్న అల్లు అర్జున్
- గద్దర్ సినీ అవార్డుల వేడుకలో ఆసక్తికర ఘటన
- తగ్గేదేలే అంటూ పుష్ప డైలాగ్..

10



*తెలంగాణ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవం హైటెక్స్‌లో ఘనంగా మొదలైంది. దాదాపు దశాబ్దం తరవాత మళ్లీ సినిమా పండగ జరగడంతో సర్వత్రా హర్షా తిరేకాలు వ్యక్తం అయ్యాయి. సీఎం రేవంత్‌రెడ్డితోపాటు- పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్‌రాజు, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు.*

**హైదరాబాద్,జూన్14(నినాదం):**

గద్దర్ సినీ అవార్డుల ప్రదానోత్స వేడుకలో సినీ ప్రముఖులు బాలకృష్ణ, అల్లు అర్జున్, విజయ్ దేవరకొండ, నాగ్ అశ్విన్, సుకుమార్, మణితర్నం, సుహాసిని తదితరులు సందడి చేశారు. పలువురు విజేతలకు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి అవార్డులు అందజేశారు. ఉత్తమ హీరో అవార్డును పుష్పకు గాను హీరో అల్లు అర్జున్‌కు సిఎం రేవంత్ రెడ్డి అందించారు. మెమెంటోతో పాటు నగదు పరుస్కారం అందచేశారు. అలాగే బాలకృష్ణకు ఎన్టీఆర్ మెమోరియల్ అవార్డును అందచేశారు. ఈ సదర్భంగా అవార్టును అందించినందుకు అల్లు అర్జున, బాలకృష్ణలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పరంపర కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి సినీ ,రాజకీయ ప్రముఖులు భారీగా తరలి వచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి చీఫ్ గెస్ట్ గా హాజరయ్యారు.



మహిళలను కించపరిస్తే
# చర్యలు తప్పవు

- కూటమి ప్రభుత్వంపై జగన్ కుట్రలు
- శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా చర్యలు
- జగన్ కుట్రలను రాష్ట్రంలో సాగనివ్వబోం
- మీడియా సమావేశంలో హోంమంత్రి అనిత

4లో..



10

అంతర్జాతీయ యోగాను
## విజయవంతం చేయాలి
యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న రఘురామ

కూర్మలో అగ్నిప్రమాదంపై
# అనుమానాలు
4లో..

ఆ కోణంలోనూ దర్యాప్తు చేపడతాం

అధికారులను ఆదేశించిన డిప్యూటి సిఎం పవన్



శ్రీకాకుళం జిల్లా కూర్మ గ్రామంలో అగ్నిప్రమాద ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్న తరుణంలో ఆ కోణంలోనూ దర్యాప్తు చేపట్టాలని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ఆదేశించారు. ప్రమాద ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు.

# మహిళలను కించపరిస్తే చర్యలు తప్పవు


- కూటమి ప్రభుత్వంపై జగన్ కుట్రలు
- శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా చర్యలు
- జగన్ కుట్రలను రాష్ట్రంలో సాగనివ్వబోం
- మీడియా సమావేశంలో హోంమంత్రి అనిత



**విజయవాడ, జూన్14(నినాదం న్యూస్):** మహిళలను కించపరిచిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హోం మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. వైకాపా అధినేత జగన్.. కూటమి ప్రభుత్వంపై లేనిపోని విమర్శలు చేయిస్తున్నారని, బురద జల్లేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై ఆంధ్రప్రదేశ్ హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత మరోసారి నిప్పులు చెరిగారు. శనివారం అమరావతిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఉన్నంత వరకూ వైఎస్ జగన్ ఆటలు సాగవని స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు ఎలాగైనా విఘాతం కలిగించాలని చూసే జగన్ కుట్రలు రాష్ట్రంలో సాగనివ్వబోమని ఆమె హెచ్చరించారు. రాష్ట్రంలో మహిళలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని వివరించారు. దీనిని ఎవ్వరు విఘాతం కలిగించాలని చూసినా ఉపేక్షించేది లేదని ఆమె హెచ్చరించారు. మహిళల్ని అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేయాలనుకుంటున్న జగన్‌కు సిగ్గనిపించట్లేదా? అంటూ ఆమె సందేహం వ్యక్తం చేశారు. ప్రకాశం జిల్లా పొదిలిలో పోలీసులు తిరిగి ఎదురు రాళ్ల దాడి చేసి ఉంటే వైఎస్ జగన్ చుట్టూ ఎంత మంది మిగిలే వారో గుర్తుపెట్టుకోవాలంటూ వైసీపీ నేతలకు మంత్రి అనిత సూచించారు. కేజీ పొగాకు ధర కూడా తెలియకుండా రైతుల పరామర్శకు వెళ్లిన జగన్ మానసిక పరిస్థితి అర్థం చేసుకోవచ్చంటూ ఈ సందర్భంగా ఆమె వ్యంగ్యంగా పేర్కొన్నారు. పులివెందులకు మాత్రమే పరిమితమైన ఎమ్మెల్యేగా గుర్తుపెట్టుకోవాలంటూ వైఎస్ జగన్‌కు ఈ సందర్భంగా ఆమె సూచించారు. కూటమి ప్రభుత్వంలో మహిళలు, తల్లులు సంతోషంగా ఉండటాన్ని వైసీపీ జీర్ణించుకోలేకపోతోందని విమర్శించారు. ప్రతిపక్ష హోదా కూడా లేని ఓ విపక్ష పార్టీ కడుపు మంట చూస్తే నవ్వొస్తుందని ఎద్దేవా చేశారు. అమరావతి గురించి కొందరు వెధవలు చేసిన వ్యాఖ్యల్ని జగన్ సమర్థించటం సిగ్గుచేటు అంటు వ్యాఖ్యానించారు. సాక్షి జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు నిర్దోషి అంటూ సుప్రీంకోర్టు ఎక్కడా నిర్ధారించలేదని గుర్తు చేశారు. ఎలాంటి టీవీ డిబేట్లు నిర్వహించ కూడదని కొమ్మినేనికి సుప్రీంకోర్టు షరతులతో కూడిన బెయిల్ మాత్రమే మంజూరు చేసిందని సోదాహరణగా మంత్రి వంగలపూడి అనిత వివరించారు. వైఎస్ జగన్, వైఎస్ భారతీతో క్షమాపణలు చెప్పించడానికి సమావేశం పెట్టుకోవాలంటూ వైసీపీ నేతలకు మంత్రి అనిత హితవు పలికారు. సాటి మహిళల్ని కించపరిస్తే ఆ అంశాన్ని సమర్ధించుకోవడానికి వైసీపీ మహిళా నేతలు సమావేశం పెట్టుకోవడాన్ని వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. పులివెందుల ఎమ్మెల్యేగా కూడా మిగలని పరిస్థితిని వైఎస్ జగన్ తెచ్చుకుంటు-న్నాడని జోస్యం చెప్పారు. తల్లికి వందనం నిధులపై లోకేష్ విసిరిన ఛాలెంజ్ స్వీకరించే దమ్ము ఒక్కరికి కూడా లేకపోయిందంటూ వైసీపీ నేతలపై మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన శక్తి యాప్‌కు, గత ప్రభుత్వం తెచ్చిన బూటకపు దిశ యాప్‌కు పొంతనే లేదన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే అభివృద్ధిని అడ్డుకోవచ్చనే కుట్రతో జగన్ కిందా మీద పడుతున్నారని విమర్శించారు. జగన్ రాజకీయ ముసుగులో ఉన్న నేరస్థుడు కాబట్టే రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేక పోతున్నాడన్నారు. పోలీసులు మీద రాళ్లు విసిరితే మాకు బీపీలు రావా? అని ప్రశ్నించారు. మాకు బీపీలు వచ్చినా, చేసిన అవమానాలకు కడుపు మండినా సంయమనం పాటిస్తున్నామని మంత్రి వంగలపూడి అనిత గుర్తు చేశారు. డైవర్షన్ పాలిటిక్స్‌ను జగన్ పే-టె-ంట్ తీసుకున్నాడని ఎద్దేవా చేశారు. జగన్ తన నియోజకవర్గానికి వస్తే ఐదుగురు పిల్లల ఉన్న తల్లులకు తల్లికి వందనం పడిన వారిని చూపిస్తానని చెప్పారు. డీఎస్సీ నిలుపుదల చేయటానికి సుప్రీంకోర్టు వరకూ వెళ్లి కుట్రలు చేయలేదా? అంటూ వైసీపీ నేతలపై ఆయన మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలు చోట్లు- భారీగా గంజాయి పట్టు-కున్నాం. జగన్ ఎప్పుడూ మహిళలను అడ్డం పెట్టుకునే రాజకీయాలు చేస్తారు. ఆయన నడుపుతున్న ఛానెల్‌లో మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేస్తే.. ఎలాంటి చర్యలు తీసుకున్నారు? సాటి మహిళలపై అసభ్య వాఖ్యలు చేసిన వారికి.. వైకాపాలోని మహిళా నేతలు అండగా ఉంటారా? చివరికి 'తల్లికి వందనం' పైనా రాజకీయం చేస్తున్నారు. కేవలం ఒకరికి మాత్రమే కాకుండా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ 'తల్లికి వందనం' ఇస్తున్నాం. గతంలో మాదిరిగానే రూ.2 వేలు పాఠశాల నిర్వహణకు కేటాయిస్తే .. నిధులు దుర్వినియోగం చేశారని రాద్ధాంతం చేస్తున్నారు. తల్లికి వందనం నిధులపై లోకేశ్ విసిరిన ఛాలెంజ్ స్వీకరించే దమ్ములేదా? మేం తెచ్చిన శక్తి యాప్‌కు, గత ప్రభుత్వం తెచ్చిన దిశ యాప్‌కు పొంతనే లేదు. రాష్ట్రంలో అభివృద్ధిని చూసి జగన్ ఓర్వలేక పోతున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించి అభివృద్ధిని అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారు. పోలీసుల మీద రాళ్లు విసిరితే మాకు బీపీలు రావా? డైవర్షన్ పాలిటిక్స్‌కు జగన్ పేటెంట్ తీసుకున్నారు. డీఎస్సీ ఆపేందుకు సుప్రీంకోర్టుకు వెళ్లి కుట్రలు చేయలేదా అని హోం మంత్రి ప్రశ్నించారు.

## గంజాయి రవాణా చేస్తున్న దంపతులు

- వారితో పాటు మరో ఇద్దరి పట్టివేత



**రాజమండ్రి, జూన్14 (నినాదం న్యూస్):** అక్రమ గంజాయి నిల్వ ఉంచి ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తున్న భార్యాభర్తలు, వీరికి సహకరిస్తున్న మరో ఇద్దరు వ్యక్తులను తూర్పు గోదావరి జిల్లా రాజానగరం పోలీసులు పట్టుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసి ఒక వ్యాన్, కారు, రెండు మోటారు సైకిళ్లను, రేకుల షెడ్ సీజ్ చేసినట్లు తెలిపారు. గంజాయి కేసుకు సంబంధించిన వివరాలను రాజమండ్రి నార్త్ జోన్ డిఎస్పీ వై. శ్రీకాంత్ వెల్లడించారు. రాజానగరం మండలంలో కొండగుంటూరు కొండాలమ్మ గుడి సమీపంలో ప్రైవేట్ లే అవుట్ రేకుల షెడ్ లో వీరిని పోలీసులు పట్టు-కున్నారని తెలిపారు. ఒరిస్సా జిల్లా చిత్రకొండ రఘువీర్ రాయ్, ఇతని భార్య ప్రశాంతి రాయ్ గంజాయి అక్రమంగా నిల్వ ఉంచి రవాణా చేస్తున్న కేసులో అరెస్టు చేశారు పోలీసులు. కారులో భార్యాభర్తలు గంజాయి తీసుకుని వచ్చినట్లు- తెలిసి పోలీసులు తనిఖీ చేసి పట్టుకున్నారు. వీరికి సహకరించిన ఒరిస్సా రాష్ట్రం మల్కాగిరి జిల్లా చిత్రకొండ మండలం దొరగుడ పంచాయతీ సురేష్ చంద్ర కులదీప్, అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం పొల్లూరు గ్రామానికి చెందిన చందన్ మండల్ ను అరెస్టు చేశారు. కారులో నుంచి 11 ప్యాకెట్లు 23.101 కేజీల గంజాయి దించుతుండగా దాడులు చేసి పట్టు-కున్నారు. గంజాయి, రవాణాకు ఉపయోగిస్తున్న ఒక వ్యాన్, కారు, రెండు బైకులను సీజ్ చేశారు. ఈ అక్రమ సంపాదనతో కొంతమూరులో విశాలమైన ఇల్లు కొనుగోలు చేసుకుని నివాసం ఉంటున్నారు నిందితులు. కొండ గుంటూరులో రేకుల షెడ్ సీజ్ చేశారు. కొంతమూరు ఇల్లు సీజ్ చేయడానికి ఉన్నతాధికారులకు నివేదికలు పంపించారు పోలీసులు.

## తిరుమల అన్న ప్రసాదంలో మ్యాంగో జ్యూస్

- సిఎంతో మాట్లాడి ఖరారు చేయించే ఆలోచన
- మామిడి రైతులకు అండగా ఉండేలా చర్యలు
- రైతులతో భేటీ అయిన మంత్రి అచ్చన్నాయుడు



**తిరుపతి, జూన్14(నినాదం న్యూస్):** తిరుమల అన్న ప్రసాదంలో ఇతర పుణ్యక్షేత్రాల్లో మధ్యాహ్నం ఒక గ్లాస్ మ్యాంగో జ్యూస్ ప్యాకెట్ అందించేందుకు ముఖ్యమంత్రితో చర్చలు జరుపుతున్నామని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మామిడి సాగుతో పాటు ఇతర లాభసాటి పంటలపై రైతులు దృష్టి సారించాలని కోరారు. గుజ్జు పరిశ్రమలు రైతులను ఇబ్బందులు గురిచేస్తున్నాయని అన్నారు. పాకాల మండలం దామలచెరువులో మామిడి రైతులు, వ్యాపారులతో మంత్రి అచ్చెన్నాయుడు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 5లక్షల హెక్టార్లకు పైగా మామిడి సాగు అవుతుందన్నారు. ఇప్పటికి 22వేల టన్నులు మార్కెటింగ్ జరిగింది.. లక్ష టన్నులకు పైగా మార్కెటింగ్ జరగాల్సి ఉందన్నారు. తోతాపూరి కేజీకి రూ.12 రైతులకు చెల్లించాలి. చివరి మామిడి కాయ వరకు రు.4 సబ్సిడీ కల్పిస్తాం. పరిశ్రమలు రూ.8 తప్పనిసరిగా ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. గుజ్జు పరిశ్రమలు సకరించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మిర్చికి రూ.20వేలు వచ్చేదని జగన్ మోహన్ రెడ్డి అంటున్నాడు.. జగన్ మోహన్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడు.. గత 10 సంవత్సరాలలో ఒక్కసారి 2022లో మాత్రమే రూ.20 వేలు వచ్చింది.. మిగిలిన 9 సంవత్సరాలు మిర్చికి రూ.14వేలు ధర వచ్చింది.. జగన్ నువ్వు ఒక్క సంవత్సరం ముఖ్యమంత్రివా... లేక 5 సంవత్సరాల ముఖ్యమంత్రివా అని ప్రశ్నించారు.

## కూర్మ గ్రామంలో అగ్నిప్రమాదంపై అనుమానాలు

- ఆ కోణంలోనూ దర్యాప్తు చేపడతాం
- అధికారులను ఆదేశించిన డిప్యూటీ సిఎం పవన్



**అమరావతి, జూన్14(నినాదం న్యూస్):** శ్రీకాకుళం జిల్లా కూర్మ గ్రామంలో అగ్నిప్రమాద ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్న తరుణంలో ఆ కోణంలోనూ దర్యాప్తు చేపట్టాలని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ఆదేశించారు. ప్రమాద ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ఆధునిక హంగులు లేకుండా ఆధ్యాత్మిక చింతనతో జీవించేలా తీర్చిదిద్దుకున్న కూర్మ గ్రామం అగ్నికి ఆహుతి కావడం దురదృష్ట కరమన్నారు. అగ్నిప్రమాదంపై పోలీసులు లోతుగా విచారణ చేయాలని సంబంధిత యంత్రాంగానికి సూచనలు చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్న తరుణంలో ఆ కోణంలోనూ దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. కూర్మ గ్రామంలో ప్రస్తుత పరిస్థితిపై జిల్లా అధికారులతో మాట్లాడి, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. సనాతన ధార్మిక జీవనం కోసం ఇస్కాన్ ఆధ్వర్యంలో ఈ గ్రామం ఏర్పాటైందని తెలిపారు. కూర్మ గ్రామవాసులు యాంత్రిక జీవన విధానాలకు భిన్నంగా మట్టి ఇళ్లల్లో ఉంటూ ప్రకృతి వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారన్నారు. వేద విద్యను అభ్యసించే చిన్నారులు సంస్కృతం, తెలుగు, హిందీ, ఆంగ్లం అనర్గళంగా మాట్లాడుతూ ఉంటారని అన్నారు. వర్తమాన కాలంలో విశిష్టంగా ఉన్న ఈ గ్రామం పునరుద్ధరణపై దృష్టి సారించాలని డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఇటీవల కూర్మ గ్రామంలోని ఆధ్మాత్మిక ప్రసంగాలు చేసే రాధాకృష్ణ మందిరంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో భక్తులు భయంతో పరుగులు తీశారు. ఈ ఘటనలో విలువైన గ్రంథాలు, పుస్తకాలు అగ్నికి ఆహుతయ్యాయి. దాదాపు రూ.50 లక్షల మేర ఆస్తినష్టం వాటిల్లినట్లు అంచనా. వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీం రంగంలోకి దిగి పలు ఆధారాలను సేకరించాయి. గతంలోనూ దుండుగులు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడ్డారని నిర్వాహకులు తెలిపారు.

## తల్లికి వందనం చూసి ఓర్వలేక విషప్రచారం

- వైకాపా తీరుపై మండిపడ్డ మంత్రి గొట్టిపాటి



**అమరావతి, జూన్14(నినాదం న్యూస్):** తల్లులకు చేకూర్చే లబ్ది చూసి ఓర్వలేకే వైసిపి విషప్రచారం చేస్తుందని ఎపి మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండిపడ్డారు. పాఠశాలలు తెరచిన రోజే పుస్తకాలు, నాణ్యమైన విద్యా కిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తల్లికివందనం కింద ఒక్కరోజులో విద్యార్థులకు రూ. 10 వేల కోట్ల లబ్ధి ఓ రికార్డు అని అన్నారు. మంత్రి నారా లోకేష్ విసిరిన సవాల్ స్వీకరించే ధైర్యం వైసిపిలో ఒక్కరికైనా ఉందా? అని ప్రశ్నించారు. నిన్నటి దాకా వైసిపి సైకోలు మహిళలను కించపరిచారని, ఇప్పుడు తల్లులు ఆనందంగా ఉండడం చూసి తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. రంగులు, బొమ్మల పిచ్చితో గత పాలకులు విద్యా వ్యవస్థను నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు, టీచర్ల నియామకంపైనే కూటమి ప్రభుత్వం దృష్టి సారించిందని గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

## నా ఇంటికి నన్నే పోనివ్వరా

- పోలీసుల తీరుపై కేతిరెడ్డి అసహనం



**అనంతపురం, జూన్14(నినాదం న్యూస్):** తాడిపత్రికి తనని పోలీసులు వెళ్లనివ్వడంలేదని తాడిపత్రి మాజీ ఎంఎల్‌ఎ కేతిరెడ్డి పెద్దారెడ్డి మండిపడ్డారు. హైకోర్టు ఆదేశాలను ఆంధ్రప్రదేశ్ పోలీసులు పాటించడంలేదని ధ్వజమెత్తారు. తాడిపత్రిలో టిడిపి నేత జెసి ప్రభాకర్ రెడ్డి కనుసన్నల్లో ఖాకీలు చేస్తున్నారని విమర్శలు చేశారు. శనివారం ఉదయం తాడిపత్రికి వెళ్తున్న పెద్దారెడ్డిని యల్లనూరు మండల తిమ్మంపల్లి గ్రామ శివారులో వాహనాలను పెట్టి పోలీసులు అడ్డుకోవడంతో పెద్దారెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే తాడిపత్రి పర్యటన పలుమార్లు వాయిదా వేసుకున్నానని, తాడిపత్రిలో సొంతిళ్లు ఉందని, తన ఇంటికి తాను వెళ్తానంటే పోలీసులు ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. తాడిపత్రిలో టిడిపి గుండాలు కత్తులు, కటారాలతో సంచరిస్తున్నారని విమర్శలు గుప్పించారు. తాడిపత్రిలో ఐపిఎస్ అధికారి విధులు నిర్వహిస్తున్న ప్రయోజనం లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. తాడిపత్రిలో గంజాయి, అక్రమ దందాలు కొనసాగుతున్నాయని, తాను తాడిపత్రికి వెళ్తే అక్రమ దందాలు సాగవని జెసి ప్రభాకర్ రెడ్డి భయపడుతున్నారని పెద్దారెడ్డి దుయ్యబట్టారు. విశాఖపట్నంలో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ఉండడంతో తనకు రక్షణ కల్పించలేమని ఎస్‌పి జగదీష్ తెలిపారన్నారు. పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్తే ఆయనకు భద్రత కల్పించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.

## రొట్టెల పండుగలో పాల్గొనే భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలి

- షేక్ అబ్దుల్ అజీజ్ ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్



**నెల్లూరు, జూన్14(నినాదం న్యూస్):** ఎంతో ప్రతిష్టాత్మకంగా జరగనున్న బారాషాహిద్ దర్గా రొట్టెల పండుగ పై నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ లు టూరిజం, పోలీస్, ఇరిగేషన్, విద్యుత్, ఆర్ అండ్ బి, మెడికల్ అండ్ హెల్త్, ఫిషరీస్, అగ్నిమాపక, రెవిన్యూ డివిజనల్, మున్సిపల్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా నిర్వహించవలసిన బాధ్యతలపై వారు సమీక్షించారు. రొట్టెల పండుగకు విచ్చేయు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ దాదాపు 15 లక్షల మంది పాల్గొని పవిత్రమైన పండుగ రొట్టెల పండుగ అని తెలిపారు. తనకు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి రొట్టెలు పండుగ నిర్వహణలో ఎంతో అనుభవం ఉందని అన్నారు. గత ఏడాది జరిగిన పొరపాటున పునరావృత్తం కాకుండా సమీక్షించామని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారని అన్నారు. పండుగ ప్రారంభమయ్యే లోపు మరోసారి సమీక్షిస్తామని ఆయన తెలిపారు. అన్ని రాజకీయ నాయకులు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రొట్టెల పండుగను విజయవంతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నగర మేయర్ పొట్లూరి స్రవంతి, టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నందన్, డీఎస్పీ సింధు ప్రియా, ఆర్డీవో అనూష, మైనార్టీ సంక్షేమ అధికారి హైఫా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 30 లక్షల మందికి తల్లికి వందనం ఎగ్గొట్టారు

- మాజీ మంత్రి అంబటి




**అమరావతి, జూన్14 (నినాదం న్యూస్):** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే తల్లికి వందనం పథకానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. సూపర్ సిక్స్‌లో ప్రధానమైన హామీ తల్లికి వందనం ద్వారా 8,745 కోట్ల రూపాయలను 67,27,000 విద్యార్థుల తల్లుల అకౌంట్లో జమ చేయడం జరిగింది. కాగా ఈ పథకంపై ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ.. సీఎం, డిప్యూటీ సీఎం, విద్యాశాఖ మంత్రుల చిత్ర పటాలకు పాలభిషేకాలు చేస్తున్నారు. ఈ సమయంలో మాజీ మంత్రి అంబటి రాంబాబు స్పందిస్తూ.. తల్లికి వందనం మొదటి ఏడాదిలో ఇవ్వలేదని, 30 లక్షల మందికి తల్లికి వందనం ఎగ్గొట్టారని ఎద్దేవ చేశారు. పథకం అమలుపై సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ తప్పుడు లెక్కలు చెబుతున్నారని ఆరోపించారు. సూపర్-6 పథకాల అమలు చేయాలంటే రూ.81 వేల కోట్లు కావాలని., ఇప్పటికే కూటమి ప్రభుత్వం రూ.లక్షా 50 వేల కోట్లు అప్పు తెచ్చిందని, అప్పు తెచ్చిన డబ్బులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయని మాజీ మంత్రి ప్రశ్నించారు. అలాగే రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కూటమి నేతలు ప్రజలు మోసం చేశారని ఈ సందర్భంగా మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

## పుస్తకప్రియులకు గుడ్‌న్యూస్..

- కొత్త బుక్ కలెక్షన్ సెంటర్లు ప్రారంభం



**ఏలూరు, జూన్14 (నినాదం న్యూస్):** పుస్తక ప్రియులకు మంచి రోజులొచ్చాయి. అంతే కాదు.. కొత్తగా పఠనాసక్తి కలిగిన వారిని ప్రోత్సహించేందుకు చర్యలు మొదలయ్యాయి. పుస్తక పఠనం ద్వారా యువతలో జ్ఞానాన్ని పెంపొందించేందుకు సరికొత్త ప్రక్రియకు ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా ఏలూరు బుక్ నూక్స్ కార్యక్రమాన్ని మొదలుపెట్టింది. ఏలూరు బుక్ నూక్స్ ఇప్పటికే మూడు పుస్తక కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఈ కేంద్రాల ద్వారా ముందు పుస్తకం సేకరణ చేపడతారు. ఆ తర్వాత వాటిని పుస్తక ప్రియులకు, కొత్తగా చదివే ఆసక్తి కలిగిన యువతకు ఇతర ప్రజలకు చేరవేసి వారిలో పుస్తక పఠనాసక్తి పెంపొందిస్తారు. పుస్తక సేకరణతో పాటు కొత్తగా వెబ్సైట్ https://eluru-booknooks.comను తెరిచారు. ఈ వెబ్‌సైట్‌ను జాయింట్ కలెక్టర్ పి ధాత్రి రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుస్తక ప్రియులతో పాటు, కొత్త వారిలో కూడా పఠనాసక్తిని కలిగించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరించనున్నట్లు ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి తెలిపారు. ఏలూరు బుక్ నూక్స్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు నూతన పుస్తక సేకరణ కార్యక్రమంతో బాటు, సరికొత్త వెబ్‌సైట్‌ను ప్రారంభించినట్లు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రస్తుతమున్న మూడు కేంద్రాలకు గాను భవిష్యత్తులో 100 పుస్తక కేంద్రాలకు విస్తరించేందుకు ఏర్పాట్లు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఈ విస్తరణ ప్రణాళిక, అక్షరాస్యతను పెంపొందించడం, జ్ఞానాన్ని పంచుకోవడం ద్వారా సమాజంపై సానుకూల ప్రభావాన్ని చూపగలదన్నారు. పుస్తక సేకరణ కార్యక్రమం ద్వారా పౌరులు తమ వద్ద ఉన్న పాత (మంచి స్థితిలో ఉన్నవి) , కొత్త పుస్తకాలను ఈ కార్యక్రమానికి సమర్పించవచ్చని చెప్పారు. విద్యా సంబంధిత, సాహిత్య, విజ్ఞానదాయక, చారిత్రక, వ్యక్తిత్వ వికాస, స్ఫూర్తిదాయక కథలు, నవలలు ,పిల్లల పుస్తకాలు వంటివి ప్రధానంగా సేకరిస్తారని చెప్పారు. సమాజంలోని అన్ని వర్గాల వారికి ఉపయోగపడే, జ్ఞానాన్ని పంచే పుస్తకాలు మాత్రమే తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమానికి నగదు రూపంలో ఎలాంటి విరాళాలు స్వీకరించబోమని స్పష్టం చేశారు.. కేవలం పుస్తక రూపంలో మాత్రమే విరాళాలను స్వీకరిస్తారని వివరించారు. ఈ పుస్తకాలు ఏలూరు , పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేయబోయే నూతన బుక్ నూక్స్ ద్వారా వేలాది మంది పాఠకులకు అందుబాటులోకి వస్తాయి.

దాతలు తమ సమీపంలోని పుస్తక సేకరణ కేంద్రాల వివరాలను కొత్తగా ప్రారంభించిన వెబ్సైట్ ద్వారా తెలుసుకోవచ్చు. ఈ కార్యక్రమం కేవలం పుస్తకాలను సేకరించడమే కాకుండా, సమాజంలో భాగస్వామ్యం , దాతృత్వ స్ఫూర్తిని కూడా పెంపొందిస్తుంది. నూతనంగా ఆవిష్కరించిన వెబ్సైట్ ఈ విస్తరణ ప్రణాళికలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ వెబ్సైట్ ద్వారా ప్రజలు పుస్తక సేకరణ కార్యక్రమం గురించి పూర్తి సమాచారం పొందవచ్చు, సమీపంలోని బుక్ నూక్ కేంద్రాల వివరాలను సులభంగా తెలుసుకోవచ్చు స్వచ్ఛందంగా సేవ చేయడానికి నమోదు చేసుకోవచ్చు. అని జాయింట్ కలెక్టర్ వివరించారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పుస్తకాలను సమర్పించడం ద్వారా భాగస్వాములు కావాలని ఆమె కోరారు.

## 15 మంది వైసీపీ నేతల అరెస్ట్



**ప్రకాశం, జూన్14 (నినాదం న్యూస్):** ప్రకాశం జిల్లా పొదిలి ఘటనలో సంచలన పరిణామం చోటు చేసుకుంది. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పొదిలి పర్యటనలో ఉద్రిక్తతలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. అయితే ఇందుకు సంబంధించిన కేసులో 15 మంది వైసీపీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. మరికొందరి కోసం గాలిస్తున్నారు. కాగా ఈ నెల 11న ప్రకాశం జిల్లా పొదిలిలో జగన్ పర్యటించారు. అయితే అంతకుముందు పొదిలిలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రాజధాని మహిళలను కించపరుస్తూ సాక్షి టీవీలో డిబేట్ నిర్వహించడంపై స్థానిక నాయకులు, మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. జగన్ సతీమణి భారతీ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అయితే ఈ క్రమంలో ఉద్రిక్త పరిస్థితులు చెలరేగాయి. రోడ్డు పక్కన ఆందోళన నిర్వహిస్తున్న మహిళలపై వైసీపీ నాయకులు, కార్యకర్తలు రాళ్ల దాడి చేశారు. ఈ దాడిలో పలువురు పోలీసులు సైతం గాయపడ్డారు. దీంతో ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను గుర్తించారు. ఇప్పటి వరకూ పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. తాజాగా 15 మందిని అరెస్ట్ చేశారు. మిగిలిన నిందితుల కోసం గాలిస్తున్నారు.

## ఆయనే మా ఆశా జ్యోతి

- మంత్రి పార్థసారథి

**అమరావతి, జూన్14 (నినాదం న్యూస్):** తండ్రికి తగ్గ తనయుడు లోకేశ్ అని, ఆయనే తమ ఆశా జ్యోతి అని మంత్రి పార్థసారథి అన్నారు. యువగళం పాదయాత్రను గుర్తు చేసుకుంటూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అలాగే మంత్రి నారా లోకేశ్ విదేశీ పర్యటనలు, రాష్ట్రానికి పెట్టుబడులు రాబట్టడంపైనా మంత్రి పార్థసారథి ప్రశంసలు కురిపించారు. విదేశాల్లోని పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తలను ఒప్పించి రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చారన్నారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో పెట్టుబడులు పెడితే సేఫ్ అన్న నమ్మకం పారిశ్రామికవేత్తలదని చెప్పారు. ఇక తల్లికి వందనంపై వైసీపీ నాయకులు చేస్తున్న విమర్శలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. గత వైసీపీ ప్రభుత్వం ఇచ్చింది రూ. 75 వేలు అయితే కూటమి ప్రభుత్వం ఇచ్చింది రూ. లక్షా 5 వేలు అని ఎద్దేవా చేశారు. జగన్ ప్రభుత్వం కేవలం బటన్ నొక్కి ప్రచారం చేసుకుందని, కానీ తాము 100కి 100 శాతం మెరుగైన సంక్షేమం అందిస్తున్నామన్నారు. డబ్బులు పంచడమే కాదని, సంక్షేమ పథకాలు పొందుతున్న వారి పిల్లల భవిష్యత్తుకు సైతం పునాది వేస్తున్నామని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు.

## తెలంగాణ గిరిజన ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ టిఈజిఇఏ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్



**మహేశ్వరం,జూన్ 13 (నినాదంన్యూస్):** హైదరాబాద్‌లో నిర్వహించడం జరిగింది తెగ అధ్యక్షుడు రామచందర్ నాయక్, ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ గిరిజన ఎంప్లాయిస్ కి సంబంధించిన రూల్ ఆఫ్ రిజర్వేషన్, సర్వీస్ విషయాలు, ప్రమోషన్ తదితర అంశాలను క్రింది స్థాయిలో ఏ విధంగా అమలు అవుతుంది వాటిని అధికారులు సరిగా అమలుపరుస్తున్నారా లేదా అని అన్ని విభాగాలకు సంబంధించిన గిరిజన ఉద్యోగులు, 33 జిల్లాల గిరిజన ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యధ్యాక్ష సభ్యులు ఈ మీటింగ్‌లో పాల్గొనడం జరిగింది సభ్యుల నుంచి వచ్చినటువంటి సమస్యలను రాష్ట్ర కార్యనిర్వాహక వర్గానికి తెలియజేయడం జరిగింది రాష్ట్ర బాడీ త్వరలోనే వివిధ విభాగాలలో అధికారులను కలిసి తమకు న్యాయ పరంగా, రాజ్యాంగపరంగా దక్కవలసిన హక్కుల పైన పోరాటం చేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా జాతి కోసం కొన్ని రకాల సంక్షేమ కార్యక్రమం లను చేయాలని ఈ మీటింగ్‌లో నిర్ణయం చేయడం జరిగింది. త్వరలోనే ఉద్యోగులు దరితో ఒక భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయాలని ఈసీ మీటింగ్ పేర్కొనడం జరిగింది. ఈ మీటింగ్‌లో రంజిత్ నాయక్ బిచ్చ నాయక్, సైదా నాయక్, మధు, శంకర్ భావ్ సింగ్ రతన్

**IN THE COURT OF THE HON'BLE PRINCIPLE SENIOR CIVIL JUDGE, RR.DIST, AT: LB NAGAR**
**O.S. NO. 335 OF 2025**

BETWEEN:
1. Kakumanu Satyanarayana, S/o.Late Kakumanu Sambasiva Rao, Aged about 50 years, Occ: Private employee.
2. Kakumanu Janardhana Rao, S/o. Late Kakumanu Sambasiva Rao, Aged about 55 years, Occ: Private Employee R/0.205,A,Block, Atlantic City, Deepthi Sri Nagar, Madhinaguda, Miyapur, Hyderabad.
Presently residing at 722 West Point Way, Oswego, Illinois. Zip Code 60543 U.S.A. Rep by his SPA
3. Kakumanu Rajeswari, W/o.Late Kakumanu Sambasiva Rao, Aged about 72 years, Occ: House wife.
(1 & 3) R/o. 5-5-309/404, HILL RESIDENCY APARTMENTS, Prashanth Nagar, Vanastalipuram, R.R.District-70. ...Plaintiffs
AND
1. The Tahasildar, Hayathnagar Mandal, Ranga Reddy District.
2. All Concerned
To
All Concerned, ... Defendants

Take notice that the plaintiffs Sri. Kakumanu Satyanarayana and two others have filed the above suit for declaration of legal heirs of the deceased late Sri. Kakumanu Sambasiva Rao in respect of below scheduled property i.e Flat No.404. in H.No.5-5-309. "HILL RESIDENCY" in plot No's.236,237,and 238, in Survey No's 52 to 57, 69 and 70. situated in Ward No.5, Block No.5. PRASHANTH NAGAR Colony, Saheb nagar Khurd village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District.. bounded by boundaries for entire land - North: 40' wide road, South: Huda complex, East: 25' wide road, West 25' wide road.--boundaries for Flat: North: Carridor, Flat No.403 and lift, South: Open to Sky, East: Open to Sky, West: Flat No.405.

If there is any objections you are hereby called upon to appear before this Hon'ble Court on 01-07-2025 at 10.30. AM either in person or through Advocate, else appropriate orders will be passed in your absence.

(BY ORDER OF THE COURT)
A. RAVINDER, ADVOCATE
P&T Colony, Dilsukhnagar, Hyderabad.
Mob: 99593 60572.

# రక్తదానం ఒక పుణ్య కార్యం

**ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా.. శిబిరం విజయవంతం**



**ఖమ్మం,జూన్ 14 (నినాదం న్యూస్):** ఖమ్మం జిల్లాలో జాయ్ అలుక్కాస్ ఖమ్మం బ్రాంచ్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరాన్ని శనివారం విజయవంతంగా నిర్వహించారు. ఉదయం 11:00 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కళావతిబాయి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తదానం ఒక పుణ్య కార్యం. ఒక్కొక్కరికి ఇచ్చే రక్తం జీవితం ప్రసాదించేటే వరం వంటిది. రక్తదానం చేయడం ద్వారా ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, ప్రసవ సమయంలో, అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న రోగులకు ప్రాణదాతలుగా మారవచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల ప్రకారం ప్రతి ఆరోగ్యవంతుడు నియమితంగా రక్తదానం చేయడం ద్వారా సమాజానికి విశేష సేవ చేయగలుగుతారు. రక్తదానం వల్ల రక్తంలోని కొత్త కణాలు ఉత్పత్తి కావడంతో ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు: డీసీహెచ్ఎస్: డాక్టర్ రాజశేఖర్ గారుమెడికల్ సూపరింటెండెంట్: డాక్టర్ ఎల్. కిరణ్ కుమార్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ రామరావు వైస్ ప్రిన్సిపాల్: డాక్టర్ సృజనా డాక్టర్ శర్మిల సిబ్బంది: ఎస్. రామకృష్ణ, ఎం.డి. మహ్మూద్ అలీ, సిబ్బంది: పిఆర్ఓ దినేష్ , ల్యాబ్ టెక్నీషియన్, రహీమ్జా,య్ అలుక్కాస్ ఖమ్మం బ్రాంచ్ మేనేజర్: అనుప్ ఈ సందర్భంగా అనేక మంది స్వచ్ఛంద రక్తదాతలు ముందుకు వచ్చి, తమ మానవతా బాధ్యతను చాటుకున్నారు. జాయ్ అలుక్కాస్ ఖమ్మం బ్రాంచ్ ఈ కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించి, రక్తదాన అవగాహనను సమాజంలో విస్తృతంగా పెంచడానికి తోడ్పడినందుకు అభినందనలు అందుకున్నారు.

# కలెక్టర్‌ను కలిసిన నిజామాబాద్ సీపీ



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 14 (నినాదం న్యూస్):** నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డిని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య శనివారం మర్యాద పూర్వ కరంగా కలిశారు. బదిలీపై నిజామాబాద్‌కు వచ్చిన సందర్భంగా పూల మొక్కను అందజేసి శుభా కాంక్షలు తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతలతో పాటు పలు అంశాలపై చర్చించినట్లు తెలిసింది.


**HINDUJA HOUSING FINANCE**

## హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్ 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015, తమిళనాడు, ఇండియా
www.hindujahousingfinanace.com

**అనుబంధము-4 స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL)** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు దిగువ తెలిపిన రుణగ్రహీతలకు/ హామీదారులకు డిమాండ్ నోటీసును జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీతలు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియూ, ఒకవేళ జరిపినట్లయితే HHFL వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారుల పేరు/ LAN | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | **1. శ్రీమతి మూలసపు శిరీషా .....రుణగ్రహీత, 2. శ్రీ ములసపు శ్రీనివాస్ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం:** ఇ.నెం. 2-135/1/ఎ, ములసపువాడ, వెల్గుర్తి జగిత్యాల్, తెలంగాణ-505455, జగిత్యాల్, సెమీ అర్బన్, జగిత్యాల్, తెలంగాణ, ఇండియా-505455. **LAN - AP/KRM/JGTL/A000000043 & AP/KRM/JGTL/A000000683** | 25-02-2025 & Rs.15,59,467/- | 11.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా జగిత్యాల అధికార పరిధి క్రింద జి.పి. వెల్గుర్తి పరిధిలో జగిత్యాల రూరల్ మండలం, వెల్గుర్తి గ్రామంలో గల 674.69 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్ ఫ్లింత్ ఏరియా, 134.25 చ.గ.ల విస్తీర్ణము ఇ.నెం. 2-135/1/ఎ గల ఆర్‌సిసి ఇంటి ఆస్తి యావత్తు. సరిహద్దులు తూర్పు: దారి, పడమర: కుసరి గంగరాజం స్థలం, ఉత్తరం: 6 అడుగుల వెడల్పు ప్యాసేజ్, దక్షిణం: ములసపు లత ఇల్లు (ఇ.నం. 2-135/1). | | |
| 2. | **1. శ్రీ అరె వినయ్ ..రుణగ్రహీత, 2. శ్రీ అరె మానస ..సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం:** ఇ.నెం. 4-117 వేములకుర్తి, ఇబ్రహీంపట్నం మెట్‌పల్లి జగిత్యాల టిఎస్-505450, వేములకుర్తి, రూరల్, జగిత్యాల, తెలంగాణ, ఇండియా- 505450. **LAN - AP/KRM/JGTL/A000000150** | 25 .02.2025 & Rs.6,21,577/- | 11.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** జగిత్యాల జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, వేములకుర్తి గ్రామంలో 507.50 చ.అ.ల ఫ్లింత్ ఏరియాతో 112 చదరపు గజాలు లేదా 93.64 చదరపు మీటర్లు మొత్తం ఏరియాతో నం: 4-115/1 గల ఆర్‌సిసి ఇల్లు యావత్తు. సరిహద్దులు: తూర్పు: 18 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: కుమ్మరిపెల్లి మధు ఇల్లు, ఉత్తరం: ఆరె చిన్న గంగారాం ఇల్లు, దక్షిణం: న్యావనంది లక్ష్మి ఇల్లు. | | |
| 3. | **1. శ్రీ అలిగేటి లవ కుమార్ .....రుణగ్రహీత, 2. శ్రీమతి అలిగేటి పుష్పలత .....సహ రుణగ్రహీత** ఇరువురి నివాసం: ఇ.నెం. 2-19, మెయిన్ రోడ్ మొగిలిపేట్, మల్లాపూర్, మెట్‌పల్లి, జగిత్యాల్, టిఎస్ 505331, మల్లాపూర్, మెట్‌పల్లి, జగిత్యాల్, అర్బన్, జగిత్యాల్, తెలంగాణ, ఇండియా - 505331. **LAN - AP/KRM/JGTL/A000000236** | 06-03-2025 & Rs.25,27,138/- | 11.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** సర్వే నెం. 163లో ప్లాట్ నెం. 16లోని కేటాయించబడని ఇ.నెం. గల సెమీ ఫినిష్డ్ ఇంటి ఆస్తి, ఫ్లింత్ ఏరియా ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ 958.64 చ.అ.లు, 106.51 చ.గ.లు, 89.06 చ.మీ.లు, ఓపెన్ ఏరియా: 22.49 చదరపు గజాలు, 18.8 చదరపు మీటర్లు, మొత్తం ఏరియా: 129 చదరపు గజాలు, 107.86 చదరపు మీటర్లు. సరిహద్దులు: తూర్పు: బి. సుధాకర్ భూమి, పడమర: ప్లాట్ నెం .17, ఉత్తరం: 18 అడుగుల వెడల్పు గల డెడ్ ఎండ్ రోడ్, దక్షిణం: జినక లక్ష్మణ్ భూమి. ఈ ఆస్తి జగిత్యాల మండలం, సివార్ ధరూర్ గ్రామంలో, గ్రామ పంచాయతీ ధరూర్ పరిధిలో, జగిత్యాల ఉప జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ అధికార పరిధిలో ఉంది, జతచేయబడిన స్కెచ్ మ్యాప్‌లో పూర్తిగా వివరించబడింది. | | |
| 4. | **1. శ్రీ మార్గం సర్సారెడ్డి ..రుణగ్రహీత, 2. శ్రీ మార్గం లక్ష్మి ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం:** ఇ.నం 24-16 మెయిన్ రోడ్, రాయికల్ జగిత్యాల టిఎస్ 505460, రాయికల్, అర్బన్, జగిత్యాల్, తెలంగాణ, ఇండియా - 505460 **LAN - AP/KRM/JGTL/A000000237** | 25-02-2025 & Rs.27,09,908/- | 11.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఇంటి నెం. 24-16 గల ఇంటి ఆస్తి, ఆర్‌సిసి రూఫ్ 519.73 చదరపు అడుగులు, 57.74 చదరపు గజాలు, 48.28 చదరపు మీటర్లు, టైల్డ్ రూఫ్: 35.23 చదరపు గజాలు, 29.46 చదరపు మీటర్లు, ఓపెన్ ఏరియా 287.34 చదరపు గజాలు, 240.25 చదరపు మీటర్లు. మొత్తం ఏరియా: 380.31 చదరపు గజాలు, 317.99 చదరపు మీటర్లు. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: రజక సంగం యొక్క ఖాళీ భూమి, ఉత్తరం: డెడ్ ఎండ్ పాసేజ్, దక్షిణం: రాజులదేవి లక్ష్మి ఇల్లు. ఈ ఆస్తి రాయికల్ గ్రామం మరియు మండలంలో, రాయికల్ మునిసిపాలిటీ పరిమితుల్లో, రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా జగిత్యాల్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ అధికార పరిధిలో ఉంది, జతచేయబడిన స్కెచ్ మ్యాప్‌లో మరింత పూర్తిగా వివరించబడింది. | | |
| 5. | **1. శ్రీ తనీరు విద్యాసాగర్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి తనీరు భూలక్ష్మి...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం:** ఇ.నెం. 7-3-58/2 భాగ్యనగర్, నిర్మల్, నిర్మల్, అర్బన్, జగిత్యాల, తెలంగాణ, ఇండియా- 504106, **LAN - AP/KRM/JGTL/A000000325** | 25-02-2025 & Rs.14,21,642/- | 13.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** రిజిస్ట్రేషన్ జిల్లా ఆదిలాబాద్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా నిర్మల్ అధికార పరిధిలో నిర్మల్ జిల్లా, నిర్మల్ టౌన్ మరియు మండలం, వివేక్‌నగర్ (బుదవార్‌పేట్)లో గల నాన్ ఆర్‌సిసి ఎఫ్ఎఫ్ మరియు నాన్ ఆర్‌సిసి జిఎఫ్ ఫ్లింత్ ఏరియా 450.31 చ.అ.లు, 129.77 చ.మీ.లకు సమానమైన 155.21 చ.గ.ల విస్తీర్ణము, 5-6-96/ఎ గల సంబంధించి ప్రస్తుత నాన్ ఆర్‌సిసి ఇల్లు. సరిహద్దులు:- ఉత్తరం: రాజేశ్వర్ ఇల్లు, దక్షిణం: ఎస్. సుమేష్ ఇల్లు, తూర్పు: డ్రైనేజీ, పడమర: బుధవారపేట నుండి బెయిల్ బజార్ రోడ్డు. | | |
| 6. | **1. శ్రీ గోలి రమేష్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి గోలి గంగవ్వ ...సహరుణగ్రహీత, ఇరువురి నివాసం:** ఇ.నెం. 1-14/1ఎ, మెయిన్ రోడ్, తిప్పన్నపేట, జగిత్యాల, అర్బన్, జగిత్యాల, తెలంగాణ, ఇండియా - 505529 **LAN - AP/KRM/JGTL/A000000339** | 06-03-2025 & Rs.14,31,190/- | 11.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** సర్వే నెం. 311 లో ఇంటి నెం. 1-14/1ఎ గల ఇంటి ఆస్తి మరియు ఫ్లింత్ ఏరియా ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ 911.8 & 379.81 చదరపు అడుగులు, 101.32 చదరపు గజాలు, 84.71 చదరపు మీటర్లు ఓపెన్ ఏరియా: 327.12 చదరపు గజాలు, 273.51 చదరపు మీటర్లు. మొత్తం ఏరియా: 428.44 చదరపు గజాలు, 358.22 చదరపు మీటర్లు. ఈ ఆస్తి జగిత్యాల మండలంలోని గోపాల్‌రావ్‌పేట హెచ్/ఓ తిప్పన్నపేట గ్రామంలో ఉంది, తిప్పన్నపేట జిపి పరిధి క్రింద రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్, రిజిస్ట్రేషన్ ఉప జిల్లా జగిత్యాల అధికార పరిధిలో ఉంది, జతచేయబడిన స్కెచ్ మ్యాప్‌లో మరింత పూర్తిగా వివరించబడింది. సరిహద్దులు: తూర్పు: 18 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: అంబారి రాజం స్థలం, ఉత్తరం: అంబటి లచ్చం ఇల్లు (ఇ.నెం. 1-9/2), దక్షిణం: చాకలి నర్సయ్య ఇల్లు (హౌస్ నెం.1-14). | | |
| 7. | **1. మిస్ చిర్ర పుష్పలత ...రుణగ్రహీత, 2. శ్రీ చిర్ర శ్రీనివాస్ ...సహ రుణగ్రహీత ఇరువురి నివాసం:** ఇ.నెం. 6-128/5 గొర్రెగుండం, మద్దుట్ల మల్యాల్, అర్బన్, జగిత్యాల్, తెలంగాణ, ఇండియా - 505452 **LAN - AP/KRM/JGTL/A000000370** | 25-02-2025 & Rs.8,40,081/- | 11.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మల్యాల అధికార పరిధిలో జగిత్యాల జిల్లా, మల్యాల మండలం, గొర్రెగుండం శివారు & జిపి వద్ద గల ఆర్‌సిసి ఫ్లింత్ ఏరియా 608.76 చ.అ.లు, 154.27 చదరపు గజాలు లేదా 128.98 చదరపు మీటర్లు కలిగి ఆర్‌సిసి రూఫ్ ఇంటి నెం. 6-128/1 గల ఆస్తి. సరిహద్దులు: తూర్పు: అడ్లా చిన్న గంగారాం ఇల్లు, పడమర: పబ్బ బుచ్చవ్వ ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: సిసి రోడ్. | | |
| 8. | **1. శ్రీ వితనాల వెంకటేష్ ...రుణగ్రహీత, 2. శ్రీ వితనాల సూర్య నారాయణ, ...సహ-రుణగ్రహీత 3. శ్రీమతి వితనాల దుర్గా ...సహ-రుణగ్రహీత, అందరి నివాసం:** ఇ.నెం. 6-2-76/2, హనుమాన్‌వాడ, జగిత్యాల్, అర్బన్, జగిత్యాల్, తెలంగాణ, ఇండియా- 505327. **LAN - AP/KRM/JGTL/A000000394&CO/CPC/CPOF/A000005454** | 06-03-2025 & Rs.11,51,287/- | 11.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** సర్వే నెం. 2048 లోని ఇ.నెం. 6-2-76/2 గల భాగాన్ని కలిగి ఉన్న ఆస్తి, మరియు ఆర్‌సిసి రూఫ్ 321.47 చదరపు అడుగులు, 35.71 చదరపు గజాలు, 29.86 చదరపు మీటర్లు, ఓపెన్ ఏరియా: 30.10 చదరపు గజాలు, 25.16 చదరపు మీటర్లు, 1/3వ అవిభాజ్య ఉమ్మడి పాసేజ్ ఏరియా: 12.64 చదరపు గజాలు, 10.56 చదరపు మీటర్లు, మొత్తం ఏరియా: 428.44 చదరపు గజాలు, 358.22 చదరపు మీటర్లు. సరిహద్దులు: తూర్పు: 1/3వ ఉమ్మడి పాసేజ్ దారి (తరువాత పుప్పాల గంగారాం ఇల్లు నెం. 6-2-76), పడమర: చింత సంతోష్ ఇల్లు (ఇ.నెం. 6-2-76/1), ఉత్తరం: బొమ్మ సుష్మ ఇల్లు (ఇ.నెం. 6-2-76/3), దక్షిణం: గర్వందుల హరిణి ఇల్లు (ఇ.నెం. 6-2-76/1). ఈ ఆస్తి జగిత్యాల పట్టణం మరియు మండలం, హనుమాన్‌వాడ, ప్రాంతంలో, జగిత్యాల మునిసిపాలిటీ పరిధిలో, రిజిస్ట్రేషన్ ఉప-జిల్లా జగిత్యాల మరియు రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ అధికార పరిధిలో ఉంది, అనుబంధ స్కెచ్ మ్యాప్‌లో మరింత పూర్తిగా వివరించబడింది. | | |
| 9. | **1. శ్రీ వాసం ప్రభాకర్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి వాసం సరస్వతి ...సహ రుణగ్రహీత ఇరువురి నివాసం:** ఇ.నెం. 14-1-73/బి సర్వే నెం. 989 కొత్తపేట, మల్యాల్, అర్బన్, జగిత్యాల్, తెలంగాణ, ఇండియా - 505452 **LAN - AP/KRM/JGTL/A000000441** | 15-03-2025 & Rs.12,59,477/- | 11.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మల్యాల అధికార పరిధిలో జగిత్యాల జిల్లా, మల్యాల మండలం, మల్యాల శివారు మరియు జిపిలో గల ఆర్‌సిసి ఫ్లింత్ ఏరియా గ్రౌండ్ ఫ్లోర్ 346.77 చ.అ.లు, 242.00 చదరపు గజాలు లేదా 202.33 చదరపు మీటర్ల మొత్తం విస్తీర్ణము ఏరియా కలిగి సర్వే నెం. 989లో గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి రూఫ్ ఇంటి నెం. 14-1-73/బి గల ఆస్తి సరిహద్దులు: తూర్పు: 6'-00" వెడల్పు దారి, పడమర: బొడ్డు దేవయ్య భూమి, ఉత్తరం: 6'-00" వెడల్పు దారి, దక్షిణం: విక్రయదారు భూమి. | | |
| 10. | **1. శ్రీ ఆరపల్లి తిరుపతి ..రుణగ్రహీత, 2. శ్రీ ఆరేపల్లి లావణ్య ....సహ రుణగ్రహీత ఇరువురి నివాసం:** ఇ.నెం. 3-25, హన్మంతునిపేట, పెద్దపల్లి, సెమిఅర్బన్, కందుకూరు, తెలంగాణ, ఇండియా - 505174 **LAN - AP/KRM/PDPL/A000000109** | 23-01-2025 & Rs.7,83,043/- | 13.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ మరియు సబ్ జిల్లా పెద్దపల్లి క్రింద హనుమంతునిపేట గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామ ప్రాంతం వద్ద హనుమంతునిపేట హెచ్/ఓ రాంపల్లి వద్ద గల 208.24 చ.గ.లు లేదా 174.11 చ.మీ.ల విస్తీర్ణము మొత్తం విస్తీర్ణం: 208.24 లేదా 174.11 ఏరియా కలిగి డోర్ నెం. 3-26 గల ఆర్‌సిసి రూఫ్ ఇల్లు. సరిహద్దులు: తూర్పు: నక్క రామమ్మ ఇల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం: ఆరెల్లి కొమురయ్య ఖాళీ స్థలం, దక్షిణం: రోడ్డు. | | |
| 11. | **1. శ్రీ కొయ్యల రాజయ్య, 2. శ్రీ కొయ్యల సంధ్య, ఇరువురి నివాసం:** ఇ.నం 5-24, నస్పూర్, మంచిర్యాల, సెమిఅర్బన్, ఆదిలాబాద్, తెలంగాణ, ఇండియా - 504302. మరియు ఇ.నెం. 5-17 గ్రామం నస్పూర్, మండలం & జిల్లా మంచిర్యాల, సెమిఅర్బన్, మంచిర్యాల, తెలంగాణ, ఇండియా-504302. **LAN - AP/KRM/PDPL/A000000132** | 15-03-2025 & Rs.9,53,539/- | 12.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** తెలంగాణ రాష్ట్రం, రిజిస్ట్రేషన్ జిల్లా ఆదిలాబాద్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మంచిర్యాల, నస్పూర్ పరిధి లోపల టిఎస్, మంచిర్యాల జిల్లా, నస్పూర్ మున్సిపాలిటీ, రెవెన్యూ మండలం, నస్పూర్ గ్రామంలో గల దిగువ తెలిపిన సరిహద్దులు కలిగి 316.90 చ.అ.లు మరియు 197.37 చ.మీ.లకు సమానమైన 236.07 చ.గ.ల మొత్తం ఏరియా విస్తీర్ణము, ఇ.నెం. 5-17 (అసెస్‌మెంట్ నం.1219100529) గల ఖాళీ స్థలంతో ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ జతచేయబడిన స్కెచ్ మ్యాప్‌లో మరింతగా వివరించబడినది. సరిహద్దులు: తూర్పు: కొయ్యల కొమురయ్య ఖాళీ భూమి, పడమర: కొయ్యల లింగయ్య ఇల్లు, ఉత్తరం: సిసి రోడ్, దక్షిణం: చర్చి ఖాళీ భూమి. | | |
| 12 | **1. శ్రీ వేమునూరి రాములు ....రుణగ్రహీత, 2. శ్రీమతి బాను వేమునూరి ....సహ రుణగ్రహీత ఇరువురి నివాసం:** ఇ.నెం. 26-5-162, బెల్లంపల్లి, మంచిర్యాల, రూరల్, మంచిర్యాల, తెలంగాణ, ఇండియా - 504251 **LAN - AP/KRM/PDPL/A000000165** | 15-03-2025 & Rs.8,96,455/- | 12.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** తెలంగాణ రాష్ట్రం, రిజిస్ట్రేషన్ జిల్లా ఆదిలాబాద్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మంచిర్యాల, బెల్లంపల్లి పరిధిలో టిఎస్ మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి మున్సిపాలిటీ, బెల్లంపల్లి రెవెన్యూ మండలం, రడగంబల బస్తీ/ అంబేద్కర్‌నగర్ వద్ద గల దిగువ తెలిపిన సరిహద్దులు కలిగి మొత్తం ఫ్లింత్ ఏరియా 792.46 చ.అ.లు, ఏసి షీట్స్ 247 చ.అ.లు మరియు ఆర్‌సిసి 545.46 చ.అ.లు, 187.45 చ.మీ.లకు సమానమైన 224.20 చ.గ.ల మొత్తం విస్తీర్ణము ఏరియా ఇ.నెం. 26-5-162 (అసెస్‌మెంట్ నం.1095006992), గల ఇంటితో ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఏసి షీట్స్. జతచేయబడిన స్కెచ్ మ్యాప్‌లో మరింత స్పష్టముగా తెలియజేయబడినది. సరిహద్దులు తూర్పు: చాంద్ పాషా ఇల్లు, పడమర: ఐ శంకర్ ఇల్లు, ఉత్తరం: 12 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ఐ. తిరుపతి ఇల్లు. | | |
| 13 | **1. శ్రీ గొడిశెల కిరణ్ ....రుణగ్రహీత, 2. శ్రీమతి గొడిశెల లక్ష్మి ...సహ-రుణగ్రహీత ఇరువురి నివాసం:** ఇ.నెం. 2-58, పాత బెల్లంపల్లి, అకినేపల్లి, సెమిఅర్బన్, బెల్లంపల్లి, తెలంగాణ, ఇండియా-504251. **LAN - AP/KRM/PDPL/A000000183** | 25-02-2025 & Rs.7,10,263/- | 12.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** తెలంగాణ రాష్ట్రం, రిజిస్ట్రేషన్ జిల్లా ఆదిలాబాద్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మంచిర్యాల, జిపి పాత బెల్లంపల్లి పరిధిలో మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి మండలం, పాత బెల్లంపల్లి గ్రామ పంచాయతీ, అకినిపల్లి గ్రామంలో గల 151.00 చ.గ.లు లేదా 126.25 చ.మీ.లకు సమానమైన భూమి విస్తీర్ణములో ఏసిసి షీట్స్ ఫ్లింత్ ఏరియా 250.02 చ.అ.లు మరియు ఆర్‌సిసి ఫ్లింత్ ఏరియా 321.09 చ.అ.లు కలిగి ఇ.నెం. 2-58 గల ఆర్‌సిసి మరియు ఏసిసి షీట్స్ రూఫ్ ఇల్లు. సరిహద్దులు తూర్పు: సిసి రోడ్, పడమర: గొడిశెల రాజు మరియు వెంకటి ఇల్లు, ఉత్తరం: దారి, దక్షిణం: రోడ్డు. | | |

తేది: 14.06.2025, ప్రదేశము: తెలంగాణ

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారుల పేరు/ LAN | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 14 | **1. శ్రీ పెంట శ్రీనివాస్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి పెంట సుమలత ...సహ రుణగ్రహీత, ఇరువురి నివాసం:** ఇ.నెం. 6-5-131, విద్యానగర్, సిరిసిల్ల, విద్యానగర్, సిరిసిల్ల, ఆర్టీవీ ఆఫీసు దగ్గర, సిరిసిల్ల, అర్బన్, సిరిసిల్ల, తెలంగాణ, ఇండియా - 505301. **LAN - AP/KRM/VMLD/A000000071&AP/KRM/VMLD/A000000224** | 25-02-2025 & Rs.10,32,047/- | 13.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా సిరిసిల్ల, మున్సిపల్ కౌన్సిల్ సిరిసిల్ల పరిధిలో సిరిసిల్ల ప్రాపర్ మరియు మండలం విద్యానగర్ ప్రాంతంలో గల 255 చ.అ.ల ఫ్లింత్ ఏరియా గల ఈ గదిలో 39.24 చ.గ.లు లేదా 32.80 చ.మీ.లకు సమానమైన విస్తీర్ణము ఏరియాలో సర్వే నెం. 523 మరియు 525లో కొత్త ఇ.నెం. 6-5-131/బి, పాత ఇ.నెం. 6-5-131 గల భూమి మరియు భవనము యావదాస్తి. సరిహద్దులు, తూర్పు: 21' అడుగుల రోడ్డు, పడమర: పెంటా అశోక్ కేటాయించిన 2వ పార్టీ వాటా, ఉత్తరం: పెంటా హరికృష్ణకు కేటాయించిన 5వ పార్టీ వాటా, దక్షిణం: ఆడెపు శ్రీధర్ కొత్త ఇల్లు. | | |
| 15 | **1. శ్రీ కట్కూరి దేవరాజు ...రుణగ్రహీత, 2. శ్రీమతి కట్కూరి అంజవ్వ ....సహ రుణగ్రహీత, ఇరువురి నివాసం:** ఇ.నెం. 1-30, శభాష్‌పల్లి, శభాష్‌పల్లి బోయిన్‌పల్లి, రూరల్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా - 505402. **LAN - AP/KRM/VMLD/A000000222** | 25-02-2025 & Rs.8,28,427/- | 13.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** తెలంగాణ రాష్ట్రం, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం కరీంనగర్, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వేములవాడ, జిపి శభాష్‌పల్లి ఆర్& ఆర్ కాలనీ పరిధిలో వేములవాడ మండలం, నాంపెల్లి రెవెన్యూ గ్రామం, షబాష్‌పల్లి ఆర్&ఆర్ కాలనీలో గల 242 చ.గ.లు లేదా 202.34 చ.మీ.ల విస్తీర్ణము గల భూమి విస్తీర్ణములో సర్వే నెం. 451లో కేటాయించని ప్లాట్ నెం. 6 గల (నిర్మాణంలో ఉన్నాయి) ఇల్లు ఆర్‌సిసి యావత్తు. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: ప్లాట్ నంబర్. 5, ఉత్తరం: ప్లాట్ నంబర్.7, దక్షిణం: ప్లాట్ నంబర్.4. | | |
| 16 | **1. శ్రీ రమేష్ గద్దం ...రుణగ్రహీత, 2. శ్రీమతి సుజాత గద్దం ...సహ రుణగ్రహీత ఇరువురి నివాసం:** 1-52/ఐటి, గాలివారిగూడెం గ్రామం మర్రిపేట, గాలివారిగూడెం, మెయిన్ రోడ్, రూరల్, ఖమ్మం, తెలంగాణ, ఇండియా- 506315. **LAN - AP/WGL/KMAM/A000000040** | 06-03-2025 & Rs.8,78,541/- | 12.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** మహబూబాబాద్ జిల్లా, మరిపెడ మండలం, గాలివారి గూడెం గ్రామం మరియు రెవెన్యూ పరిధిలో గల 225.79 చ.గ.ల విస్తీర్ణము స్థలంలో నిర్మించిన నెం. 1-52/1టి గల నివాస ఇంటి యావదాస్తి. సరిహద్దులు, ఉత్తరం: జిపి సిసి రోడ్డు, దక్షిణం: ఎన్. వెంకట్ రెడ్డి ఇల్లు, తూర్పు: ఎండి జలాల్ ఇల్లు, పడమర: ఆర్. నర్సింహా రెడ్డి ఇల్లు. | | |
| 17 | **1. శ్రీ గంగాధర్ అన్నెపల్లి, ...రుణగ్రహీత, 2. శ్రీ రాణి అన్నేపల్లి, ...సహ-రుణగ్రహీత ఇరువురి నివాసం:** ఇ.నెం. 3-9-25 అంబేద్కర్ నగర్ కామారెడ్డి, ఇ.నెం.3-9-25 అంబేద్కర్ నగర్ కామారెడ్డి , ఇ.నెం. 3-9-25 అంబేద్కర్ నగర్ కామరెడ్డి, అర్బన్, నిజామాబాద్, తెలంగాణ, ఇండియా - 503111. **LAN - AP/WGL/KRDY/A000000014** | 25/02/2025 & Rs.9,74,081/- | 13.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్, జెడ్‌పి రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా కామారెడ్డి ఎంసి, ఎంపి పరిధిలో కామారెడ్డి పట్టణం మరియు జిల్లా, హరిజనవాడలో గల ఆర్‌సిసి రూఫ్ ఫ్లింత్ ఏరియా 474.5 చ.అ.లు మరియు సిటి రూఫ్ ఫ్లింత్ ఏరియా 137.0 చ.అ.లలో 750 చ.అ.లు 83.3 చ.గ.లు, 69.6 చ.మీ.ల మొత్తం ఏరియా విస్తీర్ణములో బ్లాక్ నెం. 9, వార్డు నెం. 3లో కరస్పాండింగ్ ఇ.నెం. 3-9-33 (పాత), సి.టి. రూఫ్ కం ఆర్‌సిసి రూఫ్ ఇంటి నెం. 3-9-25 (కొత్తది). సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు మరియు ఎ కాశవ్వ ప్లాట్, దక్షిణం: ఎ. కాశవ్వ ఇల్లు, తూర్పు: రోడ్డు, పడమర: బి. యెల్లయ్య ఇల్లు. | | |
| 18 | **1. శ్రీమతి మాదాల రాజ్యం ....రుణగ్రహీత, 2. శ్రీ మాదాల కొండయ్య ....సహ రుణగ్రహీత, ఇరువురి నివాసం:** ఇ.నెం. 8-106/12 కాకతీయనగర్, కామరెడ్డి, కాకతీయనగర్, కామరెడ్డి, కాకతీయనగర్, కామరెడ్డి, అర్బన్, నిజామాబాద్, తెలంగాణ, ఇండియా-503111. **LAN - AP/WGL/KRDY/A000000036** | 25-02-2025 & Rs.7,00,372/- | 13.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా కామారెడ్డి, జెడ్‌పి, ఎం.సి & ఎం.పి. పరిధిలోపల కామారెడ్డి పట్టణం & జిల్లా, దేవన్‌పల్లిలో గల ఆర్‌సిసి రూఫ్ ఫ్లింత్ ఏరియా 310 చ.అ.లో 450.0 చ.అ.లు, 50.0 చ.గ.లు, 41.8 చ.మీ.ల మొత్తం విస్తీర్ణములో ఉత్తరం నుండి దక్షిణం 15', మరియు తూర్పు నుండి పడమర 30', విస్తీర్ణం ఎల్‌పి నెం. 6/80-81 ప్రకారం సర్వే నెం.లు 210/1, 210/2, 210/3, 210/4 మరియు 227/1లో ఉన్న ఖాళీ ప్లాట్ నెం. 33 దక్షిణ భాగముపై నిర్మించిన ఇ.నెం. 8-106/12 గల ఆర్‌సిసి రూఫ్ ఇల్లు. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్లాట్ నెం. 33 ఉత్తర భాగం, దక్షిణం: పొరుగువారి ఖాళీ ప్లాట్ నెం.34, తూర్పు: పి.గంగాధర్ ఖాళీ ప్లాట్ నెం.32, పడమర: 20.0 అడుగుల వెడల్పు గల రోడ్డు. | | |
| 19 | **1. శ్రీమతి లత సత్తా ...రుణగ్రహీత, 2. శ్రీ సత్తా శేఖర్ ...సహ-రుణగ్రహీత ఇరువురి నివాసం:** ఇ.నెం. 3-4-64/1, పురానిపేట్, జగిత్యాల్, సెమిఅర్బన్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా- 505327. **LAN - AP/WGL/KRNR/A000000737** | 25-02-2025 & Rs.27,20,141/- | 11.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** సర్వే నెం. 1821లో షెడ్యూల్ ఆస్తి (ఇంటి నెంబర్ కేటాయించలేదు) మరియు ఫ్లింత్ ఏరియా, సైట్ విస్తీర్ణము కలిగి ఫ్లింత్ ఏరియా ఆర్‌సిసి జిఎఫ్ 642.5 చ.అ.లు 71.39 చ.గ.లు, 59.69 చదరపు మీటర్లు, ఓపెన్ ఏరియా: 67.61 చదరపు గజాలు, 56.52 చదరపు మీటర్ల మొత్తం ఏరియా: 139 చదరపు గజాలు, 116.21 చదరపు మీటర్లు, ఫ్లింత్ ఏరియా ఆర్‌సిసి ఎఫ్ఎఫ్ 642.5 చదరపు అడుగులు. సరిహద్దులు:- తూర్పు: 18' అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: సయ్యదా జైనాబ్ బేగం భూమి మరియు ఇమానా మొహమ్మది భూమి, ఉత్తరం: ఆలకుంట ప్రవీణ్ భూమి, దక్షిణం: సామ్రాట్ శాంత భూమి. ఈ ఆస్తి జగిత్యాల పట్టణం మరియు జిల్లాలో, జగిత్యాల మునిసిపాలిటీ పరిధిలో రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా జగిత్యాల మరియు రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ పరిధిలో ఉంది. | | |
| 20 | **1. శ్రీమతి పాతూరి సుజాత ...రుణగ్రహీత, 2. శ్రీ పాతూరి మురళి ...సహ రుణగ్రహీత ఇరువుని నివాసం:** ఇ.నెం. 6-74 యమ్మాపూర్, మెట్‌పెల్లి, సెమిఅర్బన్, ఇబ్రహీంపట్నం, తెలంగాణ, ఇండియా - 505450. **LAN AP/WGL/KRNR/A000000838** | 15-03-2025 & Rs.12,39,494/- | 13.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** జగిత్యాల్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం, యమాపూర్ గ్రామ పంచాయతీ, యమాపూర్ గ్రామంలో గల 297.5 చదరపు గజాలు లేదా 248.73 చదరపు మీటర్ల విస్తీర్ణం భూమిలో 200 చ.అ.ల ఫ్లింత్ ఏరియా కలిగి ఇ.నెం. 6-74 గల ఆర్‌సిసి ఇల్లు యావత్తు. సరిహద్దులు: తూర్పు: మిరుదొడ్డి గంగాధర్ ఇల్లు, పడమర: వెంద్రాల బాలరాజు ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: రోడ్డు. | | |
| 21 | **1. శ్రీ సట్లపెల్లి అనిరుధ్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి సట్లపెల్లి సరోజన ...సహ-రుణగ్రహీత ఇరువురి నివాసం:** ఇ.నెం. 19-7-216, స్వతంత్ర చౌక్, రామగుండం, గోదావరిఖని, అర్బన్, రామగుండం, తెలంగాణ, ఇండియా-505209. **LAN - AP/WGL/KRNR/A000000864** | 25-02-2025 & Rs.14,34,045/- | 12.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్, సబ్ జిల్లా రామగుండం పరిధిలో పెద్దపల్లి జిల్లా, రామగుండం మండలం, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, జనగామ రెవెన్యూ గ్రామం, గోదావరిఖని ప్రాంతం, లక్ష్మీనగర్ అంతర్గత రోడ్డు వద్ద గల సబ్ రిజిస్ట్రార్ అపల్లి 60 చ.గ.లు లేదా 50.22 చ.మీ.ల మొత్తం ప్లాట్ ఏరియా ఖాళీ భూమితో పాటు గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లింత్ ఏరియా 327.75 చ.అ.లు మరియు మొదటి అంతస్తు ఫ్లింత్ ఏరియా 327.75 చ.అ.లు కలిగి ఇ.నెం. 19-7-216 గల ఆర్‌సిసి రూఫ్ ఇల్లు ఆస్తి యావత్తు. సరిహద్దులు, ఉత్తరం: పోలంపల్లి శంకరయ్య ఇంటి నంబర్ 19-7-175, దక్షిణం: రోడ్డు, తూర్పు: కూర్మ శంకరయ్య ఇంటి నంబర్ 19-7-217, పడమర: పుట్ల శ్రీనివాస్ ఇంటి నంబర్ 19-7-215/1. | | |
| 22 | **1. మిస్ మహేష్ వెన్నెల ...రుణగ్రహీత, 2. శ్రీ విజయ్ సాగర్ మహేష్ ...సహ రుణగ్రహీత. ఇరువురి నివాసం:** ఇ.నెం. 19-1-40/6/ఎ/1, బెల్లంపల్లి, అర్బన్, మంచిర్యాల్, తెలంగాణ, ఇండియా-504208. **LAN - AP/WGL/MHIL/A000000031** | 25-02-2025 & Rs.10,56,902/- | 12.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** రిజిస్ట్రేషన్ జిల్లా ఆదిలాబాద్, సబ్ రిజిస్ట్రేషన్ మంచిర్యాల, మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం, బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలో అశోక్ నగర్ ప్రాంతం, బెల్లంపల్లి శివారులో గల 284.66 చదరపు గజాలు లేదా 238.00 చదరపు మీటర్ల విస్తీర్ణం భూమిలో 850 చ.అ.ల ఫ్లింత్ ఏరియా కలిగి నెం. 19-1-40/6/ఎ/1 గల ఆర్‌సిసి రూఫ్ ఇల్లు. సరిహద్దులు: తూర్పు: 20 అడుగుల రోడ్డు, పడమర: నెచ్చకోల పెత్తూరు ఇల్లు, ఉత్తరం: 30 అడుగుల రోడ్డు, దక్షిణం: కటిక చందు ఇల్లు. | | |
| 23 | **1. శ్రీ మెట్టుపెల్లి సత్తయ్య ...రుణగ్రహీత, 2. శ్రీమతి మెట్టుపెల్లి మౌనిక ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం:** ఇ.నెం. 2-91, మంచిర్యాల, రూరల్, లక్సెట్టిపేట్, తెలంగాణ, ఇండియా-504215. మరియు 2-93, గ్రా॥ ఇటిక్యాల, లక్సెట్టిపేట్, సెమిఅర్బన్, మంచిర్యాల, తెలంగాణ, ఇండియా-504215. **LAN - AP/WGL/MHIL/A000000057** | 25-03-2025 & Rs.12,72,889/- | 13.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** రిజిస్ట్రేషన్ జిల్లా ఆదిలాబాద్, సబ్ రిజిస్ట్రేషన్ మంచిర్యాల అధికార పరిధి క్రింద మంచిర్యాల జిల్లా, లక్సెట్టిపేట్ రెవెన్యూ మండలం లక్సెట్టిపేట్ మున్సిపాలిటీ పరిధిలో ఇటిక్యాల శివారు వద్ద గల ఆర్‌సిసి ఫ్లింత్ ఏరియా 609.5 చదరపు అడుగులు, 363 చదరపు గజాలు, = 303.51 చదరపు మీటర్లు కలిగి ఇ.నెం. 2-93 గల ఆర్‌సిసి రూఫ్ ఇల్లు యావత్తు. అసెస్‌మెంట్ నం. 1222100247. సరిహద్దులు తూర్పు: మెట్టుపల్లి భూమేష్ ఇల్లు, పడమర: మెట్టుపల్లి మల్లయ్య ఇల్లు, ఉత్తరం: మునిసిపల్ రోడ్, దక్షిణం: దాత భూమి. | | |
| 24 | **1. శ్రీ పద్మ గుగులోత్, ...రుణగ్రహీత, 2. శ్రీ దేవేందర్ గుగులోత్ ...సహ రుణగ్రహీత, ఇరువురి నివాసం:** ఇ.నెం. 1-17-65/10/7 హౌసింగ్ బోర్డ్ కాలనీ ఆర్మూర్, ఇ.నెం. 1-17-65/10/7 హౌసింగ్ బోర్డ్ కాలనీ ఆర్మూర్, ఇ.నెం. 1-17-65/10/7 హౌసింగ్ బోర్డ్ కాలనీ ఆర్మూర్, అర్బన్, నిజామాబాద్, తెలంగాణ, ఇండియా-503224. **LAN - AP/WGL/NZBD/A000000040** | 23-01-2025 & Rs.7,06,589/- | 11.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా నిజామాబాద్ రూరల్, గుట్పాతాండ గ్రామం యొక్క గ్రామ పంచాయతీ పరిధిలో ఆర్‌సిసి రూఫ్ ఫ్లింత్ ఏరియా 437.50 చ.అ.లు 114.66 చ.గ.లు లేదా 95.86 చ.మీ.ల విస్తీర్ణము, నిజామాబాద్ జిల్లా, మక్లూర్ మండలం, గుట్పా గ్రామం మరియు హెచ్/ఓ గుట్పా తాండ వద్ద గల అసెస్‌మెంట్ నం. 560, ఇ.నెం. (5-29) గల ఖాళీ స్థలంతో ప్రస్తుత ఆర్‌సిసి రూఫ్ ఇల్లు. సరిహద్దులు: ఉత్తరం: కామన్ లేన్, దక్షిణం: విస్లావత్ ధన్ సింగ్ ఖాళీ స్థలం, తూర్పు: ఇతరుల ఖాళీ స్థలం, పడమర: తారా సింగ్ ఇల్లు. | | |
| 25 | **1. శ్రీ సుమలత దర్గల ...రుణగ్రహీత, 2. శ్రీ నరేష్ దర్గల ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం:** ఇ.నెం. 5-46/5, మక్లూర్ గ్రామం, నిజామాబాద్ జిల్లా - 503213, ఇ.నం: 5-46/5, మక్లూర్ గ్రామం, ఇ.నం: 5/46/5, మక్లూర్ గ్రామం, నిజామాబాద్ జిల్లా - 503213, రూరల్, నిజామాబాద్, తెలంగాణ, ఇండియా-503213. **LAN - AP/WGL/NZBD/A000000043** | 25-02-2025 & Rs.5,88,129/- | 11.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** మక్లూర్ గ్రామం & గ్రామపంచాయతీ పరిధిలో ఆర్‌సిసి రూఫ్ ఫ్లింత్ ఏరియా 350.67 చ.అ.లు 144 చ.గ.లు లేదా 120.39 చ.మీ.ల విస్తీర్ణము నిజామాబాద్ జిల్లా, మక్లూర్ మండలం, మక్లూర్ గ్రామంలో గల అసెస్‌మెంట్ నెం.1523 ప్రకారం, జిపి నెం. 5-46/5 గల ఖాళీస్థలంతో ప్రస్తుత ఆర్‌సిసి రూఫ్ నివాస ఇల్లు. సరిహద్దులు: ఉత్తరం: దర్గల పెద్ద గంగారాం ఇల్లు, దక్షిణం: జి.పి.రోడ్, తూర్పు: జి.పి.రోడ్, పడమర: దర్గల గంగామణి ఇల్లు. | | |
| 26 | **1. శ్రీ పిట్లం విఠల్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి పిట్లం అనురాధ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం:** ఇ.నెం. 1-37/2/1, బస్వాయిపల్లె, ఇ.నెం. 1-37/2/1, బస్వాయిపల్లె, ఇ.నెం. 1-37/2/1, బస్వాయిపల్లె, రూరల్, నిజామాబాద్, తెలంగాణ, ఇండియా -503301, **LAN - AP/WGL/NZBD/A000000121** | 25-02-2025 & Rs.8,13,900/- | 13.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** కామారెడ్డి జిల్లా, నసురుల్లాబాద్ మండలం, బస్వాయిపల్లి గ్రామంలో గల నిర్మిత ఆర్‌సిసి రూఫ్ ఫ్లింత్ ఏరియా 500.00 చ.అ.లు, 142.97 చ.మీ.లకు సమానమైన 171 చ.గ.ల మొత్తం విస్తీర్ణములో జిపి నెం. 1-37/2/1, (అసెస్‌మెంట్ నం. 327829600023) గల ఖాళీ స్థలం మరియు ఆర్‌సిసి రూఫ్ ఇల్లు. సరిహద్దులు: ఉత్తరం: జి.పి. రోడ్డు, దక్షిణం: ఎస్. బాబయ్య ఖాళీ స్థలం, తూర్పు: పి. లక్ష్మి ఇల్లు, పడమర: జి.పి. రోడ్డు. | | |
| 27 | **1. శ్రీ వేమిరెడ్డి రవీంద్ర ...రుణగ్రహీత, 2. శ్రీమతి పిప్పర్ గగమణి ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం:** 1-1-304/8/1 , వినాయక్ నగర్, రూరల్, నిజామాబాద్, తెలంగాణ, ఇండియా-503001 మరియు ఇ.నెం. పార్ట్ ఆఫ్ 5-60/5 మరియు 5-60/5/ఎ కొత్తది, దాస్ నగర్ బోర్గాన్, రోడ్, రూరల్, నిజామాబాద్, తెలంగాణ, ఇండియా- 503001. **LAN - AP/WGL/NZBD/A000000232** | 25-02-2025 & Rs.11,42,938/- | 11.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా నిజామాబాద్ రూరల్, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇటీవల కలిసిపోయిన బోర్గావ్ (కె) గ్రామ పంచాయతీ పరిధిలో నిజామాబాద్ జిల్లా, మక్లూర్ మండలం, దాస్‌నగర్ హెచ్/ఓ, బోర్గావ్(కె) గ్రామంలో గల అసెస్‌మెంట్ నెం.10460101072 ప్రకారం మున్సిపల్ ఇ.నెం. (పాత 5-60/భాగము) & (5-60/5/ఎ కొత్త) గల ఖాళీ స్థలంతో ప్రస్తుత ఆర్‌సిసి రూఫ్ ఇల్లు. మొత్తం ఏరియా (88.00) చదరపు గజాలు లేదా (73.57) చదరపు మీటర్లు, ఆర్‌సిసి రూఫ్ ఫ్లింత్ ఏరియా (363.60) చదరపు అడుగులు. సరిహద్దులు: ఉత్తరం: దండ్ల రాములు ఇల్లు, దక్షిణం: దండ్ల నాగేష్ ఇల్లు, తూర్పు: ఎస్ఆర్ జూనియర్ కాలేజ్ దాస్‌నగర్, పడమర: 100'-0" వెడల్పు రోడ్డు. | | |
| 28 | **1. శ్రీ ప్రవీణ్ కుమార్ దువ్వ, ...రుణగ్రహీత, 2. శ్రీమతి సరస్వతి దువ్వ ...సహ రుణగ్రహీత ఇరువురి నివాసం:** ఇ.నెం. 2-346, నెహ్రూ నగర్, మెట్టుగుట్ట, మడికొండ, అర్బన్, వరంగల్, తెలంగాణ, ఇండియా- 506142. **LAN - AP/WGL/WRNG/A000000632** | 25-02-2025 & Rs.17,62,320/- | 12.06.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): జాయింట్ ఎస్ఆర్ఓ వరంగల్ (ఆర్ఓ) జిల్లా రిజిస్ట్రార్ వరంగల్ అధికార పరిధిలో జిడబ్ల్యూఎంసి పరిధిలో తెలంగాణ,-506142, హన్మకొండ జిల్లా, కాజీపేట మండలం, మడికొండ గ్రామంలో గల 210.00 చ.గ.లు లేదా 175.58 చ.మీ.ల జిడబ్ల్యూఎంసి ఇ.నెం. 30-2-1037 కొత్త (పాత ఎంపిఎల్ నెం. 30-2-346, పాత జి.పి. ఇనెం. 2-346) తో నివాస ఇల్లు యావత్తు. సరిహద్దులు తూర్పు: 30'-0" వెడల్పు రోడ్, పడమర: మల్లేష్ ప్లాట్, ఉత్తరం: ఇతరుల ప్లాట్, దక్షిణం: బి. ఉప్పలయ్య ఇ.నెం. 30-2-347 | | |

సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్





# ఫీజుల దరువు బతుకు బరువు

- ప్రయివేట్ పాఠశాలల్లో ఫీజుల మోత
- కార్పొరేట్ మాయాజాలం
- ఒలంపియాడ్, టెక్నో కాన్సెప్ట్, టాలెంట్, ఇంటర్నేషనల్ పేర్లతో టోకరా
- స్తోమతకు మించి ఖర్చుతో తల్లిదండ్రులు అప్పుల పాలు

**కోదాడ (నినాదం):** విద్య పూర్తిగా వ్యాపారంగా మారిపోయింది. చదువుకునే రోజులు పోయి, చదువు కొనుక్కొనే రోజులు వచ్చా యి. ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు పేదవాడి శ్రమ దోపిడీగా మారింది. ఈ పోటీ ప్రపంచంలో పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు చేసిన తపన, ప్రైవేట్ విద్యాసంస్థలకి లాభ మార్గంగా మారింది. చదువు పేరుతో డబ్బుల దోపిడీకి తెరలే పారు. విద్యకు ప్రాధాన్యత పెరిగిన కొద్దీ ప్రయివేట్, కార్పొరేట్ పాఠ శాలలు చదువును వ్యాపారంగా మార్చుకొని సామాన్య ప్రజల నడ్డి విరుస్తు న్నాయి. 'ఒలంపియాడ్', 'టెక్నో', 'టాలెంట్, 'ఇంటర్నేషనల్' లాంటి అట్టిపె ట్టిన ప్యాకేజీలతో పేర్లు పెట్టి దొనే షన్ల దందా నడుపుతున్నాయి. నాలుగేళ్ల ఎల్కేజీ విద్యార్థికి కనీసం రూ.10 నుంచి రూ.20 వేలు ట్యూషన్ ఫీజు వసూలు చేస్తున్నా యి. అదనంగా డొనేషన్, బిల్డింగ్ ఫండ్, రవాణా, పుస్తకాలు, యూనిఫామ్ పేర్లపై వేలల్లో డబ్బులు గుంజు కుంటున్నాయి. పదవ తరగతి వరకు చదివించాలంటే రూ.5-10 లక్షల వరకు ఖర్చవుతోంది. సాధారణంగా జీవనోపాధి కోసం ఆటో నడిపే తండ్రి సైతం తన పిల్లల చదువుకోసం కార్పొరేట్ పాఠశాలలో చేర్పించడం అందరికీ ఉదాహరణగా మారింది. కానీ వీటిలో శిక్షణలేని ఉపాధ్యాయులు, మౌలిక వసతుల లేమి తో విద్యార్థులు నాణ్యమైన విద్య పొందలేకపోతున్నారు. గుర్తింపు లేని పాఠశాలలదీ మరింత దౌర్జన్యం. అగ్గిపెట్టె లాంటి గదుల్లో తరగతులు నిర్వహించడం. యూనిఫాం, పుస్తకాలు తప్పనిసరిగా తమ వద్ద కొనాలని బలవంతం చేయడం, అధికారిక ఆమోదం లేకుండానే లక్షల్లో ఫీజులు వసూలు చేయడం అలవాటుగా మారింది.జిల్లాలోని 1294 పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 720 ప్రాథమిక, 186 ప్రాథమికోన్నత,388 ఉన్నత పాఠ శాలలు ఉన్నాయి. దాదాపుగా 70 వేల మంది విద్యార్థులు విద్యాను అభ్య సిస్తున్నారు. కానీ ప్రభుత్వం వీటిపై సరైన పర్యవేక్షణ చేయక పోవడంతో ఫీజుల మోత తల్లిదండ్రుల జీవితాల్ని కాల్చేస్తోంది.

**డొనేషన్లతో సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్న యాజమాన్యాలు..**

సమాజంలో విద్యపై అధిక ప్రాధాన్యత పెరిగడంతో గ్రామ, పట్టణ ప్రాంతా లలో పిల్లల భవిష్యత్ కోసం తల్లిదండ్రులు చదివించడానికై ఖర్చులకు వెను కాడడం లేదు. దీన్ని ఆసరాగా చేసుకున్న ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసం స్థలు ఫీజులను పెంచి అందినకాడికి దండుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా ఏజెంట్లను పెట్టుకొని వివిధ రకాల పేర్లతో మోసగిస్తూ విద్యార్థులను పాఠశా లల్లో చేర్పించు కుంటున్నారు. వేసవి సెలవుల అనంతరం ఈ నెలలో 12 వ తేదీన పాఠశాలలు ప్రారంభం అయ్యాయి. ఎప్పటిలాగే ప్రయివేట్, కార్పొ రేట్ పాఠశాలలు ఫీజుల దోపిడీకిలక్షల రూపాయల డొనేషన్లతో సామాన్య ప్రజల నడ్డి విరచడానికి సిద్ధపడుతున్నాయి.

జిల్లాలో విద్యాలయాలు వ్యాపా రకేంద్రాలుగా మారాయి. అందులో భాగంగా భారీగా ఫీజుల పెంపు, దుస్తులు, పుస్తకాల పేరుతో అడ్డగోలు దందాతో సామాన్య కుటుంబాల జీవితాలు చితికి పోతున్నాయి. ఆటో డ్రైవర్ సైతం తన పిల్లల బంగారు భవిష్యత్ కోసం కార్పొరేట్ పాఠశాలల్లో చేర్పిస్తున్నాడు. ఏండ్ల తరబడి రెక్కలు ముక్కలు చేసి సంపాదించిన డబ్బును ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలకు విద్యార్థుల చదువు కోసం తల్లిదండ్రులు దారపోస్తున్నారు. మరికొందరు మరీ అప్పులు చేసి చదివిస్తున్నారు. కానీ, శిక్షణ లేని ఉపాధ్యాయుల వల్ల విద్యార్థులు అనుకున్న రీతిలో రాణించలేక చదువులో వెనుకబడుతున్నారు. దీంతో తల్లిదండ్రులు అప్పులతో ఆవేదన చెందుతున్నారు.

నాలుగేళ్ల పిల్లాడు ఎల్కేజీలో చేరాలంటే రూ.10 నుంచి రూ.20 వేల మధ్య చెల్లించాల్సి ఉంటుంది. ఇది కేవలం ట్యూషన్ ఫీజు మాత్రమే. ఇంక డొనేషన్, బిల్డింగ్ ఫండ్, రిజిస్ట్రేషన్ ఫీజు, అడ్మిషన్ ఫీజు, రవాణా, యూనిఫామ్, పుస్తకాలు, పెన్నుల ఖర్చులు అధనంగా భరించాల్సి ఉంటుంది. తరగతి పెరిగే కొద్దీ 'ఫీజులు కూడా పెరుగుతుంటాయి. పదవ తరగతి చదవడానికి అన్ని రకాల ఖర్చులు కలుపుకుంటే రూ. అర లక్షకు పైగానే ఖర్చుచేయక తప్పడం లేదు.

**పుస్తకాలు, నోట్ బుక్స్‌పై 'ఊబరితనం'**


పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఆ పాఠశాల నుంచే పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ కొనాల్సిందేనని పాఠశాల యాజమాన్యం గట్టి నిబంధనలు విధిస్తోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశాలల్లో పుస్తకాల విక్రయం నిషేధం. అయినప్పటికీ కొందరు టీచర్లు, పార్ట్‌నర్ల ద్వారా అమ్మకాలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

**ఒలంపియాడ్, టెక్నో, కాన్సెప్ట్, టాలెంట్, ఇంటర్నేషనల్ పేర్లతో...**

ఈ క్రమంలో కొన్ని పాఠశాలలు ఒలంపియాడ్, టెక్నో కాన్సెప్ట్, టాలెంట్, ఇంటర్నేషనల్ పేర్లతో యథేచ్ఛగా దందా కొనసాగిస్తున్నారు. ఇదిగాక ఒకటో తరగతి నుంచి ఐఐటి ఫౌండేషన్ అంటూ తల్లిదండ్రులను నిలువునా దోచుకుంటున్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన వాటితోపాటు ఎలాంటి గుర్తింపు లేని పాఠశాలల్లో కూడా ఫీజుల మోత మోగుతుంది. వసూలు చేస్తున్న ఫీజులకు, పాఠశాలలోని సౌకర్యాలకు పొంతన ఉండదనే విమర్శలు నెలకొన్నాయి. అపార్ట్మెంట్లలో ఉన్న స్కూళ్లు, అగ్గిపెట్టెల్లాంటి గదులో తరగతులు, శిక్షణ లేని ఉపాధ్యాయులతో పాటు మౌలిక సదుపాయాల కొరత పట్టి పీడిస్తున్నాయి. పుస్తకాలు, యూనిఫామ్లు తమ వద్దే కొనుగోలు చేయాలని నిబంధనలు వేధిస్తున్నాయి. ఇదిగాక డే-స్కాలర్లకు, హాస్టల్లో ఉండేవారికి వేరువేరుగా ఫీజులను నిర్ణయిస్తున్నారు. మూడో తరగతి నుంచే హాస్టల్స్ నిర్వహిస్తూ రకరకాల ఫీజులతో దోపిడీ చేస్తున్నారు. ఈ తతంగం అంతా బాహాటంగా జరుగుతున్నప్పటికీ. చర్యలు తీసుకోవడంలో విద్యా శాఖ అధికారులు, ప్రభుత్వం విఫలమవుతున్నది.

## ఎమ్మెల్యే జారె ఆదినారాయణను కలిసిన ఆలయ అర్చకులు

**రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన అర్చకులు**



**దమ్మపేట, జూన్ 14(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశ పెట్టిన ధూప దీప నైవేద్య పథకం కింద ఆలయ అర్చకుల సంక్షేమా నికి ప్రత్యేక నిధి ఏర్పాటు చేయడంపై నియోజక వర్గంలోని పలు దేవాలయాలలో విధులు నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు శనివారం గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణను మర్యాదపూర్వకంగా కలిశా రు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ఆలయ అర్చకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లా డుతూ దేవాలయ శాఖలో జరుగుతున్న సానుకూల మార్పులు అర్చకుల జీవితాల్లో వెలుగులు నింపుతు న్నాయని పేర్కొన్నారు. అర్చకుల సంక్షేమం కోసం కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ లకు నియోజకవర్గ అర్చక స్వాముల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లాతో ఏర్పడిన అనుబంధం ఎన్నటికీ మర్చిపోలేనిది

- అందరి సహకారంతోనే నిజామాబాద్‌ను ముందంజలో నిలుపగలిగాం
- వీడ్కోలు సమావేశంలో బదిలీపై వెళ్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు వెల్లడి





**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 14 (నినాదం న్యూస్):** నిజామాబాద్‌లో దాదాపు రెండున్నర సంవత్సరాల పాటు విధులు నిర్వహించడం ఎంతో గొప్ప అనుభూతిని కలిగించిందని, జిల్లాతో ఏర్పడిన అనుబంధం ఎన్నటికీ మర్చిపోలేనిదని జిల్లా కలెక్టర్ గా పనిచేసి ఇటీవలే బదిలీ అయిన రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. ఆయన బదిలీపై వెళ్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో శనివారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. నూతన జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన టి.వినయ్ కృష్ణారెడ్డికి ఇదే వేదికపై స్వాగత కార్యక్రమం ఏర్పాటు చేశారు. అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు బదిలీ అయిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పనితీరును, ఆయనతో కలిసి పని చేసిన అనుభవాన్ని గుర్తు చేస్తూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ స్పెషల్ సెక్రటరీగా బదిలీపై వెళ్తున్న సీనియర్ ఐ.ఏ.ఎస్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ కలెక్టర్ గా తాను జిల్లాలో బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి కింది స్థాయి ఉద్యోగి మొదలుకుని ప్రతి శాఖకు చెందిన అధికారులందరూ అన్ని విషయాల్లోనూ ఎంతగానో సహకరించారని అన్నారు. వారి తోడ్పాటు కారణంగానే జిల్లాను ధాన్యం సేకరణ వంటి అనేక అంశాలలో ముందంజలో నిలుపగలిగామని, వరుసగా వచ్చిన శాసన సభ, పార్లమెంటు, ఎమ్మెల్సీ ఎన్నికలను ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా సమర్థవంతంగా నిర్వహించడంలో సఫలీకృతం కాగలిగామని అన్నారు. ముఖ్యంగా వ్యవసాయాధారిత ప్రాంతమైనందున నిజామాబాద్ జిల్లాలో పని చేయడం వల్ల ధాన్యం సేకరణ, పసుపు, ఎర్రజొన్న వంటి అంశాలతో పాటు, సాగు రంగంపై మంచి అనుభవం ఏర్పడిందని, మునుముందు నిర్వర్తించే విధులకు ఇది ఎంతగానో ఉపకరిస్తుందని ఆశాభావం వెలిబుచ్చారు. నిజామాబాద్ జిల్లా ప్రజలు ఎంతో మంచివారని, అన్ని వర్గాల వారు అందించిన సహకారంతోనే జిల్లాను ప్రగతి దిశలో ముందంజలో నిలుపగలిగామని అన్నారు. జిల్లా పాలనాధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో తనకు మంచి సాన్నిహిత్యం ఉందని తెలిపారు. జిల్లాకు సమర్థవంతమైన అధికారి కలెక్టర్ గా వచ్చారని, ఆయన నేతృత్వంలో జిల్లా మరింతగా ప్రగతి దిశగా పయనిస్తుందనే పూర్తి నమ్మకం ఉందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను గుర్తెరిగి అధికారులు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని, తనకు తోడ్పాటును అందించిన రీతిలోనే నూతన కలెక్టర్ కు కూడా పూర్తి స్థాయిలో సహాయ, సహకారాలు అందించాలని హితవు పలికారు.

**ఇదే ఒరవడితో ముందుకెళ్తా.. : నూతన కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి**

బదిలీపై వెళ్తున్న రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లా కలెక్టర్ గా తనదైన ప్రత్యేకతను చాటారని, ఆయన ఒరవడిలోనే ముందుకు సాగుతూ నిజామాబాద్ జిల్లాను అన్ని రంగాలలో ముందంజలో నిలిపేలా కృషి చేస్తానని నూతన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. తాను ఉద్యోగులతో స్నేహపూర్వకంగా మెలుగుతానని, ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల లక్ష్య సాధనకు సమిష్టిగా కృషి చేద్దామని సూచించారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, రాజాగౌడ్ తదితరులు బదిలీపై వెళ్తున్న ఐ.ఏ.ఎస్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి పని చేసిన అనుభవాలను నెమరువేసుకున్నారు. వీడ్కోలు సమావేశంలో బదిలీపై వెళ్తున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి లకు టీఎన్జీఓ అధ్యక్షులు నాశెట్టి సుమన్ ఆధ్వర్యంలో పూలబొకేలతో అభినందించి ఘనంగా సన్మానించారు. ఉద్యోగ సంఘాల జె ఎ సి చైర్మన్ అలుక కిషన్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు [illegible], రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధి వి.మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో రజక కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మంత్రి తుమ్మల ఆదేశాలు

- కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేసిన రజకులు



**ఖమ్మం,జూన్ 14(నినాదం న్యూస్):** ఖమ్మం నగరం గాంధీచౌక్‌లో రజక కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రంగం సిద్ధమైంది. రజకుల కోరిక మేరకు ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షుడు, 3 టౌన్ ఏరియా కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి కమ్యూనిటీ హాల్ నిర్మాణ ఆవశ్యకతను తెలియజేశారు. తక్షణం మంత్రి తుమ్మల స్పందించి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఆదేశాలు జారీ చేశారు. దీంతో రజక వీధిలో సంఘం పాక వద్ద గల స్థలంలో సుమారు 64 లక్ష రూపాయల వ్యయంతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ మొదలయ్యింది త్వరలో శంకుస్థాపన [illegible] జరగనుంది. తమ చిరకాల స్వప్నం సాకారం చేసిన రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, యర్రం బాలగంగాధర్ తిలక్ లకు రజక సంఘం నేతలు 36వ డివిజన్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడెపు నాగరాజు దుగ్గి హనుమంతరావు, ఏసుగంటి శంకర్, పిల్లుట్ల వెంకన్న, మామిడాల మహేష్, మామిడాల శ్రీనివాస్, కుమ్మరిగుంట్ల వంశీ, తుపాకుల మధు, మురళి ,శివ, బాలాజీ,పిల్లుట్ల శంకర్ మధు, తుపాకుల నాగేశ్వరరావు, కోటేశ్వరరావు తిరుమల్ రావు, తాళ్లూరు వెంకన్న, మరియు స్థానికులు కృతజ్ఞతలు తెలియజేశారు..

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఖాకీ చొక్కాల పంపిణీ

- ఆటో డ్రైవర్లకు అందజేసిన కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్
- పాల్గొన్న ఐఎన్ టీయూసీ నేతలు, కాంగ్రెస్ శ్రేణులు



**ఖమ్మం,జూన్ 14 (నినాదం న్యూస్):** ఆటోడ్రైవర్లకు యూనిఫాం కోసం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి ఆర్థిక తోడ్పాటుతో ఖాకీ చొక్కాలను సిద్ధం చేయించారు. ఈ క్రమంలో నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో పలువురు ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ శనివారం పంపిణీ చేశారు. పలు అడ్డాలకు సంబంధించిన ఐఎన్ టీయూసీ నుంచి అధిక సంఖ్యలో ఆటో డ్రైవర్లు తరలిరాగా.. వారందరికీ ఐఎన్ టీయూసీ జిల్లా అధ్యక్షులు కొత్తా సీతారాములు, నగర అధ్యక్షులు నరాల నరేష్ లతో కలిసి కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ఖాకీ చొక్కాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంపీ ప్రత్యేక చొరవతో ఇస్తున్న వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతోందని చెప్పారు. కార్మికులు, కర్షకుల కోసం అనేక పథకాలు అమలవుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ టీయూసీ నాయకులు పాల్వంచ కృష్ణ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పలు అడ్డాల నుంచి ఆటో డ్రైవర్లు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## పిడుగుపడి వ్యక్తి మృతి



**మణుగూరు, జూన్ 14 (నినాదం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో శనివారం సాయంత్రం కురిసిన భారీ వర్షంతో పిడుగు పడి ఓ గిరిజనుడు మృతి చెందిన సంఘటన రేగులుగండి గ్రామంలో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి మణుగూరు మండలం రేగుల గండి గ్రామానికి చెందిన గిరిజనుడు వరి చేలో పనిచేస్తుండగా ఉరుములు మెరుపులతో భారీ వర్షం వచ్చింది. వరి చేలో పనిచేసే రేగుల గండి గ్రామానికి చెందిన కుంజా జగన్ (40) పిడుగుపాటుతో అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపారు. మృతిచెందిన జగన్ మృతదేహాన్ని మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి శవ పరీక్ష నిమిత్తం తరలించారు. మృతుడికి భార్య నలుగురు పిల్లలు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. చత్తీస్గడ్ రాష్ట్రం నుంచి వలస వచ్చిన ఆదివాసి గిరిజనుడు రేగులుగండి అటవీ ప్రాంతంలో స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. గత 7 సంవత్సరాల నుంచి జీవనం కొనసాగిస్తున్నారు. ఈ దుర్ఘటనతో రేగుల గండి గ్రామం ఆదివాసి గిరిజనులంతా శోకసముద్రంలో మునిగిపోయారు.

## తీవ్రవాదులకు ఆశ్రయం కల్పించొద్దు

- ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి
- వలస ఆదివాసీ గిరిజనులతో సీఐ



**మణుగూరు,జూన్ 14 (నినాదం న్యూస్):** సంఘ వ్యతిరేక శక్తులతో సతమతమయ్యి ఉన్న ఊరిని అయిన వారిని వదులుకొని వచ్చి తెలంగాణ రాష్ట్రం మణుగూరు మండలం ఖమ్మం తోగు బుగ్గ గ్రామాల్లో స్థిర నివాసం ఏర్పరచుకున్న వలస ఆదివాసి గిరిజనుల కు సీఐ హెచ్చరికలు జారీ చేశారు. శనివారం ఆదివాసి గిరిజనుల గ్రామాలను సందర్శించిన సీఐ రవిబాబు ఆదివాసి గిరిజనుల స్థితిగతులపై ముందుగా అడిగి తెలుసుకున్నారు. ఎక్కడి నుంచో వచ్చి ఖమ్మం తోగు బుగ్గ గ్రామాల్లో స్థిర నివాసం ఏర్పరచుకున్న మీకు అన్ని సహాయ సహకారాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలకు ఆదివాసి గిరిజనులందరూ అర్హులని ఆ పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రశాంత జీవితం కొనసాగించాలని ఆయన పేర్కొన్నారు. మీ పిల్లలను మణుగూరు తదితర ప్రాంతాల్లో గిరిజన ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగిందని అందువలన మీ పిల్లలను చదువులు కోసం హాస్టల్లో చేర్పించాలని ఆయన అన్నారు. మీ జీవన విధానం కోసం అటవీ ఉత్పత్తులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందుతూ ప్రశాంత జీవితం కొనసాగించాలని అని పేర్కొన్నారు. లేదంటే పక్క రాష్ట్రంలో వ్యవహరించిన విధంగా ఇక్కడ కూడా వ్యవహరిస్తే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవటం తప్పదని ఆయన హెచ్చరించారు.పక్క రాష్ట్రం నుంచి వచ్చే అసాంఘిక శక్తులకు ఆశ్రయం కల్పించొద్దని వారికి ఎటువంటి సహాయ సహకారాలు అందించవద్దని అని పేర్కొన్నారు. పోలీసు హెచ్చరికలను విస్మరించి సంఘ వ్యతిరేక శక్తులకు సహకరించినట్టు సమాచారం అందితే తీవ్ర చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అటవీ ప్రాంతంలో జీవనం సాగిస్తున్న మీ పిల్లలు పట్టణ ప్రాంతాల్లో చదువుతూ మంచి జీవితాన్ని ఎంచుకుంటున్నారని ఇటువంటి పరిస్థితులను దుర్వినియోగం చేసుకోవద్దని ఆయన అన్నారు. అర్థం లేని సిద్ధాంతాలు ప్రాణం లేని ఉద్యమాలు చేసేవారికి మీరు సహకరిస్తే మీ జీవితం బుగ్గిపాలు అవుతుందని ఆయన హెచ్చరించారు. గతంలో మీరు చత్తీస్గడ్ రాష్ట్రంలో అనుభవించిన జీవితం తెలంగాణ రాష్ట్రంలో వలస వచ్చి సాగిస్తున్న జీవన విధానాన్ని బెరోజు చేసుకుని ప్రశాంత జీవితం కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు.

## రైతుల కోణంలో విత్తనచట్టం రూపకల్పనకు సలహాలు అందించాలి

- కలెక్టరేట్‌లో విత్తన చట్టం ముసాయిదా బిల్లుపై కమిటీ సమావేశాన్ని నిర్వహించిన చైర్మన్ అన్వేష్ రెడ్డి




**ఖమ్మం, జూన్ 14(నినాదం న్యూస్):** రైతులకు మేలు చేసే కోణంలో విత్తన చట్టం రూపకల్పనకు సలహాలు అందించాలని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్, జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో విత్తన చట్టం ముసాయిదా బిల్లుపై కమిటీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ఖమ్మం ఉమ్మడి జిల్లా పరిధిలోని వ్యవసాయ అధికారులు, విత్తన డీలర్లు, రైతు సంఘాల ప్రతినిధులతో నిర్వహించారు. ఈ సందర్భంగా లిరాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి మాట్లాడుతూలి నకిలి విత్తనాల కారణంగా రైతులు అనేక నష్టాలు పాలవుతున్నారని, ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాట మేరకు ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కలిసి తెలంగాణ రాష్ట్ర పరిధిలో చట్ట ప్రకారం రైతులను ఆదుకునేందుకు విత్తన చట్టం ముసాయిదా బిల్లు తయారు చేసిందని అన్నారు. విత్తన చట్ట ముసాయిదా బిల్లుపై రైతుల అభిప్రాయాలను తెలుసుకొని, ఎటువంటి అంశాలు చేరిస్తే రైతులకు మేలు జరుగుతుందో తెలుసుకునేందుకు ప్రతి ఉమ్మడి జిల్లా పరిధిలో సమావేశాలు నిర్వహిస్తున్నామని అన్నారు. పత్తి, మిర్చి సాగు చేసే రైతులు చాలా కాలంగా నష్టపోతున్నారని అన్నారు. రైతులకు పూర్తి స్థాయిలో న్యాయం జరగాలనే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. రైతులు లేబుల్ లేని విత్తనాల ప్యాకెట్లు, లూజ్ విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయవద్దని అన్నారు. ప్రతి జిల్లాలో రైతులకు అవసరమైన విత్తనాలు అందుబాటులో పెట్టడం జరిగిందని అన్నారు. రైతులు అధికారులతో సమన్వయం చేసుకొని నకిలీ విత్తనాలు అరికట్టేందుకు కృషి చేయాలని అన్నారు. రైతు సంక్షేమ కమీషన్ సభ్యులు ఆర్. గోపాల్ రెడ్డి మాట్లాడుతూలి గతంలో రైతు తన విత్తనం ఉత్పత్తి చేసుకొని పంటలు పండించేవారని, నేడు ఆ పరిస్థితి లేకుండా పోయిందని అన్నారు. గతంలో ములుగు జిల్లాలో నకిలీ మొక్కజొన్న విత్తనాల ద్వారా 4 వేల ఎకరాలలో పంట నష్టం జరిగితే రైతులకు 4 కోట్ల రూపాయల పరిహారం సంబంధిత కంపెనీ ద్వారా అందించడం జరిగిందని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది జరిగిన రైతు సంక్షేమ కమీషన్ కు ఫిర్యాదు అందిస్తే వారి తరఫున సంపూర్ణ పోరాటం చేయడం జరుగుతుందని అన్నారు. గతంలో పేదలు తిన్న ఆహారం నేడు ధనవంతులు తింటున్నారని తెలిపారు. వరి పంటతో పాటు పప్పు దినుసులకు కూడా బోనస్ ఇవ్వాలని కోరారు. గత సంవత్సరం 21 వేలు ఉన్న మిర్చి పంట ఈ సంవత్సరం 12 వేలకు పడిపోయిందని, దీని వల్ల రైతులు నష్టపోయారని తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాది సునీల్ మాట్లాడుతూ, విత్తన చట్టం కోసం రాష్ట్ర ప్రభుత్వం ముసాయిదా బిల్లు తయారు చేసేందుకు కమిటీ ఏర్పాటు చేసిందని అన్నారు. ఒప్పంద వ్యవసాయం పేరిట రకరకాల సాగు జరుగుతోందని అన్నారు. కొత్త చట్టం లో రైతుల కోణంలో ఎటువంటి నిబంధనలు ఉంటే బాగుండాలో సూచనలు అందించాలని అన్నారు. విత్తనాల ప్రకటనలపై రెగ్యులేషన్ ఉండాలని, విత్తన ఉత్పత్తి రైతుల హక్కుల గురించి కూడా చట్టంలో పొందుపర్చాలని అన్నారు. నాణ్యత లోపాల వల్ల రైతుకు నష్టం కలిగితే పరిహారం పొందే విధానం ఉండాలని అన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతు వినియోగదారుడు అవుతారని నష్టపోతే, వినియోగదారుల ఫోరం వెళ్ళవచ్చని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందని తెలిపారు. రైతుకు కలిగిన మానసిక శోభకు కూడా పరిహారం కోరవచ్చని అన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ బీన, ఖమ్మం జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లావ్యవసాయ అధికారి వి. బాబు రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్‌కు ఘన నివాళి






- మదన్ లాల్ ఆశయ సాధనకు పాటు పడదామని ప్రతిజ్ఞ

**ఖమ్మం, జూన్ 14(నినాదం న్యూస్):** తన చివరి శ్వాస వరకు గిరిజనుల హక్కుల కోసం... గిరిజనుల సంక్షేమం కోసం... వైరా నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం పరితపించిన మహా నేత, బంజారా ముద్దుబిడ్డ, వైరా మాజీ ఎమ్మెల్యే భానోత్ మదన్ లాల్ అకాల మరణం గిరిజన ఉద్యమాలకు, సమకాలిన రాజకీయాలకు తీరనిలోటని బిఆర్ఎస్ జిల్లా నాయకులు, ఎస్ బీ ఐ టీ విద్యా సంస్థల అధినేత ఆర్ జె సి కృష్ణ, మదన్ లాల్ సోదరుడు భానోత్ సుందర్ లాల్, డీ సి సి బి మాజీ చైర్మన్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కూరాకుల నాగభూషణం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు, మాల మహానాడు రాష్ట్ర నాయకులు గుంతేటి వీరభద్రం, మహిళా న్యాయవాది షేక్ నజీమా, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి వీరన్న నాయక్ అన్నారు. శనివారం ఖమ్మం లోని జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు భానోత్ బద్రు నాయక్ అధ్యక్షతన మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ సంస్మరణ సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లాకు చెందిన వివిధ సామాజిక సంఘాల ప్రముఖులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, బహుజన సంఘాల నాయకులు, న్యాయవాదులు, జర్నలిస్టులు, మహిళా సంఘాలు సహా, కవులు, రచయితలు, గాయకులు, పలువురు ప్రముఖులు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వైరా నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యేగా ఉన్న సందర్భంగానూ, తాను ఎమ్మెల్యేగా లేకపోయినా ప్రజల అభివృద్ధి కోసం భానోత్ మదన్ లాల్ అలుపెరగని కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. ప్రధానంగా సాధారణ పేద కుటుంబం నుంచి వచ్చిన మదన్ లాల్ ఆత్మవిశ్వాసంతో, అంచలంచలుగా ఎదిగి సమాజంలో ఎమ్మెల్యే స్థాయికి ఎదిగి తన జాతి కోసం తన జాతి సంక్షేమం కోసం శాసనసభలోను శాసనసభ బయట విశేషంగా కృషి చేశారని అన్నారు. ఆయన అకాల మరణం గిరిజన ఉద్యమాలకు, దళిత, బహుజన సామాజిక వర్గాల ఐక్య పోరాటాలకు, ఆయా శ్రేణులకు తీరని లోటని వారన్నారు. రఘునాథపాలెం మండలం ఈర్లపూడి అనే చిన్న గ్రామం నుంచి తొలిత ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎదిగారని అన్నారు. ప్రజల కోసం చేసిన ఉద్యమాల ఫలితంగా తాను కేసులపాలై సబ్ ఇన్స్పెక్టర్ ఉద్యోగాన్ని సైతం రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకును సాధించి కూడా ప్రజల కోసం పదవిని త్యాగం చేయాల్సి వచ్చింది అని గుర్తు చేశారు. తను ప్రాతినిధ్యం వహిస్తున్న వైరా నియోజకవర్గంలో పాటు తను పుట్టి పెరిగిన రఘునాథపాలెం మండలాన్ని సైతం అన్ని విధాలుగా సమగ్ర అభివృద్ధి చేసిన ఘనత బానోత్ మదన్ లాల్ దే అని అన్నారు. ఖమ్మం నగరం నడిబొడ్డున బంజారా భవన్ నిర్మాణానికి స్థల సేకరణ లోను, భవన నిర్మాణాన్ని చేపట్టడంలోనూ మదన్ లాల్ ఎంతో కృషి చేశారని పలువురు గుర్తు చేసుకున్నారు. ఆయన ఆశయాలను ఆయన ఆలోచనలను ప్రజలలోకి తీసుకెళ్లి ఆయన గురించి చైతన్యం కలిగించడంతోపాటు ఆయన కలలుగన్న గిరిజన సంక్షేమం కోసం కృషి చేయడమే మనందరం ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. ఆయన తనయుడు మృగేందర్ లాల్ ఐఏఎస్ ఆఫీసర్ కావాలని ఎన్నో కలలుగని నిజం చేసుకున్నారని గుర్తు చేశారు. ఆనందంగా కుటుంబంతో గడపాల్సిన సమయంలో ఆయన తిరిగిరాని లోకాలకు వెళ్లడం ఆయన కుటుంబానికి తీరని నష్టమని అయినా ఆయన కుటుంబానికి మనందరం అండగా నిలుస్తామని ఒకరికొకరు హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మృతి చెందిన మృతులకు మదన్ లాల్ మృతికి సూచనగా రెండు నిమిషాలు మౌనం పాటించిన అనంతరం మదన్ లాల్ చిత్రపటానికి నివాళులర్పించి ఆయన సంస్మరణ సభను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వీరన్న నాయక్, శోభన్ నాయక్, లక్ష్మణ్ నాయక్, బీ పీ నాయక్, ఉపేంద్ర బాయి, శంకర్ నాయక్, భీముడు నాయక్, మంగ్యా నాయక్, శ్రీనివాస్ నాయక్, నెహ్రూ నాయక్, సుశీల భాయి, జ్యోతిబాయి, త్రివేణి భాయి, బహుజన ఉద్యమకారులు షేక్ నజీమా, పి రాంబాబు, నరేంద్ర, కాపు ఆదినారాయణ, లింగబోయిన లక్ష్మణ్, తిరుపతి యాదవ్, లలిత నాయక్, రవి నాయక్, గుండెపోగు అఖిల్, రావుల వెంకటేశ్వర్లు, గొట్టిముక్కల శ్రీనివాస్, సంజీవరావు, నాగేశ్వరరావు, వీరనారిమణుల ఆశయ సాధన సమితి కమిటీ నాయకురాలు స్పందన, సరోజినీ, లక్ష్మి, ఝాన్సీ, చందు, ప్రమీల, సుభద్ర, నాగేంద్ర, కవిత, లత, కోమలి తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

- జాతీయ లోక్ అదాలత్‌లో పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్



**ఖమ్మం, జూన్14(నినాదం న్యూస్):** లోక్ అదాలత్‌లో కేసును ఇరు పక్షాలు రాజీ చేసుకుంటే శాశ్వత పరిష్కారం లభిస్తుందని, అంతిమ తీర్పుపై ఎటువంటి అప్పీల్‌కు అవకాశం వుండదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజగోపాల్ తెలిపారు. శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయ ఆవరణలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి. చంద్రశేఖర్ రావు అధ్యక్షతన నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో అదనపు జిల్లా సెషన్స్ జడ్జ్ కె. ఉమాదేవి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి. వెంకటేశ్వర్ రావులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. రాజగోపాల్ మాట్లాడుతూలి లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకొని సివిల్, రాజీపడదగ్గ క్రిమినల్ కేసులు రాజీ చేసుకోవాలని, ఎటువంటి రుసుము, సమయం వెచ్చించాల్సిన అవసరం లేదని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా పెండింగ్ కేసులు సత్వర పరిష్కారమే కాకుండా ప్రీ లిటిగేషన్ (భార్య భర్తల కేసులు, డబ్బు సంబంధించిన కేసులు, సివిల్ తగాదాలు) కూడా పరిష్కారం అవుతాయని అన్నారు. చెక్ బౌన్స్ కేసులు చర్చల ద్వారా లోక్ అదాలత్ లో పరిష్కారం చేసుకోవచ్చని అన్నారు. లోక్ అదాలత్ లో కక్షిదారులు, భీమా కంపెనీలు కూర్చొని మాట్లాడుకుంటే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. న్యాయవాదులు వ్యవస్థలో ఒక భాగమని, వారి సహకారంతో కక్షిదారులకు మంచి తీర్పు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. లోక్ అదాలత్ ను కక్షిదారులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి. వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ న్యాయవాద సేవలను ప్రతి ఒక్కరు గుర్తించాలని అన్నారు. అనంతరం పాత్రికేయులతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కోర్టు పరిధి లోనే కాకుండా సత్తుపల్లి, మధిర కోర్టులలో కూడా జాతీయ న్యాయ సేవాధికారి సంస్థ సూచనలు, సలహా మేరకు జాతీయ లోక్ అదాలత్ జరుపుకుంటున్నామని అన్నారు. సివిల్ కేసుల పరిష్కారానికి వీటిని వినియోగించుకోవచ్చని అన్నారు. మనకు సమయం ఆదా అవుతుందని అన్నారు. రాజీ చేసుకోవాల్సిన క్రిమినల్ కేసులు, చెక్కు బౌన్స్ కేసులకు కూడా సెటిల్ చేయడం జరుగుతుందని అన్నారు. లోక్ అదాలత్ వల్ల ప్రజలలో మంచి వాతావరణం ఏర్పడుతుందని, వివాదాలు తగ్గిపోతాయని అన్నారు. ప్రశాంత వాతావరణం ఉంటే అభివృద్ధి వేగవంతం అవుతుందని, రాజీ మార్గమే రాజ మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు కర్రి ఉమాదేవి, దేవినేని రామప్రసాదరావు, వి. శీనయ్య, యం.అర్చన కుమారి, యం. కల్పన, టి.మురళి మోహన్, కే.వి. చంద్ర శేఖర్ రావు, కాసరగడ్డ దీప, బెక్కమ్ రజని, ఏపూరి బిందు ప్రియ, వి.మాధవి, బి. నాగ లక్ష్మి, బార్ అసోసియేషన్ గద్దల దిలిప్ కుమార్, కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు, ఇన్సూరెన్స్ కంపెని న్యాయవాదులు బండారుపల్లి గంగాధర్, పి. సంధ్య రాణి, కొత్తపల్లి రామారావు, స్వర్ణ రాంబాబు, మందడపు శీనివాసరావు, న్యాయ శాఖ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు గౌడ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు

- గోపా జిల్లా శాఖ తరపున అందజేత

**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 14 (నినాదం న్యూస్) :** పదవ తరగతి, ఇంటర్ పరీక్షలలో ఉత్తమ మార్కులు సాధించిన గౌడ విద్యార్థులకు గోపా జిల్లా శాఖ తరపున ప్రతిభ పురస్కారాలు అందజేయనున్నట్లు జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 15న నిజామాబాద్ లోని అంబేడ్కర్ భవన్ లో ఉదయం 11 గంటలకు పదోతరగతి లో 500 మార్కుల పై బడిన వారికి, ఇంటర్ లో 900 మార్కుల పైన సాధించిన విద్యార్థులు తమ పేర్లను ఈ క్రింది వారికి ప్రత్యక్షంగా లేదా వాట్సాప్ ద్వారా విద్యార్థుల మార్కుల మెమో, ఆధార్ కార్డ్, జిరాక్స్ కాపీ లను అందజేయలన్నారు.నిజామాబాద్ లో ఎం. వెంకటేశ్వర్ గౌడ్ (9440768910)కి, రవీందర్ గౌడ్ (9866413250) కి, టి. సోమలింగం గౌడ్ (9440502363) కి, హెచ్. లక్ష్మణ్ గౌడ్ (8341631163)కి ఆర్మూర్ లో లింభా గౌడ్ టీచర్ (9491313699), రాజేశ్వర్ గౌడ్ (9912469820)కి వాళ్ల పేర్లు జిరాక్స్ కాపీ లను అందించాలన్నారు. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గోపా రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న, ప్రదాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మారయ్య గౌడ్, చక్రవర్తి గౌడ్ లు హాజరువుతారన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి

- రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 14 (నినాదం న్యూస్) :** ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణ దాతలుగా నిలవాలని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. శనివారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అంతర్జాతీయ రక్తదాన దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. నిజామాబాద్ రూరల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తుంపల్లి మహేందర్ , ఉమ్మాజీ నరేష్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరానికి అనుహ్య స్పందన ఏర్పడింది. ఈ రక్తదాన శిబిరాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే డా.భూపతి రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేయడం ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిండు ప్రాణాలను రక్షించడం లాంటిదేనని ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని నిజామాబాద్ రూరల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుంపల్లి మహేందర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు. కేవలం స్వార్థ ప్రయోజనాలు రాజకీయ ప్రయోజనాలు కోసమే కాకుండా ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం ఎంతో గొప్ప విషయం అన్నారు. కార్యక్రమాన్ని చూస్తుంటే రూరల్ కాంగ్రెస్ యువజన నాయకులు పార్టీ కోసమే కాకుండా మానవత్వంతో ఆలోచించి రక్తదానం చేయడానికి ముందుకు రావడం సంతోషకరమని ఆయన వారి సేవలను ప్రశంసించారు. వారికి ఎప్పుడూ ఆ భగవంతుడి కృప, ఆశీస్సులు ఉంటాయని ఆయన అన్నారు. అదేవిధంగా పార్టీ కోసం రూరల్ నియోజకవర్గంలో విస్తృతంగా తిరుగుతూనే ఇలాంటి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడాన్ని తాను స్వాగతిస్తున్నట్లు భూపతి రెడ్డి వెల్లడించారు.. అంతర్జాతీయ రక్త దినోత్సవ సందర్భంగా 30 మందికి పైగా స్వచ్ఛందంగా రక్తదానం ఇవ్వడం అభినందనీయమన్నారు. పార్టీని విస్తృతంగా బలపరుస్తూనే యువజన కాంగ్రెస్ నాయకులు ఇలాంటి మానవతా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే నిజామాబాద్ రూరల్ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూంపల్లి మహేందర్, ఉమ్మజీ నరేష్ లు సంయుక్తంగా మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని రక్తదానం చేసి ఆదుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. చాలామంది యువత వివిధ ప్రమాదాల్లో పడినప్పుడు రక్తస్రావం ఎక్కువగా అవుతుందని, అటువంటివారు ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు రక్తదానం చేయడం వల్ల ఒక మనిషిని బ్రతికించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని, పార్టీ కార్యకర్తలకు యువజన నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రూరల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఆకాశ్ రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ వినోద్ , బైండ్ల ప్రశాంత్,వంశీ, వెంకటేష్, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల్లో ఎలక్ట్రానిక్ యంత్రాలను అప్డేట్ చేయాలి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అంజాద్ పాషా



.ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ దుకాణాల ద్వారా మూడు నెలల బియ్యం అందిస్తున్న క్రమంలో షాపుల్లోని ఎలక్ట్రానిక్ యంత్రాలను అప్డేట్ చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అంజాద్ పాషా డిమాండ్ చేశారు. ఒకేసారి మూడు నెలల బియ్యం ఇవ్వడం మూలంగా వినియోగదారులు గంటల తరబడి రేషన్ దుకాణాల వద్ద వేచి ఉండాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం చౌక ధరల బియ్యాన్ని వినియోగదారులు ప్రజలు ఒకేసారి వేలిముద్ర వేస్తే మూడు నెలల రేషన్ బియ్యం వచ్చే విధంగా ఎలక్ట్రానిక్ యంత్రాన్ని అప్డేట్ చేయాలని సివిల్ సప్లై అధికారులను ప్రభుత్వాన్నిఆయన కోరారు. అన్ని రేషన్ దుకాణాల ముందు ప్రజలు ఉదయం నుండి సాయంత్రం వరకు వేచి చూస్తూ నానా ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకొని వెంటనే ఎలక్ట్రానిక్ యంత్రాలను ఒకేసారి వేలిముద్ర వేస్తే మూడు నెలల బియ్యం వచ్చే విధంగా అప్డేట్ చేయాలన్నారు. ఇప్పటికే సబ్సిడీల పేరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చక్కర కిరోసిన్ తదితర నిత్యవసరాల సరుకులను ఎత్తివేసి ప్రజలను మోసం చేసిందన్నారు. కేరళ ప్రభుత్వం మాదిరిగా రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులు ప్రతినెల అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ముత్యాల రాజు బోడ రమేష్ సీనియర్ నాయకులు ఇంజన్ కొమురయ్య. నరేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

### నర్సంపేట శాసనసభ్యులు దొంతి



.నర్సంపేట, జూన్ 14(నినాదం న్యూస్): పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు.నెక్కొండ మండల కేంద్రంలో పండుగ వాతావరణం కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మాదవరెడ్డి శనివారం భూమి పూజ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ అర్హులందరికీ తప్పకుండా ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, రామాలయ్య కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,ఆంజనేయస్వామి దేవాలయ చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయి కృష్ణ, కుసుమ చెన్నకేశవులు,కొల్లి వెంకట సుబ్బారెడ్డి, మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్,మార్కెట్ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి,బొమ్మెర బోయిన రమేష్, ఎండి ఖలీల్,దొడ్డ విజయ్, గుంటుపల్లి ప్రభాకర్ రావు,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రామారావు శిరీష,రాము గంధం సుజాత రాజు,చల్ల పాపిరెడ్డి, షేక్ షబ్బీర్, ఎండి అన్వర్,ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడియాతిరుమల్, మండల కాంగ్రెస్ నాయకులు ఆవుల శ్రీనివాస్,ఈదునూరి దిలీపు, సంగని వెంకన్న,ఈ ప్రభాకర్ ,వనం ఏకాంతం,తాళ్లపల్లి భాస్కర్, కొత్తకొండ గణేష్,బండి శ్రీనివాస్, వడ్డే సూర్యనారాయణ,వడ్డే సంతోశ్, రావుల నరసింహారెడ్డి,కొంగర దినేష్, కక్కర్ల ఐలయ్య, దుర్గాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్య శిక్షణలు మహిళలకు ఉపాధి మార్గాలు



.నర్సంపేట, జూన్ 14(నినాదం) : నైపుణ్య శిక్షణలు మహిళలకు ఉపాధి మార్గాలని నర్సంపేట పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ అరుణ్ అన్నారు. శుక్రవారం ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ వరంగల్ వారి సహకారంతో ప్రతిభా స్వచ్ఛంద సంస్థ నర్సంపేట వారి ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత మగ్గం శిక్షణ, టైలరింగ్ శిక్షణ కార్యక్రమం, ముగింపు సమావేశం సంస్థ సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ అరుణ్ మాట్లాడుతూ సమాజంలో పేదరికం నిర్మూలించడానికి ముఖ్యంగా గృహింస, బాల్య వివాహాలు,బాలల అక్రమ రవాణా నిర్మూలించడానికి,వారికి ఉపాధి మార్గాలు అనేవి చాలా ముఖ్యమన్నారు. ఉపాధి మార్గాలను ఎంచుకునే రీతిగా శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా మంచిదన్నారు. మహిళలందరూ ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,కుటుంబ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అంతేకాకుండా ఏదైనా సమస్య ఎదురైతే తప్పనిసరిగా పోలీస్ సేవలు,ఇటువంటి స్వచ్ఛంద సంస్థల సేవలను సద్వినియోగం చేసుకోవాలని అరుణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ బీ ఐ మేనేజర్ రమేష్ కోరే, సిస్టర్ సహాయ సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బత్తుల కరుణ, ఎర్ర శ్రీకాంత్,ఫైనాన్స్ మేనేజర్ అజయ్ కుమార,సంస్థ యూత్ అంబాసిడర్స్ దోమ మధుమతి, భోగోచి దేవిక బొడ్డు అమర్నాథ్, ప్రతిభ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు గిరిగాని సుదర్శన్ గౌడ్,స్వయంకృషి సేవా సంస్థ కార్యదర్శి బెజ్జంకి ప్రభాకర్,ట్రేట్కనర్లు శ్వేతా సంధ్య తో పాటు సుమారు వందమంది మహిళలు పాల్గొనడం జరిగింది.

## మోంటిసోరి హైస్కూల్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి



.నర్సంపేట, జూన్ 14(నినాదం న్యూస్): నెక్కొండ పట్టణం రామాలయ వీధిలో తాటిపత్రి అంజన్ రెడ్డి టీ.మధుకర్ రెడ్డి,ఆనంద్ రావులు నూతనంగా ఏర్పాటు చేసిన మోంటి సోరి హైస్కూల్ నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి వెంకట సుబ్బా రెడ్డి,ఇదునూరి సాయికృష్ణ,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పోలిశెట్టి బాను,నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, ఓబీసీ మండలఅధ్యక్షులు మాదటి శ్రీనివాస్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు తాటిపత్రి నాగేంద్రమ్మ,మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రామరపు శిరీష రాముఱ,నెక్కొండ మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్ మహ్మద్,అన్వర్,అమీన్పేట మాజీ సర్పంచ్ గరికపాటి హనుమంతరావు రెడ్లవాడ మాజీ ఉపసర్పంచ్ బర్ల వీరభద్రం ,చల్లా పాపిరెడ్డి ,మాజీ వార్డ్ మెంబర్ ఇదునూరి దిలీప్ ,రామాలయం డైరెక్టర్ కొత్త కొండ గణేష్ పత్తిపాక గ్రామ పార్టీ అధ్యక్షులు ఉసిల్ల పాటి రాజు, వనం యాకంతం, మహమ్మద్ ఆఫ్జల్ మహమ్మద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## అడ్వకేట్ రామారావు మృతి చాలా బాధాకరం



.చింతపల్లి, జూన్ 14( నినాదం న్యూస్ ) దేవరకొండ పట్టణానికి చెందిన సీనియర్ అడ్వకేట్ వివి రామారావు మృతి చాలా బాధాకరమని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. హైదరాబాద్ లోని రామారావు స్వగృహానికి వెళ్లి శనివారం ఆయన నివాళులర్పించారు. రామారావు కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయనతోపాటు సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, దేవరకొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ వడ్త్యా దేవేందర్ నాయక్,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సిరందాస్ కృష్ణయ్య,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నల్ల సుధాకర్ రెడ్డి, తదితరులు నివాళులర్పించారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



:మల్హర్, జూన్ 14(నినాదం న్యూస్) : మల్హర్ మండలం లో మల్లారం బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు గిరినేని రాజు తండ్రి గిరినేని సమ్మరావు మరియు గడ్డం సదానందం కిషన్ రావు పల్లి లో ఇటీవల మృతి చెందిన బొంతల మోక్ష శ్రీ దండిగా రాజ కొమురయ్యా ఎడ్లపల్లి తోట ఎల్లమ్మ రుద్రారం గ్రామంలో మరవేనా ఓదెలు బడితల లింగమ్మ పగడాల రాజమల్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది, కావున మాజీ శాసన సభ్యులు మంథని మట్టిబిడ్డ పుట్ట మధుకర్, వారిని కలిసి పరామర్శించారు. వారితో మాట్లాడటం జరిగింది. ఆధైర్య పడద్దు పార్టీ అండగా ఉంటుందని చెప్పడం జరిగింది .ఇందులో మాజీ జడ్పిటిసి గోనె శ్రీనివాస రావు, మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, యూత్ అధ్యక్షుడు జాగరి హరీష్ అజ్మీరా బాలనాయక్ మాజీ సర్పంచ్ పగడాల నారాయణ నాగేశ్వర్ రావు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు అవిరినేని పురుషోత్తం రావు , సీనియర్ నాయకులు వారణాసి హరిప్రసాద్, రమేష్ రావు, బొంతల సంతోష్, బాపు రావు , నారా రమేష్, పంతకాని వెంకటేష్, రాజు, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ అక్కినవేని సుమన్, మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్, సీనియర్ నాయకులు ఇనుముల సతీష్, జక్కుల లక్ష్మణ్, బండరాజు, రౌతు భీమయ్య,ప్రశాంత్, మహేష్ ,తోట రమేష్ ,నార సమ్మయ్య, అడ్వల రాజు, రాజ సమయ్య ,రాహుల్, మరియు తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తదాన శిభిరానికి విశేష స్పందన



.జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్): ప్రపంచ రక్త దాన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐటి మాస్టర్ యజమాన్యం, తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటి ఆద్వర్యంలో ఐటి మాస్టర్ క్యాంపస్ లో శనివారం ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని ఐటి మాస్టర్ శంకర్ , జర్నలిస్ట్ క్యాతం సతీష్ కుమార్, శ్యామ్ లు తెలిపారు. 2008 వ సంవత్సరం నుండి ప్రతీ సంవత్సరం ఐటి మాస్టర్ యజమాన్యం రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేస్తూ, ఎంజీఎంలో చికిత్స పోందుతున్న నిరుపేదలకు ప్రజలకు చికిత్స నిమిత్తం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుందన్నారు. ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వామ్యులం కావడం అదృష్టంగా బావిస్తున్నట్లు చెప్పారు. ఈ శిభిరంలో అన్ని మండలాల నుండి జర్నలిస్టులతో పాటు ప్రజాసంఘాలు, స్టూడెంట్స్, సింగరేణి కార్మికులు,ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా 280 యూనిట్ల సేకరించడం జరిగిందని, వీటిని ఎంజీఎంలో చికిత్స పోందుతున్న పేద ప్రజల కోసం పంపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులతో జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను అందజేసిన డిప్యూటీ స్పీకర్



.డోర్నకల్/మరిపెడ జూన్ 14(నినాదం న్యూస్): మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని 9వ వార్డులో మాజీ వార్డ్ కౌన్సిలర్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పేదలకు డిప్యూటీ స్పీకర్ జాటోత్ రామచంద్రు నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన భూమి పూజ కార్యక్రమం అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను అందజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మరిపెడ మున్సిపాలిటీ కేంద్రాన్ని సుందరంగా తీర్చిదిద్దడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. 100 కోట్ల రూపాయలతో ప్రధాన రహదారులను ఏర్పాటు చేసుకోవడానికి మరికొద్ది రోజుల్లో టెండర్లను పిలవడం జరుగుతుం దన్నారు. అంతర్గత రోడ్లను అన్ని విధాలుగా అభివృద్ధి పరచుకోవడానికి నిధులను సమకూర్చుకోవడం జరుగుతుందన్నారు. దశలవారీగా అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని,ఎవరు అధైర్యపడ వద్దని అందరికీ నీళ్లను మంజూరు చేయడం జరుగుతుందన్నారు..ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజల మన్నలను పొందుతుందన్నారు. ఉద్యోగ అవకాశాలను కల్పించడంతోపాటుగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తుందన్నారు. డోర్నకల్ నియోజకవర్గానికి మరో 1000 ఇండ్లకు ప్రతిపాదన పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రఘువీర్ రెడ్డి,టౌన్ అధ్యక్షులు తాజుద్దీన్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి నాయక్,మహబూబాద్ మార్కెట్ చైర్మన్ సుధాకర్ నాయక్,కాంగ్రెస్ నాయకులు కాలం రవీందర్ రెడ్డి,కాంగ్రెస్ యువ నాయకులు అభినవ్ రెడ్డి,మాజీ సర్పంచ్ రాంలాల్ నాయక్,కాంగ్రెస్ నాయకులు కారంపూరి ఉపేందర్,రమేష్ నాయక్, అలవాల ఉపేందర్,దశరథం,రామ సహాయం నరేష్ రెడ్డి,గంధసిరి వెంకన్న, సురేష్ నాయక్,కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ



.డోర్నకల్/మరిపెడ జూన్ 14(నినాదం న్యూస్): నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ చేయడం ఒక బృహత్కరమైన కార్యక్రమమని డిప్యూటీ స్పీకర్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని వెంకట్యా తండా గ్రామపంచాయతీలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి నాయక్ ఆధ్వర్యంలో డిప్యూటీ స్పీకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను అందజేసి ఇళ్లకు శంకుస్థాపన చేశారు. లక్ష్మతండ గ్రామపంచాయతీలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని,ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని,అర్హులైన నిరుపేదలకు దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తామని ఎవరు కూడా అధైర్యపడవద్దని అందరికీ ఇండ్లను ఇస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, డ్వాక్రా సంఘం మహిళలకు వడ్డీ లేని రుణం అందజేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందజేస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా తీర్చడం జరుగుతుందన్నారు..డోర్నకల్ నియోజకవర్గ ప్రజలు రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి కు ఎల్లప్పుడూ రుణపడి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రఘువీర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి రవి నాయక్,వీరభద్రం,కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ కర్ణ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు బానోత్ అనిల్ నాయక్,కాంగ్రెస్ నాయకులు సిరాజ్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు,అధికారులు, లబ్ధిదారులు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న మిత్రుడికి రూ.1,45,000 ఆర్థిక సహాయం



.కోదాడ(రూరల్),జూన్ 14 (నినాదం న్యూస్): కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ మాధవరపు బ్రహ్మం గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక స్థోమత లేకపోవడంతో తోటి ఎల్ఐసి ఏజెంట్లు, సంస్థ ఉద్యోగులు, సిబ్బంది అంతా కలిసి 1,45,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు. శనివారం కాపుగల్లు గ్రామంలోని బ్రహ్మం నివాసానికి లియాఫీ సంఘం అధ్యక్షులు కంజుల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సేకరించిన సొమ్మును అతనికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వట్టికూటి మల్లేష్, కోశాధికారి సొందుమియా, బ్రాంచ్ మేనేజర్ రమేష్ రెడ్డి, ఏబీఎమ్ రాము, కన్నయ్య, సైదా, ఏడుకొండలు, సుబ్రహ్మణ్యం, రామారావు, వీరారెడ్డి, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కృషి



### -మాజీ ఎంపీ సీతారాం నాయక్

.కోదాడ(అనంతగిరి),జూన్ 14(నినాదం న్యూస్):అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మహబూబ్ నగర్ మాజీ ఎంపీ సీతారాం నాయక్ పేర్కొన్నారు. ప్రధాని మోడీ నాయకత్వంలో వికాసిత్ భారత్ 2047 కలను సహకారం చేసేలా అన్ని రంగాల్లో దేశాన్ని ఆత్మ నిర్భార్ భారత్ దిశగా శరవేగంగా అడుగులు వేసేం దుకు కార్మికుల భాగస్వామ్యం అవసరమన్నారు .శనివారం అనంతగిరి మండలం కొత్త గోల్ తండా గ్రామంలో గిరిజన మోర్చా నియోజకవర్గ ఇన్చార్జి బానోతు అనుష ఆధ్వర్యంలో నిర్వహించిన భారతీ య జనతా పార్టీ మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఎస్టి మోర్చా రచ్చబండ సమావేశాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారా కార్మికుల ఆర్థిక స్వావలం బన దిశగా అడుగులేసేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు. జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి, కన్వీనర్ అక్కి రాజు యశ్వంత్, కన్వీనర్ కనగాల నారాయణ, అనంతగిరి మండల అధ్యక్షులు చింతకుంట్ల సతీష్,బొల్లి శెట్టి కృష్ణయ్య, ఏలేటి వెంకటేశ్వర్ రెడ్డి, పగిడి రామారావు, ఎడ్లపల్లి రామారావు, సిద్దయ్య, వరయ్య, జిల్లా జనార్ధన్, పురుషోత్తం, కోదాడ రూ రల్ మండల అధ్యక్షుడు గాదరి పుల్లారావు, చిలుకూ రు మండల అధ్యక్షుడు మహేష్, వీరబాబు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు ఇవ్వడం అన్యాయం

.చింతపల్లి, జూన్ 14( నినాదం న్యూస్) బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఏసీబీ నోటీసులు ఇవ్వడాన్ని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తీవ్రంగా ఖండించారు. దేవరకొండలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు కు ఏసీబీ మరోసారి నోటీసులు ఇవ్వడాన్ని తప్పు బట్టారు. ఏసీబీ అధికారులు గతంలో ఒకసారి కేటీఆర్ ను సుదీర్ఘంగా విచారించి ఏమీ తేల్చలేకపోయిన సందర్భాన్ని ఆయన గుర్తు చేశారు. ఫార్ములా-ఈ రేస్ సజావుగా సాగిందని, అందులో ఎలాంటి అక్రమాలు జరుగకున్నా, ఎటువంటి అవినీతి చోటుచేసుకోకున్నా కేటీఆర్ ను విచారించడం చట్ట వ్యతిరేక చర్యగా ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక హామీలను అమలుచేయలేక ప్రజల దృష్టి మళ్లించేందుకు ఇటువంటి కుయుక్తులు పన్నుతున్నదని ఆయన వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో ఫార్ములా-ఈ రేస్ నిర్వహించడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో నగరానికి ప్రత్యేక పేరు ప్రఖ్యాతులు లభించాయని, దాంతో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు రావడానికి దోహదపడిందని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నించే వారిపై అధికార పక్షం అక్రమ కేసులు బనాయిస్తుందన్నారు.

## రక్తదానంతో ప్రాణాలు కాపాడుదాం



.కోదాడ, జూన్ 14 (నినాదం న్యూస్): ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకునేందుకు రక్త దాతలు ముందుకు వచ్చి ప్రాణదాతలుగా నిలవాలని స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు నీల సత్యనారాయణ అన్నారు. శనివారం ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా కోదాడ పట్టణంలోని స్థానిక తిరుమల హాస్పిటల్ బ్లడ్ బ్యాంకులో రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్నవారు రక్తదానం చేయడంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడిన వారము అవుతామని యువతీ యువకులు రక్తదానం చేసేందుకు తప్పక ముందుకు రావాలన్నారు. అనంతరం ఆపదలో ఉన్నవారికి అత్యధిక సార్లు రక్తం అందించి ప్రాణదాతలుగా నిలిచిన షేక్ నజీర్, ఓరుగంటి కిట్టులను శాలువా, మెమెంటో, ప్రశంసా పత్రాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ భారతి ట్రస్ట్ అధ్యక్షులు నీల సత్యనారాయణ, పైడిమర్రి వెంకటనారాయణ, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారు గండ్ల రాజశేఖర్, ఉపాధ్యక్షులు కాటేపల్లి నరసింహారావు, పత్తి నరేందర్, వెంపటి వెంకటరమణ, రామ్మూర్తి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల డిగ్రీ కళాశాల గోడపత్రిక ఆవిష్కరణ

.నల్లగొండ ప్రతినిధి జూన్ 14 ( నినాదం న్యూస్): తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల, చర్లపల్లి, నల్లగొండ కళాశాల యందు 2025-26 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ ప్రవేశాలు ప్రారంభం కావడం జరిగింది. ఇందుకు సంబంధించిన గోడ ప్రతిని నల్లగొండ జిల్లా కలెక్టర్ గౌరవనీయులు శ్రీమతి ఇలా త్రిపాఠి గారు ఆవిష్క రించారు. అర్హులైన మహిళా విద్యార్థులు జూన్ 23 తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అందుబా టులో ఉన్న కోర్సులు - బీఎస్సీ ( బిజెడ్సి, ఎంజెడ్సి, ఎంపీసీ,ఎంపీసీఎస్, ఎంఎస్సీఎస్, ఏంఎంఎస్), బీకాం (బిఏ, సీఏ), బిఏ( హెచ్ఈపి). దరఖాస్తు చేసుకునే విద్యార్థులు పదవతరగతి, ఇంటర్మీడియట్ మార్కుల మెమో, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ,5 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో పాటుగా జనవరి 2025 తర్వాత పొందిన తాజా ఆదాయ ధ్రువీకరణ పత్రం దరఖాస్తులను జత చేసి నేరుగా జూన్23 లోపు అందజేయాలని తెలిపారు.

# భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**నాచారం, జూన్ 14 ( నినాదం న్యూస్ ) :** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని బ్రహ్మపురి కాలనీ, మీనా నగర్ కాలనీ లో 21 లక్షల రూపాయల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని పార్టీలకు అతీతంగా ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పి ఆర్ ప్రవీణ్, ఎండి ఉస్మాన్, కుంటి కృష్ణ, జెర్రిపోతుల విజయభాస్కర్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ పరిధిలోని ప్రతి దుకాణానికి
# లైసెన్సులు తప్పనిసరి

- జూనియర్ అసిస్టెంట్ విక్రమ్



**జవహర్ నగర్ జూన్ 14 (నినాదం న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ని ప్రతి దుకాణదారునికి ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ జూనియర్ అసిస్టెంట్ విక్రమ్ తెలిపారు. వంద రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లను శనివారం జూనియర్ అసిస్టెంట్ విక్రమ్, వార్డ్ ఆఫీసర్ ఉదయ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సందీప్ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా విక్రమ్ మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో ఉన్నటువంటి ప్రతి దుకాణదారునికి ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని ట్రేడ్ లైసెన్సు లేని వాళ్ళు కొత్తగా లైసెన్సులు తీసుకోవాలని లైసెన్సులు ఉన్నవాళ్లు రెన్యువల్ చేయించుకోవాలని సూచించారు. అనంతరం ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సందీప్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని ప్రతి డివిజన్లో జెట్టింగ్ మిషన్ ద్వారా మునిసిపల్ సిబ్బందిచే డ్రైనేజీని క్లీన్ చేశారు. వర్షాకాలం దృష్ట్యా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, శుభ్రత పరిశుభ్రత వలన అంటు రోగాలు ప్రబలకుండా తగు జాగ్రత్తలతో సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్త పడవచ్చు అని తెలిపారు. అనంతరం మున్సిపల్ సిబ్బందిచే ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వార్డ్ ఆఫీసర్ ఉదయ్ క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీలకు న్యూట్రిషన్ మెడికల్ కిట్ల పంపిణీ



**మహేశ్వరం, జూన్ 13 (నినాదం న్యూస్) :** ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజకవర్గంలో ప్రతి పేదవారు ఆరోగ్యంతో ఉండాలని ఒక గొప్ప సంకల్పంతో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ హెల్త్ క్యాంపు లు నిర్వహిస్తున్న ఉప్పల వెంకటేష్ మరియు డాక్టర్ అఖిల్, అనిల్ డాక్టర్లుగా ఎంతోమంది పేద, మధ్య తరగతి కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించే దిశగా ప్రతి గ్రామ గ్రామంలో గర్భంతో ఉన్న స్త్రీలు వారి పిల్లలతో ఆరోగ్యంగా ఉండాలని నిండైన మనసుతో మెడికల్ న్యూట్రిషన్ కిట్లను పంపిణీలి చేయడం జరుగుతుంది. తలకొండపల్లి మండలంలో చంద్రధన గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అన్న ఆదేశాల మేరకు గ్రామంలో ఉన్న గర్భిణీ స్త్రీలకు మెడికల్ న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేయడం జరిగింది. సొల్లు సుధాకర్ చంద్రధన గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్ నందిని గారు,తాజా మాజీ ఉప సర్పంచ్ సొల్లు సుధాకర్, మాజీ సర్పంచ్ బేగరీ రాములు, పార్టీ గ్రామ అధ్యక్షుడు ముక్తాల జంగయ్య గౌడ్,ఉపాధ్య క్షుడు నిధురం చెన్నయ్య యాదవ్,కటికెల శేఖర్ యాదవ్,మల్లేష్ యాదవ్,శ్యాంసుందర్ రెడ్డి, అశోక్ యాదవ్,వనం నర్సింహా,ఆవుల గణేష్,సొల్లు మల్లయ్య,ఆవుల బాల కిష్టయ్య, అజయ్ యాదవ్, నిధురం చెన్నయ్య,సౌడం జంగయ్య,వడ్డే గురవయ్య,ఆశా వర్కర్ లు,గర్భిణీ స్త్రీలు,ఇతరులు పాల్గొన్నారు.



# డివిజన్ అభివృద్ధికి అన్ని విధాల కృషి

- కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్

**అల్వాల్, జూన్ 14 (నినాదం న్యూస్) :** మచ్చ బొల్లారం డివి జన్ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తు న్నానని కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అన్నారు. శనివారం మచ్చ బొల్లారం డివిజ న్లోని హిందూ స్మశాన వాటికలో 25 లక్షల తో చేపట్ట బోయే అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేశారు. స్మశాన వాటికలో వచ్చే ప్రజలకు కూర్చోవడానికి సిమెంట్ బెడ్ లు. బాత్రూం లు. సీసీ రోడ్డు. వాటర్ ట్యాంక్. అస్తికలు పెట్టుకోవడానికి రూములు. మహిళలకు బాత్రూంలో కట్టించడానికి ఈ నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అశోక్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, విజయ్, రాము, దాసు, అడ్డు రెడ్డి, భీమ్, నాయకులు శ్రీశైలం యాదవ్, రమేష్, కొండల్ రెడ్డి, దేవేందర్, కనకయ్య, రాము, చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన బొంతు రామ్మోహన్



**కాప్రా, జూన్14 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శనివారం మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ కలిశారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ (టిపిసిసి) రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నియమి తులైన సందర్భంగా బొంతు రామ్మోహన్ సీఎం రేవంత్ రెడ్డి కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రేవంత్ రెడ్డిని శాలువాతో సత్కరించి మొక్కను బహుమతిగా అందజేశారు.






**నీట్ ఫలితాల్లో**
# ఆలిండియాలో శ్రీచైతన్య అగ్రస్థానం

- ఆలిండియా మొదటి ర్యాంకు శ్రీచైతన్య క్లాస్ రూమ్ ప్రోగ్రామ్ విద్యార్థిదే



**హైదరాబాద్, (నినాదం) :** నేడు విడుదలైన నీట్ 2025 ఫలితాల్లో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ సాధించి శ్రీచైతన్య తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. టాప్ ర్యాంకుల్లోనూ, టోటల్ ర్యాంకుల్లోనూ తిరుగులేని అగ్రస్థానంతో దూసుకెళ్ళింది. ఆలిండియా 1వ ర్యాంక్ KAVISH (GEN-EWS) APPL NO 2504111 47966), 5వ ర్యాంక్ DIVYA (SC) APPL NO 250410 401431, 6వ ర్యాంక్ MAHAMMED SAMEER (OBC) APPL NO 250410822821), 8వ ర్యాంక్ B DEERAJ KUMAR (ST) APPL NO 250410546302), 10వ ర్యాంక్ MANGARI VŸARUN (OBC-NCL) APPL NO 250410102078), ఆలిండియా టాప్ 10లోపు5 ర్యాంకులు శ్రీచైతన్య క్లాస్ రూమ్ ప్రోగ్రామ్ విద్యార్థులే. నీట్‌లో ఎప్పటికీ శ్రీచైతన్యదే అగ్రస్థానం అని మరోసారి నిరూపించింది. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక డైరెక్టర్ సుష్మ మాట్లాడుతూ... నాణ్యమైన శిక్షణను అందిస్తూ.. అనితరసాధ్యమైన ప్రోగ్రాములు, మైక్రోషెడ్యూల్స్, ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్స్, దేశంలోనే టాప్ ఫ్యాకల్టీ కారణంగానే ఇంతటి ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. నీట్ 2025 ప్రశ్నపత్రం కష్టంగా ఉన్నా కూడా సీటు సాధించే విద్యార్థుల సంఖ్య గతఏడాది కంటే 15 కంటే ఎక్కువ శాతం పెరగడం అనేది మా కోచింగ్ సామర్థ్యానికి నిదర్శనంగా ఫీల్ అవుతున్నాం. తెలుగు రాష్ట్రాల నుండి ఆలిండియా ఓపెన్ క్యాటగిరిలో 100 లోపు అత్యధిక ర్యాంకులు శ్రీచైతన్య విద్యార్థులే సాధించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇన్ఫినిటీ లెర్న్ టెక్నాలజీ సహాయంతో అందించిన అత్యుత్తమ శిక్షణ వల్ల మా లాంగ్ టర్మ్ విద్యార్థులు కూడా అత్యధిక సంఖ్యలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. నీట్ 2026కు సరికొత్త ఏఐ టెక్నాలజీతో నీట్ వైద్య లాంగ్ టర్మ్ శిక్షణ ఇస్తున్నట్లు, అందువల్లే నీట్ ప్రవేశాల కోసం దేశవ్యాప్తంగా విద్యార్థులు శ్రీచైతన్యనే కోరుకుంటున్నారని వివరించారు. ఇటీవల విడుదలైన ఐఐటీ అడ్వాన్స్‌లోనూ శ్రీచైతన్య విద్యార్థులు సత్తా చాటుకుంటారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులను , వారి తల్లిదండ్రులను, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందిని అభినందించారు.

## గుండె జబ్బుల చికిత్సపై..
# అంతర్జాతీయ కార్డియాలజీ సదస్సు



- సదస్సులో 500 మందికి పైగా పాల్గొన్న కార్డియాలజీ వైద్యనిపుణులు

**హైదరాబాద్, (నినాదం):** అధునాతనమైన వైద్య విధానాలను అందించడంలో ఎల్లప్పుడూ ముందంజలో వుండే యశోద హాస్పిటల్స్, క్లినికల్ కార్డియాలజీలో గుండె జబ్బుల చికిత్సలో వచ్చిన అధునాతన వైద్య విధానాలు, 'అడ్వాన్స్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ'పై రెండు రోజుల పాటు జరిగే అంతర్జాతీయ సదస్సు శనివారం ప్రారంభమైంది. లైవ్ వర్క్ షాప్ ను యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్. జి. ఎస్. రావు, ఇంటర్నేషనల్ కార్డియాలజిస్టులతో కలిసి యశోద హాస్పిటల్స్-హైటెక సిటీలో లాంఛనంగా ప్రారంభించారు.ఈ సదస్సు, లైవ్ వర్క్ షాప్‌లో సుమారు 500ం మందికి పైగా కార్డియాలజీ వైద్యులు పాల్గొన్నారు. యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్. జి.ఎస్. రావు, మాట్లాడుతూ... "మన దేశంలో కార్డియో-వాస్కులర్ వ్యాధులు రోజురోజుకు పెరుగుతున్నాయి ప్రపంచవ్యా ప్తంగా కార్డియోవాస్కులర్ డిసీజ్ అత్యధిక భారం ఉన్న దేశాల్లో భారతదేశం ఒకటి. దేశంలో జ%ు%ణ నుండి వార్షిక మరణాల సంఖ్య 2.26 మిలియన్ల (1990) నుండి 4.77 మిలియన్లకు (2020) పెరిగిందని అంచనా వేయబడిందన్నారు. దేశంలో కరోనరీ హార్ట్ డిసీజ్ ప్రాబల్యం రేట్లు గత కొన్ని దశాబ్దాలుగా అంచనా వేయబడ్డాయి మరియు గ్రామీణ జనాభాలో 1.6% నుండి 7.4% వరకు మరియు పట్టణ జనాభాలో 1% నుండి 13.2% వరకు పెరిగినట్లు గణాంకాలు చెప్తున్నాయి అని తెలిపారు. వైద్య నిపుణులచే బోధించబడే అత్యాధునిక ఇన్స్టిట్యూట్స్ లో ఒకటిగా ఉన్న యశోద హాస్పిటల్స్ ప్రపంచస్థాయి వైద్య విధానాలను అందించడంలో మరియు శిక్షణా కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తుంది అని, ఈ అంతర్జాతీయ కార్డియాలజీ సమావేశాన్ని ప్రారంభించిన యశోద హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్. జి.ఎస్. రావు తెలియజేసారు. యశోద హాస్పిటల్స్-హైటెక సిటీ, సీనియర్ కార్డియాలజిస్ట్ ,ఎలక్ట్రోఫిజియాలజిస్ట్ డాక్టర్. వి. రాజశేఖర్, మాట్లాడుతూ... యశోద హాస్పిటల్స్ ఈ రెండు రోజుల అంతర్జాతీయ సమావేశం 'అడ్వాన్స్డ్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజీలో భాగంగా ఇక్కడి కార్డియలజిస్ట్ లకు ఉన్నతస్థాయి శిక్షణ ఇచ్చేందుకుగాను యశోద హాస్పిటల్స్-హైటెక సిటీ లోని ఇంట్రవెన్షనల్ కార్డియలజీ విభాగం దీనిని ఏర్పాటుచేసింది. ఈ సదస్సులో జాతీయఅంతర్జాతీయ ప్రధాన కార్డియలజిస్ట్ లు కార్డియలజీ వైద్య రంగంలో అందుబాటులోకి వచ్చిన అత్యాధునిక వైద్య విజ్ఞానం ,చికిత్సా విధానాలను వారు వివరించారు. ముఖ్యంగా గుండె అడ్డంకులను తొలగించడానికి ఇంట్రా వాస్కులర్ ఇమేజింగ్ వంటి అత్యాధునిక సాంకేతికతలు లేజర్ సహాయంతో యాంజియోప్లాస్టీ యాంజియో ప్లాస్టీ సమయంలో ప్లేక సవరణ కోసం రోటాబ్లేషన్ ,ఆర్బిటల్ అథెరెక్టమీ వంటి సాధనాలను ఎలా ఉపయోగించాలో ఈ అంతర్జాతీయ సదస్సు ,లైవ్ వర్క్ షాప్ లో నిపుణులు వివరించారు. టీఏవీఆర్ విధానం ద్వారా గుండె కవాటాలను శస్త్రచికిత్స లేకుండా మార్చడంలో అందుబాటులోకి వచ్చిన పురోగతి మరియు ప్రత్యేక క్లిప్‌లతో మరమ్మత్తు లేదా మిట్రల్ వాల్వ్ వంటి అధునాతన గుండె చికిత్సా వైద్య విధానాలను నిపుణులైన జాతీయ మరియు అంతర్జాతీయ ప్రధాన కార్డియలజిస్ట్‌లు ఇక్కడ వివరించారన్నారు.




## కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని
# ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, జూన్ 14 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి 20వ డివిజన్ కాకతీయ నగర్ లో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గండిమైసమ్మ - బాచుపల్లి ప్రధాన రహదారిలో డాక్టర్ రెడ్డీస్ వద్ద సిగ్నల్ ఏర్పాటుచేయాలని, కాలనీలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా సీసీ రోడ్డు పనులు, పార్కులను అభివృద్ధి చేయాలని సూచించారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రోజు రోజుకు వెలుస్తున్న కొత్త కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు రూపొందించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పరుస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో కాకతీయ నగర్ కాలనీలో అన్ని రకాల మౌలిక వసతులను కల్పిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ ప్రశాంత్, మేనేజర్ పవన్, డీఈ వసంత, మేనేజర్ జై రాజ్, శానిటేషన్ ఇంచార్జ్ సుకృత రెడ్డి, విద్యుత్ ఏఈ శశిదర్, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు పైడి మాధవి, బాలాజీ నాయక్, పెద్దిరెడ్డి సుజాత, బొర్రా దేవి చందు ముదిరాజ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, నాయకులు సాంబ శివ రెడ్డి, స్వామి, వైయస్ , ప్రవీణ్, అనిల్, సతీష్ రెడ్డి, ప్రదీప్, బొబ్బ శ్రీనూ, బిక్షపతి, మేకల మధుసూదన్, దుసకంటి వెంకటేష్, విద్య సాగర్, జలగం చంద్రయ్య, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, కాకతీయ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు విజయ్, ఉపాధ్యక్షుకు రాజేంద్ర, ప్రధాన కార్యదర్శి వినోద్, కోశాధికారి దశరథ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మరకత శ్రీ లక్ష్మీ గణపతికి విశేష పూజలు



**అల్వాల్, జూన్ 14 (నినాదం న్యూస్) :** కానాజీ గూడ డైరీ ఫామ్ రోడ్లో వెలసిన మరకత శ్రీ లక్ష్మీ గణపతి సంకట హర చతుర్థి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు శనివారం పురస్కరించుకొని శని పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి నేపథ్యంలో ఇటీవల భూదాన సేకరణ లో భాగంగా గుడికి వెనుక భాగంలో ఉన్న 200 గజాల స్థలమును కొనబడి 70 లక్షలు రూపాయల అడ్వాన్సు ఇచ్చామని ఆలయ వ్యవస్థాపక కార్య నిర్వాహకులు డాక్టర్ మోత్కూరి సత్యనారాయణ శాస్త్రి తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో భూదాన లో పాల్గొని అభివృద్ధికి పాటుపడాలని భక్తులను వేడుకున్నారు. ఆ దేవుని కృప కటాక్షాలు మెండుగా ఉంటాయని సుఖశాంతులతో ఆయురారోగ్యాలు కలిగి ఉంటారని ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి తెలిపారు

# డ్రైనేజీ సమస్య పరిష్కరిస్తా కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్

**నాచారం, జూన్14 (నినాదం న్యూస్ ) :** డ్రైనేజీ సమస్య పరిష్కరిస్తా అని కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తెలిపారు. సాయి నగర్ కాలనీ వైజయంతి టాకీస్ వెనుక వీధిలో భూగర్భ డ్రైనేజీ సమస్యతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. 30 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన చిన్న సైజు డ్రైనేజీ పైపుల వల్ల నిత్యం డ్రైనేజీలు నిండి రోడ్లపై నడవలేని విధంగా ఉందని కాలనీవాసులు కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ను కలిసి నూతన భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. తొందర్లోనే నూతన డ్రైనేజీ నిర్మాణం చేపడతామని కార్పొరేటర్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, రూప రెడ్డి, జ్యోతి రెడ్డి, ఝాన్సీ, సుజాత, రాధా, స్వప్న, శ్వేత, శోభ, కిరణ్, వినోద్, లక్ష్మణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.



## వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



**జమ్మికుంట, జూన్ 14 (నినాదం న్యూస్) :** వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆదేశాల మేరకు శనివారం జమ్మికుంట వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో డాన్ టూ డాస్క్ పోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాసవి వనిత క్లబ్ జమ్మికుంట వారు దాతల సహకారంతో .గరుక స్తంభం రైతుకు సన్మానము. పెస్టీసైడ్ పంపిణీ.మోచే వారికి సన్మా నము గొడుగు నిత్యావసర సరుకులు పంపి ణీ.స్కూల్ పిల్లలకి నోట్ బుక్స్ ,పెన్స్, పెనిసిల్ పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైస్ ప్రెసి డెంట్. శ్రీమతి గెల్ల కృష్ణవేణి ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ అల్లెంకి లచ్చయ్య . రీజనల్ చైర్మ న్ అయిత రమాదేవి. నూక కృష్ణ రీజియన్ సెక్రటరీ జోనల్ చైర్మన్.సుద్దాల శ్రీనివాస్ .జిల్లా బాధ్యులు.గంప సురేందర్ .చార్టెడ్ ప్రెసిడెంట్ గర్రెపల్లి అరుణాదేవి మాజీ అధ్య క్షులు వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు స్వామి శెట్టి అఖిలాండం సెక్రటరీ.నూక సంధ్యారాణి ట్రెజరరీ.దోమకుంట్ల జ్యోతి పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లతో పేదల కళ్ళల్లో వెలుగులు

- దశాబ్దాల కల నెర వేర్చుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పూజలో పాల్గొన్న పొనగంటి మల్లయ్య



**జమ్మికుంట, జూన్ 14 (నినాదం న్యూస్) :** దశాబ్ద కాలంగా ఎంతోమంది నిరుపేదలు తమ సొంత ఇంటి నిర్మాణం కోసం ఎదురుచూస్తూ విసిగిపోయిన సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం తో పేదల కండ్లల్లో ఆనందం కనబడుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జమ్మికుంట పట్టణం మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు కు చెందిన బిట్ల రజిత కుమార్ దంపతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయగా ఆయన ముగ్గు పోసి ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలు ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలను పొందుతూ సంతోషంగా ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నో దరఖాస్తులు పెట్టుకొని నాయకుల చుట్టూ కార్యాల యాల చుట్టూ తిరిగిన వారికి న్యాయం జరగలేదని రేవం త్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన కొనసాగిస్తుందని సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తూ ముందుకు సాగుతున్నారని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందించా లని పార్టీలకు అతీతంగా ప్రతి కార్యకర్తకు న్యాయం జరగాలని అధికారులకు సూచించినట్లు మల్లయ్య తెలిపారు. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపిస్తే ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయి అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బిట్ల మోహన్ కళావతి యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీ మహమ్మద్ సజ్జు యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు రాచపల్లి సాగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాతకాల ప్రవీణ్ మైస సురేష్ దొడ్డే నవీన్ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై కంచె నాకు ఎలాంటి సంబంధం లేదు

- మాచనపల్లి మాజీ సర్పంచ్ భర్త బొజ్జం తిరుపతిరెడ్డి



**జమ్మికుంట, జూన్ 14 (నినాదం న్యూస్) :** మాచిన పల్లి గ్రామంలో ఎడ్లపల్లి కి వెళ్లేదారిలో కంచవేసి రాక పోక లకు ఇబ్బంది కలిగిస్తున్నానని కొంత మంది వ్యక్తులు నాపై తప్పుడు ఆరో పణలు చేస్తూ మీడి యాకు సమా చారం అందించాలని అందులో ఎలాంటి వాస్తవం లేదని మాచనపల్లి మాజీ సర్పంచ్ భర్త తిరుపతిరెడ్డి తెలి పారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, మాచనపల్లి గ్రామం నుండి ఎడ్లపల్లి కి వెళ్లే రహదారిని నేను కంచవేసి గ్రామస్తులకు ఇబ్బంది కలిగే విధంగా పనిచేశానని గ్రామానికి చెందిన రమేష్ యాదవ్ అనే వ్యక్తి తప్పుడు ప్రచారం చేసి తనపై నిందలు మోపుతు న్నాడని ఆ రహదారి గుండా వెళ్తేనే నా ఇల్లు వస్తుందని నా ఇంటికి నేను వెళ్లడానికి ఉన్నదారిని ఎలా మూసు కుంటానో తెలుపాలని ఆయన కోరారు. కావాలని గ్రామంలో ఇలాంటి తప్పుడు పనులకు అతడే శ్రీకారం చుడుతున్నాడని తనపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహిం చేది లేదని నా సమస్యల పరిష్కారం కోసం నేను అధికా రుల చుట్టూ తిరుగుతున్నానని ఆయన తెలిపారు. గ్రామ స్తుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మేము పనిచేస్తు న్నామని గ్రామ సంక్షేమం కోసమే పనులు చేస్తాం తప్ప ప్రజలకు ఇబ్బంది కలిగే పనులు ఎప్పుడు చేయమని ఆయన పేర్కొన్నారు.

## వికసిత్ భారత్ లక్ష్యానికి 11 ఏళ్ల మోదీ సర్కార్ పాలన




- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కళ్లెం వాసుదేవరెడ్డి

**మల్యాల, జూన్ 14( నినాదం న్యూస్):** వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా 11 ఏళ్ల మోడీ సర్కార్ పాలన అందించారని జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు కళ్యాణ్ వాసుదేవ రెడ్డి అన్నారు. శనివారం మల్యాల మండల బిజెపి అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో సంకల్ప సభ జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ వాగ్దానాలన్నీ కార్యాచరణగా మార్చి సంక్షేమం నుండి సంరక్షణ వరకు 11 ఏళ్ల కాలంలో ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్తో నాయకత్వం అంటే ఏమిటో దేశానికి, ప్రపంచానికి చూపెట్టారని అన్నారు. దేశాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తూ విశ్వ గురువుగా భారతదేశాన్ని తీర్చి దిద్దుతున్న ఘనత మోదిదే అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో వరుసగా మూడోసారి మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు .ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు, మాజీ ఎంపీటీసీలు సంగాని రవి ,కొల్లూరి గంగాధర్ ,రాచర్ల రమేష్, కొడిదల రాజయ్య, నాయకులు బోట్ల ప్రసాద్, కెల్లేటి రమేష్ ,బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, నేరెళ్ల శ్రావణ్ ,కోన్ లక్ష్మణ్, బొమ్మెన పరమేశ్వర్ ,పిల్లి రాజశేఖర్ ,కొక్కెర మల్లేశం, కటకం లత ,నీలం రవి, పొన్నగంటి గౌతం, సామ మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### రహ్మాత్ హుస్సేన్‌కు శుభాకాంక్షలు
## తెలిపిన సుడా చైర్మన్



**కరీంనగర్, జూన్ 14(నినాదం న్యూస్) :** పిసిసి ప్రధాన కార్యదర్శి గా నియమితులైన రహ్మత్ హుస్సేన్ కు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శుభాంకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడుగా ఉన్న రహ్మత్ హుస్సేన్ కు పిసిసి లో చోటు దక్కడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నానని భవిష్యత్తులో ఇంకా పార్టీ కోసం పని చేసిన వారందరికీ పదవులు రావాలని కోరుకుంటు న్నానని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి తాజ్,శ్రవణ్ నాయక్,మిరాజ్,సుదర్శన్,కీర్తి కుమార్, ఆమీర్,ఇమ్రాన్,సంతోష్ కుమార్, పాల్గొన్నారు.

## జపాన్ సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఎంపికైన పారమిత విద్యార్థిని



**కరీంనగర్, జూన్ 14(నినాదం న్యూస్) :** స్థానిక నగరం లోని పద్మన గర్ పారమిత హెరిటేజ్ సిబియస్సి పాఠశాల కు చెందిన విద్యార్థిని ఎస్. శుభశ్రీ, రైతుల ప్రయోజనం కోసం వినూత్న ఆగ్రో మెషీన్‌ను రూపొంది చడం ద్వారా ఇన్స్పైర్ మనక్ అవార్డులో భాగంగా ఈ నెల 15 వ తేదీ నుండి 21 వ తేదీ వరకు జపాన్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఏజెన్సీ నిర్వహించనున్న సకురా సైన్స్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్ లో పాల్గొననందని పాఠశాల ప్రదానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. ప్రస్తుతం సిబియస్సి. 12 వ తరగతి చదువుతున్న శుభశ్రీ, పారమిత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సమయంలో చేసిన ప్రాజెక్టు ఇన్స్పైర్ అవార్డుకు ఎంపికైంది. శుభశ్రీ తన గైడ్ టీచర్ శ్రీ.లలిత్ మోహన్ సాహు ఆధ్వర్యంలో పర్యావరణ అనుకూలమైన, మల్టిఫంక్షనల్, తక్కువ ధర మరియు పోర్టబుల్ వ్యవసాయ యంత్రాన్ని అభివృద్ధి చేయడం ద్వారా రైతుల సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేసింది. శుభశ్రీ రూపొందించిన యంత్రం నూర్పిడి ధాన్యాన్ని వేరు చేయడం, గడ్డిని కత్తిరించడం, విన్నోవింగ్ బ్యాగ్ కుట్టడం వంటి నాలుగు వేర్వేరు కార్యకలాపాలతో సమర్థవంతంగా పని చేస్తుంది, ఒకే ప్రక్రియలో మేతగా ఉపయోగించబడుతుంది. శుభ శ్రీ తయారుచేసిన మోడల్ సౌర శక్తితో పనిచేస్తుంది. తద్వారా అధిక విద్యుత్ వినియోగం భారీ వ్యయం, యూనిట్ పనితీరు వంటి అంశాలను తొలగిస్తుంది. జిల్లాస్థాయి నుండి ఈ ప్రాజెక్టు అంచెలంచెలుగా అందరి ప్రశంసలు పొందుతూ నేడు జపాన్ సకురా ప్రాజెక్టుకి ఎంపికైంది. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ ధికారి మొండయ్య, జిల్లా సైన్స్ అధికారి జయపాల్‌రెడ్డి, ఓపెన్ స్కూల్స్ కోఆర్డినేటర్ నాగేశ్వర్ రావు, జిల్లా విద్యాశాఖ కార్యదర్శి స్వదేశ్ కుమార్, పారమిత గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాదరావు శుభశ్రీ ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు ప్రసూన,అనూకర్ రావు,రశ్మిత, ప్రాచీ, రమణ, రాకేష్, వినయం. ప్రసాద్, వినోద్ రావు, టియస్.వి. రమణ, హన్మంత రావు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## పుల్లయ్య చూపు సజీవం.. నేత్రదానంతో ఇద్దరికీ చూపు

- నేత్రదానం చేయండి మరో ఇద్దరికి చూపులు ప్రసాదించండి
- పుల్లయ్య సంస్మరణ సభలో వక్తలు




**జమ్మికుంట, జూన్ 14 (నినాదం న్యూస్) :** నేత్రదాత ఎలిమిల్ల పుల్లయ్య చూపు సజీవంగా ఉందని ఆయన మరణించిన ఆయన కళ్ళు మరో ఇద్దరికి చూపును ప్రసాదించాలని నేత్రదానంపై అపోహలను వీడి నేత్రదానానికి ముందుకు రావాలని పుల్లయ్య సంస్మరణ సభ లో పలువురు వక్తలు తెలిపారు. శనివారం పుల్లయ్య సంస్కరణ సభను సదాశయ పౌండేషన్ సభ్యులతో కలిసి కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబానికి అభినందనలు తెలిపిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు, గ్రామపెద్దలు.. జమ్మికుంట నివాసి( రిటైర్డ్ ఎంపీడీవో )నేత్రదానం చేసిన కీ.శే.ఎలిమిల్ల పుల్లయ్య సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు యం.నరహరి ఆధ్వర్యంలో వారి నివాసంలో నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ అవయవ శరీర నేత్ర దానాలపై అవగాహన కల్పించి జ్ఞాపికను కుమారులు ఎలిమిల్ల రాజేంద్ర ప్రసాద్, సంపత్ కుమార్ లకు అందజేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అతిథులుగా పాల్గొన్న పోలినేని సత్యనారాయణ (మాజీ మార్కెట్ చైర్మన్), పొన్నగంటి మల్లయ్య (మాజీ సర్పంచ్) మాట్లాడుతూ ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుటుంబానికి సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్రెపల్లి వెంకటేశ్వర్లు (డీలర్),బచ్చు వీరలింగం,వొల్లాల బాపుశెట్టి, యోగా గురువు మొండయ్య,ముస్త్యాల జగదీశ్వర్, సారంగపాణి,చిటికేశి శివానందయ్య, గోలి సాంబశివుడు ,పి.రాజగోపాల్ పాల్గొన్నారు.

## మంత్రి వివేక్ వెంకటస్వామికి ఘన స్వాగతం


- తండ్రి బాటలో మంత్రి వివేక్ పయనించాలి
- ప్రజా మిత్ర రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్



**కరీంనగర్, జూన్ 14(నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామికి ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ ఆధ్వర్యంలో శనివారం బొమ్మకల్ బైపాస్ లో ఘన స్వాగతం పలికారు. నూతనంగా మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం. ఎమ్మెల్యేగా ప్రతినిత్యం వహిస్తున్న చెన్నూరు వెళ్లే క్రమంలో ఆయనకు శాలువా కప్పి , పూల బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ మాట్లాడుతూ, తండ్రి వెంకటస్వామి బాటలో మంత్రి వివేక్ పయనించాలన్నారు. పేదల పెన్నిధిగా, నిరుద్యోగ యువతకు అండగా, కార్మికులకు రక్షకునిగా, ఈ ప్రాంత పరిశ్రమలకు పెద్ద దిక్కుగా ఉండి, ఉమ్మడి, కరీంనగర్, అదిలాబాద్ జిల్లాల్లో పారిశ్రామికి కరణ ఎదుగుదలకు వారు కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అధిక నిధులు రాబట్టి ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది గడ్డం లక్ష్మణ్, డిఈ జనార్ధన్, చిగిరి శ్రీధర్, బోయినపల్లి చంద్రయ్య, నల్లాల శ్రీనివాస్, గజ్జల రవీందర్, రిటైర్డ్ సిటిఓ లక్ష్మి రాజం, గాదం నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీలో వర్గాలు
## లేవు విభేదాలు లేవు

- నాయకులపై దాడులు వారి వ్యక్తి గతమే
- నియోజకవర్గంలో మా జెండా కాంగ్రెస్ : మా నాయకుడు ప్రణవ్
- కాంగ్రెస్ పార్టీని బదనాం చేస్తే సహించేది లేదు
- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్



**జమ్మికుంట, జూన్ 14 (నినాదం న్యూస్):** హుజు రాబాద్ నియోజ కవర్గం లో గత కొద్ది కాలంగా జరుగుతున్న చిన్నచిన్న గొడవల కు దాడులకు కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని వారు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కావచ్చు కానీ దాడుల విషయంలో మా త్రం అతి వ్యక్తిగత కారణాలతో జరిగాయని దీనిని పార్టీకి ఎలాంటి సంబంధం లేదని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. గత కొద్దికాలంగా జరుగుతున్న పరిణామాలను కొంతమంది భూతద్దంలో పెట్టి చూపెడుతూ పార్టీలో వర్గాలు విభేదాలు ఉన్నాయని దుష్ప్రచారం చేస్తూ పార్టీని బదనాం చేసే కార్యక్రమం చేస్తున్నారని ఇది పద్ధతి కాదని ఆయన అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లో ఉన్నది మా నాయకుడు ప్రణవ్ బాబు ఒక్కడే అని నియోజకవర్గ ఇన్చార్జిగా ఆయన అడుగుజాడల్లో మేము నడుస్తూ పార్టీ అభి వృద్ధికి సంక్షేమానికి కట్టుబడి ఉంటామని ఆయన ఈ సంద ర్భంగా పేర్కొన్నారు. వ్యక్తిగత కక్షలతో గతంలో ఇల్లంతకుంట లో గొడవ జరిగిందని రెండు రోజుల క్రితం మున్సిపల్ పరిధి లోని కొత్తపల్లిలో మరొక ఘటన చోటు చేసుకుందని వారు కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వ్యక్తులైనప్పటికీ ఆ గొడవలు మాత్రం మరి వ్యక్తిగతమే అని ఆయన పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని ముఖ్యంగా హుజురాబాద్ నియోజకవర్గం లో ప్రణవ్ బాబు పేదల సంక్షేమం కోసం అహర్నిశలు కష్టపడుతూ అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ అందు బాటులో ఉంటున్నాడని ఎవరో చేసిన తప్పులకు పార్టీని బదనాం చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. వ్యక్తిగత పక్షులతో నాయకులు చేసుకునే దాడులకు పార్టీకి సంబంధం లేదని మరోసారి స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్త నాయకుడు నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాల్సిందే అని తెలిపారు.



## ప్రాణదాతల దినం.. గజ్జికృష్ణకు దక్కిన గౌరవం

- పెద్దపల్లి ఏసీపీకి బెస్ట్ మోటివేటర్ అవార్డు
- గవర్నర్ చేతులమీదుగా అందజేత

**పెద్దపల్లి రూరల్ జూన్ 14 (నినాదం):** ప్రాణదాతలైన రక్తదాతల దినోత్సవాన ఏసీపీ గజ్జికృష్ణకు అరుదైన గౌరవ పురస్కారం లభించింది. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి ఏసీపీ కృష్ణ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా బెస్ట్ మోటివేటర్ అవార్డు అందుకున్నారు. పెద్దపల్లి ఏసీపీగా గజ్జి కృష్ణ పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు రక్తదాతలను ప్రోత్సహించడం, ఎస్సై,సిఐగా ఆయన గతంలో చేసిన సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆయన పేరు సిఫారసు చేసింది. ఈ మేరకు రాజ్ భవన్ వర్గాలు ఏసీపీ గజ్జి కృష్ణ సేవలను గుర్తించి, బెస్ట్ మోటివేటర్ అవార్డుకు ఎంపిక చేసారు. కాగా ఏసీపీ గజ్జి కృష్ణ శనివారం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. వృత్తిపరంగా ఫ్రెండ్లీ పోలీసుగా నిలుస్తూ నిత్యం ప్రజాశ్రేయస్సుకు పరితపించే ఏసీపీ కృష్ణకు ఈ గుర్తింపు లభించటం పట్ల ఆయన అభిమానులు,శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### వాసవి వనిత క్వీన్స్ క్లబ్ ఆధ్వర్యంలో
## డాన్ టు దాస్క్ కార్యక్రమం




**జమ్మికుంట, జూన్ 14 (నినాదం న్యూస్) :** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వాసవి వనిత క్వీన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో డాన్ టు డెస్క్ లో భాగం గా వాసవి డయాగ్నోస్టిక్స్ వారి సహకారం తో శనివారం హుజూరాబాద్ స్కూల్ గ్రౌండ్ నందు ఉచిత మధుమేహ నిర్ధారణ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా కొన్ని రక్త పరీక్షలు నిర్వహించారు. అలాగే మంథనపల్లి పంచ ముఖ ఆంజనేయ దేవాలయం కి ఒక 1000 లీటర్ల సామర్థ్యం గల నీటి ట్యాంక్ ను వారికి వాసవి వనిత క్వీన్స్ క్లబ్ ద్వారా అందించారు. మానసిక దివ్యాంగులను గుర్తించే 1500 రూపాయల విలువైన కిట్ ను నిపిడ్ సంస్థకు అందించి వారి ఉదారతను చాటుకున్నారు. మన దేశ జవాను గా పని చేసి రిటైర్ అయిన రామస్వామి ని ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. చెప్పులు కుట్టు మోచి పని చేసుకుంటున్న రాజయ్య కి సన్మానం చేసి నిత్యావసర వస్తువులను పంపిణీ చేయడం జరిగింది సరస్వతి పథకం కింద 100 లాంగ్ నోట్ బుక్స్ ని నిరు పేద విద్యార్థులకి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలు లో దాదాపు 300 మంది షుగర్ పరీక్ష చేయించుకున్నారు హుజూరాబాద్ వాస్తవ్యులు అందరూ ఈ కార్యక్రమాలకు హాజరు అయి హర్షం వ్యక్తం చేశారు దీనిలో క్లబ్ ఇంచార్జ్ కృష్ణవేణి , లచ్చయ్య రీజియన్ చైర్మన్ కృష్ణ అయిత రమ జోనల్ చైర్మన్ నంగునూరి శైలజ ప్రెసిడెంట్ డాక్టర్ అర్చన నార్ల ట్రెజరర్ చీకోటి త్రివేణి తదితరులు పాల్గొన్నారు

## మాజీ మంత్రికి ఘన స్వాగతం పలికిన తెరాస నాయకులు




**వెల్గటూర్,జూన్14(నినాదం న్యూస్):** మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ భారస పార్టీ రజతోత్సవ సంబరాలలో భాగంగా అమెరికా లోని డల్లాస్ లో జరిగిన ఉత్సవాలలో పాల్గొని శనివారం స్వదేశానికి తిరుగు పయనమయ్యారు. ఈ సందర్భం గా కొప్పుల ఈశ్వర్ కు శంషాబాద్ విమానాశ్రయంలో ఎండ పల్లి మండల తెరాస నాయకులు స్వాగతం పలికి పుష్పగుచ్చం అందించి ఘన స్వాగతం తెలిపారు. కార్యక్రమంలో ఎండపల్లి మండల అధ్యక్షులు సింహాచలం జగన్ ఏఎంసీ మాజీ చైర్మన్ ఏలేటి కృష్ణారెడ్డి మాజీ సర్పంచ్ మారం జలంధర్ రెడ్డి మాజీ సర్పంచ్ మెతుకు స్వామి మాజీ ఎంపీటీసీ గాజుల మల్లేశం మారం జగన్ మోహన్ రెడ్డి మెరుగు జానీ పడిదం వెంకటేష్ గాదం భాస్కర్ చింతల తిరుపతి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హైటెక్స్‌లో సినీ సందడి



మొదటిపేజీ తరువాయి

నేషనల్ అవార్డ్ విన్నార్ , 2024 పుష్ప 2కి బెస్ట్ యాక్టర్ గద్దర్ అవార్డ్ విన్నర్ అల్లు అర్జున్ కూడా అటెండ్ అయ్యారు. ఫంక్షన్ లోకి వస్తుండగా మీడియాతో అల్లు అర్జున్ పుష్ప స్టైల్ లో తగ్గేదేలే అంటూ సింబాలిక్ గా చూపించాడు. హీరోలు అల్లు అర్జున్, బాలకృష్ణ, విజయ్ దేవరకొండ, నిర్మాతలు దిల్ రాజ్, అల్లు అరవింద్, సీనియర్ హీరోయిన్స్ సుహాసినీ, జయసుధ, జయప్రద, సింగర్ సునీత, మంగ్లీ.,దర్శకులు రాజమౌళి, సుకుమార్, మురళీ మోహన్, కీరవాణి, సింగర్ రేవంత్ తదితరులు హాజరయ్యారు. ఈ వేడుక ప్రారంభమైన కొద్ది సేపటికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి, హీరో అల్లు అర్జున్ హాగ్ చేసుకోవడం ఈ కార్యక్రమంలో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. తమన్ మ్యూజిక్ షో, స్పెషల్ డాన్స్‌లు ఆకట్టుకున్నాయి. దేశ వ్యాప్తంగా తగ్గేదేలే డైలాగ్ ఎంత ఫేమస్ ప్రత్యేక చెప్పాల్సిన పనిలేదు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నంది అవార్డులు ఇవ్వగా 2014 నుంచి ఆ పక్రియ ఆగిపోయింది. మళ్లీ 10 ఏండ్ల తర్వాత ఇప్పుడు గద్దర్ అవార్డ్స్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పురస్కారాలను అందిస్తోంది.2014 నుంచి 2024 వరకు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన సినిమాలకు, నటు-లు, దర్శకులు, టెక్నిషియన్లకు ప్రభుత్వం అవార్డులను ప్రకటించిన సంగతి తెలిసిందే.. సీఎం రేవంత్ రెడ్డి ఉత్తమ నటీన టులకు అవార్డులు ప్రదానం చేసారు.

## సిఎం రేవంత్‌ను ఆలింగనం చేసుకున్న అల్లు

గద్దర్ సినీ అవార్డుల ప్రదానోత్స వేడుకలో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. ఈ వేడుకలో సీఎం రేవంత్ రెడ్డి, స్టార్ హీరో అల్లు అర్జున్ ఒకరినొకరు హగ్ చేసుకున్నారు. ఈ సీన్ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. తరవాత బాలకృష్ణ కూడా అవార్డును అందుకున్నారు. ఇద్దరూ సిఎం రేవంత్‌ను ఆలింగనం చేసుకున్నారు. కాగా, హైదరాబాద్‌లోని హైటె-క్స్ వేదికగా జరుగుతోన్న గద్దర్ సినీ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర సినిమాటోగ్రఫి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజ్, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ వేడుకకు సినీ, రాజకీయ ప్రముఖులు భారీగా తరలివచ్చారు. హీరోలు అల్లు అర్జున్, బాలకృష్ణ, విజయ్ దేవరకొండ, నిర్మాతలు దిల్ రాజ్, అల్లు అరవింద్, సీనియర్ హీరోయిన్స్ సుహాసినీ, జయసుధ, హేమా మాలిని, సింగర్ సునీత, దర్శకులు రాజమౌళి, సుకుమార్, మురళీ మోహన్, కీరవాణి, సింగర్ రేవంత్, ఎస్జే సూర్య తదితరులు హాజరయ్యారు. ఈ వేడుక ప్రారంభమైన కాసేపటికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం అందరికి కరచాలనం చేసుకుంటూ వెళ్లారు. ఈ సందర్భంగానే హీరో బాలకృష్ణ, అల్లు అర్జున్ సీఎం రేవంత్ రెడ్డిని ఆలింగనం చేసుకున్నారు. హీరో అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 సినిమా విడుదల సందర్భంగా తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో అల్లు అర్జున్ పై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేయగా.. బన్నీ జైలుకు కూడా వెళ్లారు. దీంతో అల్లు అర్జున్‌ను సీఎం రేవంత్ రెడ్డి కావాలనే టార్గెట్ చేశారని ఆరోపణలు వినిపించాయి. కానీ, ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో పుష్ప సినిమాకు గానూ అల్లు అర్జున్ బెస్ట్ యాక్టర్ అవార్డుకు ఎంపికయ్యాడు. దీంతో సీఎం రేవంత్ రెడ్డి బన్నీని టార్గెట్ చేయలేదని.. తొక్కిసలాట ఘటనలో చట్టం తన పని తాను చేసుకోపోయిందని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఒకవేళ సీఎం రేవంత్ రెడ్డి అల్లు అర్జున్‌ని టార్గెట్ చేసి ఉంటే గద్దర్ అవార్డుకు ఎలా ఎంపిక చేస్తారు..? ఎందుకు అల్లు అర్జున్‌తో ఇంత అప్యాయంగా ఉంటారు..? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. గద్దర్ అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో సీఎం రేవంత్ రెడ్డి, అల్లు అర్జున్ అప్యాయంగా హగ్ చేసుకోవడంతో ఇద్దరి మధ్య విభేదాలు ఉన్నాయన్న పుకార్లకు తెరపడిరది.



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించిన సంగతి తెలిసిందే. 2014 నుంచి 2024 వరకు మొత్తం 30 సినిమాలకు ప్రభుత్వం గద్దర్ అవార్డులు ప్రకటించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నంది అవార్డులు ఇవ్వగా 2014 నుంచి ఆ పక్రియ ఆగిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పురస్కారాలను అందిస్తోంది. 2014 నుంచి 2024 వరకు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన సినిమాలకు, నటు-లు, దర్శకులు, టెక్నిషియన్లకు ప్రభుత్వం అవార్డులను ప్రదానం చేసింది.

## పదేళ్ల తరవాత మళ్లీ సినీ సంబరం

గద్దర్ ఫిల్మ్ అవార్డుల ప్రధానోత్సవ వేడుక అట్టహాసంగా జరిగింది. హైదరాబాద్ లోని హైటెక్స్‌లో వేదికగా జరుగుతోన్న ఈ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర సినిమాటోగ్రఫి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో నంది అవార్డులు ఇవ్వగా 2014 నుంచి ఆ పక్రియ ఆగిపోయింది. మళ్లీ 10 ఏండ్ల తర్వాత ఇప్పుడు గద్దర్ అవార్డ్స్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పురస్కారాలను అందిస్తోంది. 2014 నుంచి 2024 వరకు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన సినిమాలకు, నటు-లు, దర్శకులు, టె-క్నిషియన్లకు ప్రభుత్వం అవార్డులను ప్రదానం చేసింది.

# నివేదిక రాగానే చర్యలు..




శుక్రవారం సాయంత్రం ఘటనాస్థలిలో బ్లాక్స్‌బాక్స్ దొరికింది. దానిని విశ్లేషించిన తర్వాత ఏం జరిగిందనేది పూర్తిగా తెలుస్తుందని అన్నారు. అందులో ఏముందో తెలుసుకునేందుకు మేమూ ఆతృతగా ఎదురుచూస్తున్నాం. దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాల బాధను అర్థం చేసుకోగలను. నా తండ్రి కూడా ప్రమాదంలోనే మరణించారు. ఆ బాధ నాక్కూడా తెలుసు. హోంశాఖ సెక్రెటరీ ఆధ్వర్యంలో మరో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశాం. ప్రత్యేక అధికారులతో, వివిధ రంగాలకు చెందిన నిపుణులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేశాం. సంపూర్ణ దర్యాప్తు జరిపేందుకు ఈ కమిటీ సభ్యులు దోహదపడతారు. నిపుణుల విచారణ పూర్తయ్యాక తగిన సమయంలో మీడియాకు సమాచారమిస్తాం. రెండు నెలల్లోగా విచారణ పూర్తవుతుందని భావిస్తున్నాం. అంతేకాకుండా బోయింగ్ 787 సిరీస్‌ను తరచూ తనిఖీలు చేయాలని ఆదేశించాం అని రామ్మోహన్ నాయుడు మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. విమాన ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేశారు. గడిచిన రెండు రోజులు భారంగా గడిచిందని.. ప్రమాదంలో ఎవరైనా చనిపోతే ఆ కుటు-ంబం అనుభవించే బాధ తనకు ప్రత్యేకంగా తెలుసన్నారు. విమాన ప్రమాదం జరిగిన వెంటనే నేను సంఘటనా స్థలానికి చేరుకుని చర్యలు చేపట్టాం. ప్రమాదం స్థలాన్ని పరిశీలించాను. గుజరాత్ ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టింది. పౌర విమాన యాన శాఖ ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుందన్నారు. ఈ ఘటనపై ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మెడికల్, ఫోరెన్సిక్, టీమ్‌లతో పాటు ఐదుగురితో ఏఐబీ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. బ్లాక్ బాక్స్‌ను ఇప్పటికే స్వాధీనం చేసుకున్నామని... అందులో ఉన్న సమాచారం కీలకంగా మారనుందని తెలిపారు. బ్లాక్ బాక్స్‌లో ఉన్న సమాచారం రానున్న రోజుల్లో కీలకమని చెప్పుకొచ్చారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శి ఛైర్మన్ నేతృత్వంలో కమిటీ- వేసినట్లు- తెలిపారు. హోంశాఖ కార్యదర్శి, సివిల్ ఏవియేషన్ సెక్రటరీ, గుజరాత్ అధికారులు, పోలీసు కమిషనర్ అహ్మదాబాద్, స్పెషల్ డైరెక్టర్ ఐబీని ఈ కమిటీలో నియమించినట్లు చెప్పారు. విమానాశ్రయం నుంచి 2 కి.మీ దూరం వెళ్లిన తర్వాత.. 650 అడుగుల ఎత్తులో ఉన్నప్పుడే విమానం కూలిపోయినట్లు- పౌరవిమానయాన శాఖ కార్యదర్శి తెలిపారు. అహ్మదాబాద్ ఏటీసీకి పైలట్ మేడే కాల్ ఇచ్చారు. విమాన సిబ్బందిని ఏటీసీ సంప్రదించినా స్పందన రాలేదు. ప్రమాదం జరిగిన వెంటనే సహాయ బృందాలు ఘటనాస్థలికి చేరాయి. రెండు గంటల్లో ఉన్నతాధికారుల బృందమంతా ఘటనాస్థలికి చేరుకుంది. గుజరాత్ ప్రభుత్వం తక్షణమే స్పందించి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించింది.సాయంత్రం 6 గంటలయ్యేసరికి అగ్నిమాపక శాఖ మంటలార్పేసింది. ఎస్‌వోపీ ప్రకారం.. తక్షణమే విచారణకు ఆదేశాలు ఇచ్చాం అని ఆయన వివరించారు. అహ్మదాబాద్‌లో ఈనెల 12న జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటన యవత్ దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ప్రమాదంలో మొత్తం 241 మంది ప్రాణాలు కోల్పోగా.. ఒక్కరు మాత్రం మృత్యుంజయుడిగా నిలిచాడు.

# జగన్‌తో మిలాఖత్ అయి కృష్ణా జలాల దోపిడీ

**కృష్ణాజలాల వాటాను కేవలం 299 టిఎంసిలకే పరిమితం**
**పదేళ్లలో దోచిపెట్టిన ఘనులు బిఆర్ఎస్ పాలకులు**
**బనకచర్లపై మేము అప్రమత్తంగానే ఉన్నాం**
**హరీష్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్**

హైదరాబాద్ :
నదీ జలాల హక్కులపై తెలంగాణకు నష్టం చేసింది ఆర్ఎస్ పార్టీనే అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. కృష్ణానది వాటాను కేవలం 299 టిఎంసిలకే పరిమితం చేశారని.. బిఆర్ఎస్ హయాంలోనే ముచ్చుమర్రి, మాల్యాల నుంచి నీటిని తరలించారని అన్నారు. రాయలసీమ ఎత్తిపోతలపై అపెక్స్ కౌన్సిల్‌ను మీరెందుకు సంప్రదించలేదని ప్రశ్నించారు. ఎపి రోజూ 3 టిఎంసిలు మళ్లిస్తుంటే కెసిఆర్ చోద్యం చూశారని.. జగన్, కెసిఆర్ మధ్య అవగాహనతోనే తెలంగాణ నీటిని ఎపికి దోచిపెట్టారని పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన ఆరోపణలను మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తోసిపుచ్చారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తున్నాం. జనవరి 22న కేంద్ర జలశక్తి, ఆర్థికశాఖ మంత్రులకు లేఖ రాశాను. ఆ ప్రాజెక్టుపై అభ్యంతరాలు తెలిపాను. బనకచర్ల ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ మౌనం వహించలేదు. చట్టపరంగా ముందుకెళ్తున్నాం. హరీశ్‌రావు వాదనలు నిరాధారం, తప్పుదారి పట్టించేలా ఉన్నాయని మండిపడ్డారు. నదీ జలాల హక్కులపై తెలంగాణకు నష్టం చేసింది బీఆర్ఎస్సేనని ఆరోపించారు. పదేళ్ల పాలనా కాలంలో కృష్ణానది వాటాను కేవలం 299 టీఎంసీలకే పరిమితం చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే ముచ్చుమర్రి, మాల్యాల నుంచి నీటిని తరలించారు. రాయలసీమ ఎత్తిపోతలపై అపెక్స్ కౌన్సిల్‌ను మీరెందుకు సంప్రదించలేదు. ఏపీ..రోజూ 3 టీఎంసీలు మళ్లిస్తోంటే కేసీఆర్ చోద్యం చూశారు. జగన్, కేసీఆర్ మధ్య అవగాహనతోనే తెలంగాణ నీటిని ఏపీకి దోచిపెట్టారని ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. ఇవన్నీ కప్పిపుచ్చి బనకచర్ల ప్రాజెక్టు గురించి బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు చేసిన ఆరోపణలను చేయడాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తోసిపుచ్చారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తున్నామని ఆయన అన్నారు. జనవరి 22న కేంద్ర జలశక్తి, ఆర్థికశాఖ మంత్రులకు లేఖ రాశానని.. బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరాలు తెలిపినట్లు- పేర్కొన్నారు. బనకచర్ల ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ మౌనం వహించలేదని.. ప్రాజెక్టుపై చట్టపరంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. ఈ విషయంలో హరీశ్‌రావు వాదనలు నిరాధారం, తప్పుదారి పట్టించేలా ఉన్నాయని ఉత్తమ్ మండిపడ్డారు.



# బనకచర్ల దోపిడీని అడ్డుకోవడంలో విఫలం

**ముఖ్యమంత్రి, నీటిపారుదల మంత్రుల నిర్లక్ష్యం**
**కేంద్రం చేయూతనిస్తుంటే ఎంపిలు ఏం చేస్తున్నారు**
**నిలదీసిన మాజీమంత్రి హరీష్ రావు**

హైదరాబాద్ :
గోదావరి జలదోపిడీ జరుగుతుంటే ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లుగా ఉందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. దీనిని తక్షణమే అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. కృష్ణా జలాలను అక్రమంగా తరలించడానికి పోతిరెడ్డిపాడు ఎలా మారిందో.. గోదావరి జలాలను తరలించుకుపోవడానికి బనకచర్ల అలా ఉపయోగపడుతుందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్ట్‌పై హరీశ్‌రావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తుంటే తెలంగాణ సీఎం, నీటిపారుదలశాఖ మంత్రి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బనకచర్ల ప్రాజెక్టు ఏపీ ప్రభుత్వం నిర్మిస్తుంటే.. మన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉంది. ఇప్పటికైనా కళ్లు తెరవండి. ఇంకా ఎక్కువ నష్టం జరగక ముందే గోదావరి-బనకచర్లను అడ్డుకోండి. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ఏ పోరాటానికైనా మేం మద్దతిస్తాం. మీరు ముందుకు రాకపోతే భారాస పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని హరీశ్‌రావు తెలిపారు. ఏపీ ప్రభుత్వం ఈ నెలాఖరుకు టెండర్లు పిలిచేందుకు సన్నద్ధమవుతుంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిద్రపోతోంది. ఇరిగేషన్ శాఖామంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉత్తుత్తి మాటలు మాట్లాడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం పెట్టడానికి రావట్లేదు. కేటీఆర్, ప్రతిపక్ష నేతలపై ఎలా కేసులు పెట్టాలనే దానిపైనే ప్రభుత్వానికి ధ్యాస తప్ప మరోటి లేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. గత రెండు కేంద్ర బడ్జెట్లు చూస్తే ఆంధ్రప్రదేశ్‌కు నిధుల వరద.. తెలంగాణకు గుండు సున్నా. నిధులు ఆంధ్రాకే, నదులు ఆంధ్రాకే.. తెలంగాణకు సున్నా.. ఇదీ దిల్లీ పాలకుల వైఖరి అని విమర్శలు చేశారు.

# ఇజ్రాయెల్,ఇరాన్ పరస్పర దాడులతో ఉద్రిక్తత

టెహ్రాన్, :
ఇజ్రాయెల్,ఇరాన్ పరస్పర దాడులతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తత పెరుగుతోంది. ఇరాన్ క్షిపణి దాడుల క్రమంలో శనివారం ఇజ్రాయెల్ రక్షణ్ మంత్రి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఇజ్రాయెల్ పై క్షిపణి దాడులు ఆపకపోతే టెహ్రాన్ నగరాన్ని మొత్తం కాల్చి బూడిద చేస్తామని హెచ్చరించారు. జూన్ 13న ఇరాన్ అణు , సైనిక స్థావరాలు లక్ష్యంగా ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇరాన్ సీనియర్ కమాండర్లు అణుశాస్త్రవేత్తలతో సహా 78 మంది మృతిచెందారు. ప్రతీకారంగా ఇరాన్.. ఇజ్రాయెల్ భూభాగంలో డ్రోన్లు, 150 బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించింది. జెరూసలేం, టెల్ అవీవ్, రిషాన్ లెజియాన్, రామత్ గాన్ లలో భారీ విధ్వంసం జరిగింది. ముగ్గురు ఇజ్రాయెలీలు చనిపోగా.. డజన్లకొద్ది పౌరులు గాయపడ్డారు. దాడులు, ప్రతీకార దాడులతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతను మరింత పెంచేలా కనిపిస్తోంది. ఇరాన్ పై ఇజ్రాయెల్ మరిన్ని దాడులు చేస్తామని హెచ్చరిస్తోంది. మరోవైపు ఇరాన్ క్షిపణి దాడులను అడ్డుకోవడంలో సాయం చేస్తే యూఎస్, యూకే , ఫ్రాన్స్ స్థావరాలు లక్ష్యంగా దాడులు చేస్తామని ఇరాన్ బెదిరించింది. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తత.. ప్రపంచవ్యాప్తంగా ఆందోళన వ్యక్తం అవుతోంది. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు పెరిగితే ప్రాంతీయ సంఘర్షణకు దారి తీసే ప్రమాదం ఉన్నందున ఇజ్రాయెల్ కు యూఎస్ సైనిక మద్దతును పెంచింది. అమెరికన్ వైమానిక రక్షణ వ్యవస్థలు ఇరానియన్ క్షిపణులను అడ్డుకోవడంలో సాయ పడ్డాయని అమెరికన్ రక్షణ అధికారి చెప్పడం ప్రత్యక్షంగా అమెరికా జోక్యాన్ని ఇరాన్ తప్పు పడుతోంది. క్షిపణి దాడులను అడ్డుకుంటే అమెరికా సైనిక స్థావరాలపైకూడా దాడులు తప్పవని హెచ్చరించింది. అంతర్జాతీయంగా ఉద్రిక్తతలను తగ్గించాలని పిలుపులు వస్తున్నప్పటికీ రెండు వైపులా వెనక్కి తగ్గే సూచనలు కనిపించడం లేదు. ఇరాన్ సుప్రీం నేత ఖమేనీ ప్రతీకారం తీర్చుకుంటానని ప్రతిజ్ఞ చేశారు. దీంతో రెండు దేశాలు మరింత సైనిక చర్యకు పాల్పడే అవకాశం గంట గంటకూ పెరుగుతోంది.

# ఆధార్ అప్‌డేట్ గడువు పొడిగింపు

**న్యూఢిల్లీ,జూన్14 (నినాదం):**
ఆధార్ అప్‌డేట్ చేసుకునే వారికి భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ఉడాయ్ మరోమారు వెసలుబాటు కల్పించింది. ఆధార్ అప్‌డేట్ చేసుకునేందుకు ఇచ్చిన గడువును మరోసారి పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. సంబంధిత డాక్యుమెంట్లను ఉచితంగా అప్‌లోడ్ చేసుకునేందుకు ఇచ్చిన గడువు జూన్ 14వ తేదీతో..ముగియనుండగా ఉడాయ్ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా శనివారం వెల్లడిరచింది. ఈ నిర్ణయం వల్ల లక్షలాది మంది ప్రజలకు ప్రయోజనం చేకూరుతోందని స్పష్టం చేసింది. మై ఆధార్ పోర్టల్ ద్వారా ఉచితంగా ఈ డాక్యుమెంట్లను అప్ లోడ్ చేసుకోవచ్చు. ఆధార్ డేటాబేస్‌లో ప్రస్తుతం.. కచ్చితమైన సమాచారాన్ని ఉంచేందుకు ఆధార్ హోల్డర్లకు ఉడాయ్ ఈ అవకాశం కల్పిస్తోంది. గుర్తింపు పొందిన ఆధారాలు, చిరునామకు సంబంధించిన పత్రాలను ఆన్‌లైన్‌లో ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు అనుమతిస్తోంది. వివాహం కావడం.. ఉన్నత చదువులు, తదితర కారణాల వల్ల కొందరు వేర్వేరు ప్రదేశాలకు మారుతూంటారు. అలాంటి వారికి ఇది ఉపయుక్తంగా ఉండనుంది. మరోవైపు ఆధార్ తీసుకుని పదేళ్లు పూర్తయ్యి ఉంటుందో వారు కూడా తమ వివరాలను అప్‌డేట్ చేసుకోవాలని గతంలో ఉడయ్ సూచించిన సంగతి తెలిసిందే.




# శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్రకు రెడీ

న్యూఢిల్లీ,జూన్14 (నినాదం):
ఇండియన్ ఆస్ట్రోనాట్ గ్రూపు కెప్టెన్ శుభాన్షు శుక్లా అంతరిక్ష ప్రయాణానికి ముహూర్తం ఖరారైంది. జూన్ 19వ తేదీన ఆయన అంతరిక్ష ప్రయాణం చేయనున్నారు. ఫాల్కన్ 9 రాకెట్‌లో ఇంటర్‌నేషనల్ స్పేస్ స్టేషన్‌కు వెళ్లనున్నారు. అక్కడే 14 రోజుల పాటు ఉండనున్నారు. ఈ రాకెట్ గత నెలలోనే అంతరిక్షంలోకి వెళ్లాల్సి ఉండిరది. అయితే, పలు కారణాల వల్ల ఐదుసార్లు ప్రయాణం వాయిదా పడిరది. అన్ని అవరోధాలను దాటుకుని మరికొన్ని రోజుల్లో ఫాల్కన్ 9 అంతరిక్షంలోకి దూసుకెళ్లనుంది. ఫాల్కన్ 9 అంతరిక్ష ప్రయాణంపై ఇస్రో ఓ ప్రకటన విడుదల చేసింది. ఆ ప్రకటనలో.. 'ఫాల్కన్ 9లో లిక్విడ్ ఆక్సిజన్ లీకేజ్ సమస్య ఉందని గుర్తించాము. దాన్ని సరిచేశాము. జూన్ 19వ తేదీన ఫాల్కన్ అంతరిక్షంలోకి వెళ్లనుంది' అని పేర్కొంది. త్వరలో ఫాల్కన్ 9 రాకెట్‌లో అంతరిక్షంలోకి వెళుతున్న శుభాన్షు శుక్లాకు నాసా మాజీ ఆస్ట్రోనాట్ 64 ఏళ్ల డాక్టర్ విట్సన్ సాకారం అందిస్తున్నారు. డాక్టర్ విట్సన్‌కు 650 రోజులు అంతరిక్షంలో ఉన్న అనుభవం ఉంది. ఆమె శుభాన్షుకు సలహాలు, సూచనలు చేస్తున్నారు. ఒక వేళ శుభాన్షు విజయవంతంగా అంతరిక్షంలోకి వెళితే.. ఆయన పేరిట రికార్డు నెలకొననుంది. భారతదేశం నుంచి అంతరిక్ష ప్రయాణం చేసిన రెండో వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతారు. 1984లో మొదటి సారి భారత్‌కు చెందిన రాకేష్ శర్మ అంతరిక్షంలోకి వెళ్లి వచ్చారు.

# అంతర్జాతీయ యోగాను విజయవంతం చేయాలి

భీమవరం, నినాదం:
అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా నెల రోజుల పాటు యోగాంధ్ర పేరుతో మాసోత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ప్రతీ జిల్లాలో ప్రజలు రోజూ యోగాసనాలు వేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో నిర్వహిస్తున్న యోగాంధ్రలో రాజకీయ నాయకులు, అధికారులు, పోలీసులు కూడా పాల్గొని యోగాసనాలు చేస్తున్నారు. శనివారం పశ్చిమ గోదావరి జిల్లాలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో డిప్యూటీ- స్పీకర్ రఘురామకృష్ణంరాజు పాల్గొన్నారు. జిల్లాలోని కాళ్ల మండలం పెదఅమిరంలో యోగాంధ్ర 2025 కార్యక్రమం నిర్వహించారు. యోగా కార్యక్రమంలో డిప్యూటీ- స్పీకర్ పాల్గొని యోగాసనాలు వేశారు. ఈనెల 21న వైజాగ్ సముద్రం ఒడ్డున ప్రపంచ స్థాయిలోనే నిలిచిపోయేలాగా ప్రణాళిక చేస్తున్నారని తెలిపారు. రెండు కోట్ల మంది యోగాకు రిజిస్టర్ అవుతారు అనుకుంటే, రెండు కోట్ల 20 లక్షల మంది రిజిస్టర్ అయ్యారన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో 8,50,000 మంది యోగా రిజిస్టర్ చేసుకున్నారని చెప్పారు. భారతదేశంలోనే యోగా అంటే ఆంధ్రప్రదేశ్ గుర్తొచ్చేలాగా యోగాంధ్ర 2025ని విజయవంతం చేయాలని డిప్యూటీ- స్పీకర్ రఘురామకృష్ణంరాజు పిలుపునిచ్చారు.

# విమాన ప్రమాద బాధితులకు 25లక్షల తక్షణ సాయం

**న్యూఢిల్లీ,జూన్14(నినాదం):**
విమాన ప్రమాద బాధితులకు ఎయిర్ ఇండియా సంస్థ తక్షణ ఆర్థిక సాయం ప్రకటించింది. మధ్యంతర సాయం కింద బాధితులకు రూ.25 లక్షలు ఇవ్వనున్నట్టు ప్రకటించింది. బాధితులకు గతంలో టాటా సన్స్ ప్రకటించిన రూ. కోటి ఆర్థిక సాయానికి ఇది అదనమని పేర్కొంది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఎయిర్ ఇండియా పోస్టు పెట్టింది. ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు తాము అన్ని రకాలుగా అండగా ఉంటామని ఎయిర్ ఇండియా పేర్కొంది. బాధిత కుటుంబాలకు సాయం కోసం క్షేత్రస్థాయిలో తమ బృందాలు కృషి చేస్తున్నాయని తెలిపింది. ఇందులో భాగంగానే మధ్యంతర ఆర్థిక సాయం ప్రకటించినట్టు- వెల్లడిరచింది. ప్రమాద ఘటన తమను ఎంతో కలచివేసిందని పేర్కొంది.

# విమాన ప్రమాదాలు జరక్కుండే అప్రమత్తం

న్యూఢిల్లీ, నినాదం:



గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదం ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. ఈ ఘటనపై యావత్ ప్రపంచం దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తోంది. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఎయిరిండియా బోర్డు అప్రమత్తమైనట్లు తెలుస్తోంది. తమ అన్ని విమానాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు- సంబంధిత వర్గాలు వెల్లడిరచాయి. విమాన ప్రమాదంలో 274 మంది ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో అంతర్గత ఆడిట్ నిర్వహించాలని ఎయిరిండియా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. విమానాల కండీషన్, వాటి నిర్వహణ పద్ధతులు, ఇలా వివిధ శాఖలపై సమీక్ష కూడా చేయించడంపై ఎయిరిండియా ఛైర్మన్, సీఈవో సిద్ధమయ్యారు. భద్రతా ఆడిట్ నిర్వహణకు ఎయిరిండియా బోర్డును ఆదేశించారని తెలుస్తోంది. అంతేకాకుండా ఈ ఘటనపై మరో విచారణ చేపట్టనుంది. ఉద్యోగుల నైపుణ్యాలను మెరుగుపరచడం, వారిని సమగ్ర శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందించడంపై దృష్టి పెట్టింది. విమాన ప్రమాదంపై అన్ని దర్యాప్తు సంస్థలకు సహకరిస్తామని ఎయిరిండియా పేర్కొంది. కాగా.. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఫ్లైట్ నెంబర్ ఏఐ-171 విమానం ఇటీ-వల కూలిపోయిన సంగతి తెలిసిందే. రన్‌వే నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదానికి గురైంది. మేఘాని నగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో విమానం ఒక్కసారిగా కూలిపోయింది. ఈ ప్రమాదంలో 274 మంది మృతి చెందారు. అయితే.. ఈ ప్రమాదంపై స్వయంగా దర్యాప్తు చేపట్టేందుకు ఎయిరిండియా సిద్ధమైంది. ఇలాంటి ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర తనిఖీలు చేపడుతోంది.

# జి-7 సదస్సులో పాల్గొననున్న ప్రధాని

న్యూఢిల్లీ,జూన్14 (నినాదం):
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం నాడు మూడు దేశాల పర్యటనకు వెళ్తున్నారు. ఈనెల 15-16 తేదీల్లో సైప్రస్ లో పర్యటిస్తారు. 16-17 తేదీల్లో కెనడాలోని జీ-7 సదస్సులో పాల్గొంటారు. 18న క్రొయేషియా లో పర్యటిస్తారు. కేంద్ర విదేశాంగ శాఖ శనివారంనాడు ఈ వివరాలను వెల్లడిరచింది. ఎంఈఏ వివరాల ప్రకారం, సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి మోదీ ఈనెల 15-16 తేదీల్లో ఆ దేశంలో అధికారిక పర్యటన జరుపుతారు. రెండు దశాబ్దాలుగా ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే ప్రథమం. అధ్యక్షుడు క్రిస్టోడౌలిడెస్‌తో చర్చల అనంతరం లిమాసోల్‌లో వ్యాపార దిగ్గజాలను ఉద్దేశించి మోదీ ప్రసంగిస్తారు. రెండు దేశాల మధ్య దౌపాక్షిక సంబంధాల పటిష్టతకు మోదీ పర్యటన దోహదం కానుంది. అనంతరం కెనడాకు మోదీ బయలుదేరి వెళ్తారు. కెనడా ప్రధాని మార్క్ కార్నే ఆహ్వానం మేరకు జూన్ 16-17 తేదీల్లో జరిగే జీ-7 సదస్సులో మోదీ పాల్గొంటారు. జీ-7 సదస్సులో మోదీ పాల్గొనడం వరుసగా ఇది ఆరోసారి. సదస్సు సందర్భంగా పలు దైపాక్షిక సమావేశాల్లోనూ ప్రధాని పాల్గొంటారు. ప్రధాని తన పర్యటన చివర్లో క్రొయేషియాలో పర్యటిస్తారు. క్రొయేషియా ప్రధాని ఆండ్రెజ్ ప్లెంకోవిక్ ఆహ్వానం మేరకు జూన్ 18న ఆ దేశంలో అధికారిక పర్యటన జరుపుతారు. క్రొయేషియాలో భారతదేశ ప్రధానమంత్రి ఒకరు పర్యటించనుండటం ఇదే మొదటిసారి. ద్వైపాక్షిక సంబంధాల్లో ప్రధాని పర్యటన ఒక మైలురాయి కానుంది. ప్రధాని ప్లెంకోవిక్, అధ్యక్షుడు జోరన్ మిలనోవిక్‌తో మోదీ సమావేశమవుతారు.

# కాకా కుటుంబం అంటేనే కాంగ్రెస్ రక్తం

- మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి
- సుల్తానాబాద్‌లో ఘన స్వాగతం



.సుల్తానాబాద్, జూన్ 14 (నినాదం న్యూస్): కాంగ్రెస్ పార్టీ అంటేనే కాకా కుటుంబమని,సుదీ ర్ఘకాలం కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన దివంగత కురు వృద్ధులు గడ్డం వెంకటస్వామి పెద్దపల్లి పార్ల మెం ట్ నియోజకవర్గానికి ఎన్నో సేవలు చేశారని ఆయ న సేవలను ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరణ లో తీసుకోవాలని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వా మి అన్నా రు. శనివారం సుల్తానాబాద్ లో మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి మాట్లాడుతూ, మూ తపడ్డ ఎఫ్ సి ఐ ని 400 కోట్ల తో ఆధునికరించిన ఘనత కాక వెంకటస్వామికి దక్కిందన్నారు. అంతేకాకుండా కేంద్ర కార్మిక నాయకునిగా కార్మికుల కు ఎన్నో సేవలందించి ఆదర్శంగా నిలిచారన్నా రు. తమ కుటుంబంలో వెంకటస్వామి తర్వాత తాను పార్లమెంట్ సభ్యునిగా సేవలు సామాజిక సేవలు అందించి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నామని తెలిపారు. అంతేకాకుండా గడ్డం వంశీకృష్ణ పార్ల మెంటు సభ్యులుగా పార్లమెంటు నియోజకవర్గంను అన్ని రంగాల్లో అభివృద్ధి పరి చేందు కు కృషి చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజులలో కాంగ్రె స్ పార్టీ బలోపేతానికి కృషి చే యడమే కాకుండా రాష్ట్రా న్ని అన్ని రంగాల్లో అ భివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానని గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. తనకు మంత్రి పదవి వచ్చిందంటే మా నాన్న దివంగత వెంకటస్వా మి కాం గ్రెస్ పార్టీతో ఉన్న అనుబంధమేనని తెలిపా రు. రాష్ట్ర ముఖ్యమంత్రి కి చేదోడు వాదోడుగా ఉంటూ అభివృద్ధిపరిచేందుకు ముందుంటానని పేర్కొన్నారు.

## విమర్శించే ముందు ఆత్మవిమర్శ చేసుకోవాలే

- కాంగ్రెస్ లో ఏండ్లు పనిచేసిన పదవియ్యలే
- హొదాను గౌరవించి మేం మాట్లాడుతాం
- బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శంకర్‌గౌడ్




.మంథని జూన్ 14 (నినాదం న్యూస్): పుట్ట మధును విమర్శించే ముందు కాంగ్రెస్ నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాలని మంథని మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్ గౌడ్ అన్నారు. శనివారం మంథనిలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడుతూ శ్రీపాదరావు హయాంలో తాను అనేక ఏండ్లు కాంగ్రెస్ పార్టీలో పని చేశానని, ఏనాడు తన సేవలకు గుర్తింపు ఇయ్యలేదన్నారు. గ్రామపంచాయతీ ఉపసర్పంచ్‌గా ఒక్కసారి అవకాశం వస్తే ఆనాడు తనపై కుట్రలు చేసి అవిశ్వాసం పెట్టారని, ఆనాడు ఎమ్మెల్యేగా ఉన్న ప్రస్తుత మంత్రి అవిశ్వాసం ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. తనను ఉపసర్పంచ్ పదవి నుంచి తొలగించాలని కుట్రలు చేసి క్యాంపులు పెడితే కనీసం అడ్డుకోలేదని ఆయన అన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులను గుర్తింపు ఉండని, వాళ్లకు పదవులు ఇవ్వరని కేవలం ఆ కుటుంబానికే పదవులు కావాలని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మాట్లాడితే కమాన్‌పూర్‌కు చెందిన ఓ కాంగ్రెస్ పార్టీ నాయకులు పుట్ట మధును ఇష్టం వచ్చినట్లు దుర్భాషలాడుతున్నాడని అన్నారు. నియోజకవర్గంలో ఒక బీసీ నాయకుడిగా ఎదిగి ఎమ్మెల్యేగా, జెడ్పీ చైర్మన్‌గా పని చేశారనే విషయాన్ని గుర్తించాలన్నారు. ప్రతిపక్ష హొదాలో ప్రశ్నించే హక్కు ఉంటుందని, ప్రశ్నించినవారిపై బురదజల్లడం, అవమానపర్చేలా మాట్లాడటం సరికాదన్నారు. భీఆర్ఎస్ పార్టీ నాయకులు తగరం శంకర్‌లాల్ మాట్లాడుతూ శ్రీపాదరావు మరణాంతరం శ్రీధర్‌బాబును తీసుకువచ్చి ఎమ్మెల్యేను చేశాడనే విషయాన్ని మర్చిపోవద్దన్నారు. ఇదే విషయాన్ని మీ నాయకుడి అడిగి తెలుసుకోవాలని ఆయన హితవుపలికారు. నియోజకవర్గంలో 75ఏండ్ల స్వాతంత్ర్యంలో ఒక వ్యక్తిని ఎమ్మెల్యే చేసి తాను ఎమ్మెల్యే అయిన చరిత్ర పుట్ట మధూకర్‌దేనని ఆయన అన్నారు. ఒకే కుటుంబానికి పదవులు వస్తే సంబరాలు చేసుకోవడమేనా మీకు పదవులు వద్దా అనే రీతిలో పుట్ట మధు మాట్లాడితే దాన్ని అర్థం చేసుకోకుండా మాట్లాడటం సిగ్గు చేటు అన్నారు. ఎంతో మంది సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారని, కనీసం వాళ్లకు పదవులు అందించడం లేదంటే మీకు ఏం చేశాడని ఎదురు ప్రశ్నించడంలోనే అర్థం అవుతుందన్నారు. బానిసలకు అవమానం, గౌరవం అంటే తెలియదనే విషయాన్ని కాంగ్రెస్ నాయకులు రుజువు చేస్తున్నారని ఆయన విమర్శించారు. బహుజనులకు రాజ్యాధికారం రావాలనే గొప్ప ఆలోచన, ఆకాంక్షతో పుట్ట మధు ముందుకు సాగుతున్నాడనే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని ఆయన అన్నారు. టీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో పేదలు నిర్మించుకున్న ఇండ్లకు పట్టాలు ఇవ్వాలి



నర్సంపేట, జూన్ 14(నినాదం న్యూస్): ప్రభుత్వ భూమిలో పేదలు వేసుకున్న ఇండ్ల కి పట్టాలు ఇచ్చి, ఇందిరమ్మ ఇండ్లు కట్టించి, కనీస సౌకర్యాలు కల్పించాలని సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పేదలు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి కి శనివారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూనర్సంపేట పట్టణం లోని 601/1 ప్రభుత్వ భూమిలో నిలువ నీడ లేని పేదలు గత 5 సంవత్సరాలకు పైగా గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారు. వీరికి నీళ్ల సౌకర్యం లేక ఇబ్బంది పడుతుంటే ఎమ్మెల్యే దొంతి సహకారంతో గెలిచిన వెంటనే పేదలు నివాసం ఉండే ప్రాంతంలో బోరు వేయడం జరిగిందన్నారు. కనీస సౌకర్యాలైన మంచినీరు, మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. వర్షాకాలం వచ్చిందంటే తీవ్ర మైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. పాములు, కిటకాలుతో పేదలు సావాసం చేస్తున్నారన్నారు. రెవెన్యూ అధికారులకు పట్టాల కోసం అనేక సార్లు దరఖాస్తులు చేసుకోవడం జరిగిందన్నారు. తమరు స్పందించి పేదలు వేసుకున్న ప్రాంతాలలో కనీస సౌకర్యాలు కల్పించి, ఇండ్ల పట్టాలు ఇప్పించి, ఇందిరమ్మ ఇండ్లు కట్టించగలరని కోరడం జరిగింది. దీనికి స్పందించిన నర్సంపేటఎమ్మెల్యే దొంతి స్థానికులయినా, అర్హులైన పేదలందరికి పట్టాలు ఇప్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, ఇప్ప సతీష్, కలకోట అనిల్, ఎండి ఫరిదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, జగన్నాథం కార్తీక్, దాసరి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగి వ్యక్తి మృతి

.కోదాడ (రూరల్), జూన్ 14(నినాదం న్యూస్): గేదెల కోసం చెరువులో దిగి నీట మునిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన కోదాడ మండల పరిధిలోని దొరకుంట గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భాతరాజు మైసయ్య (52) గేదెలు మేపేందుకు రోజు మాదిరిగా వెళ్ళాడు. గేదెలు లను చెరువులో నీరు తెప్పిస్తున్న క్రమంలో వాటిని చెరువులో నుంచి పైకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు జారిపడి మైసయ్య చెరువులో మునిగిపోయాడు. పక్కనే గేదెల కాస్తున్న మరో మహిళ నాగమణి చూసి తన కుమారుడు అంజి కి ఫోన్ చేయగా అతను మరొక ఇద్దరు వ్యక్తులు వచ్చి చెరువులోకి దూకి అతనిని బయటకు తీశారు. అతను అప్పటికే చనిపోయి ఉన్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడి భార్య సుగుణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.

## లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా జూపల్లి తిరుమలరావు




.సుల్తానాబాద్, జూన్ 14(నినాదం న్యూస్): సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులుగా లయ న్ డాక్టర్ జూపల్లి తిరుమల్ రావు ఏకగ్రీవం గా ఎన్నికయ్యా రు. ఈ కార్యక్రమానికి ఇ న్స్టాలే షన్ ఆఫీసర్ గా పూర్వ జిల్లా గవర్నర్ లయన్ రే కులపల్లి విజయ వ్యవహరించి, అధ్యక్షులుగా డా క్టర్ జూపల్లి తిరుమలరావు, ప్రధాన కార్యదర్శిగా ఎరబెల్లి సుధీర్ రావు, కోశాధికారిగా తమ్మనవేని సతీష్, ఉపాధ్యక్షులుగా పూసాల సాంబమూర్తి ఇ తర కార్యవర్గ సభ్యులచేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన 320%+% జిల్లా గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వ రరావు మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ ద్వారా ప్రజ లకు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిన సభ్య ల ను కొనియాడారు. నూతనంగా ఎన్నికైన కార్య వ ర్గం మరిన్ని ఉత్తమ సేవా కార్యక్రమాలు చేసి క్ల బ్బును ఉన్నతంగా నిలపాలని కోరారు. అనంత రం నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు జూపల్లి తి రుమలరావు మాట్లాడుతూ, నాపై నమ్మకంతో ఏ కగ్రీవంగా ఎన్నుకున్నందుకు క్లబ్ సభ్యులకు కృత జ్ఞతలు తెలుపుతూ, నాకు అప్పగించిన బాధ్యత ను సక్రమంగా నిర్వహిస్తూ, సభ్యులందరి సమన్వ యంతో రానున్న కాలంలో సుల్తానాబాద్ క్లబ్బును జిల్లాలో ఉత్తమ క్లబ్బుగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ జిల్లా గవర్నర్ రేకులపల్లి విజయ, జి.ఎం.టి(డీ) బంక రామస్వా మి, జి.ఈ.టి (డి) మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, రీజి యన్ చైర్మన్(డి) రేకులపల్లి శశాంక, జోన్ చైర్మ న్(డి) మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా కో-ఆర్డినే టర్లు వలస నీలయ్య, మాటేటి శ్రీనివాస్, జూలూరి అశోక్, పూర్వ అధ్యక్షులు గజబీంకర్ జగన్, ధీకొం డ భూమేష్, గుడిమల్ల కనకయ్య, సభ్యులు పి ట్టల వెంకటేశం, రాయల్ల నవీన్, కట్ల సంపత్, ఆ డెపు పాండు, పూసాల రామకృష్ణ, కోడూరి వెంకటే శం, పల్ల అనిల్ కుమార్, నాగమల్ల ప్రశాంత్, పల్ల శరత్, చకిలం వెంకటేశ్వర్లు, ఏనుగు నరేందర్ రెడ్డి, ఆడెపు సదానందం, దావల్ల నరేందర్, తాటిపల్లి రాజు, దాసరి ప్రసాద్, నోముల వేణుగోపాల్ తది తరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితునికి కరీంనగర్ వాకర్స్ ఆర్థిక చేయూత



.సుల్తానాబాద్, జూన్ 14( నినాదం న్యూస్): పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలంశివపల్లి గ్రామా నికి చెందిన తాండ్ర భూమయ్య గొంతు క్యాన్సర్ తో బాధపడుతుండగా శనివారం కరీంనగర్ వాక ర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్సైకాంపల్లి నా రాయణబాబు ఆర్థిక సాయం అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ఏడాది న్నర కాలంగా భూమయ్య గొంతు క్యాన్సర్ తో బా ధపడుతూ చికిత్స కోసం ఆసుపత్రిలో రూ.3 లక్ష ల వరకు ఖర్చు చేసి అప్పుల పాలయ్యారని అ న్నారు. భూమయ్యకు భార్య కౌసల్య తో పాటు పె ళ్లీడుకు వచ్చిన ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ప్రతి నె ల చికిత్స కోసం రూ.25 వేల వరకు ఖర్చవుతుం దని, నిరుపేద దళిత కుటుంబమైన వారి కుటుం బాన్ని ఆదుకోవాలనికోరారు. ఈ సందర్భంగా క్యా న్సర్ బాధిత కుటుంబ సభ్యులు కరీంనగర్ వాక ర్స్అసోసియేషన్ సభ్యులకు, ఆర్థిక సహాయం అం దజేసిన ఎస్ఐ నారాయణ బాబుకు ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు.

## అర్హులైన దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు



మంచిర్యాల ప్రతినిధి, జూన్ 14 (నినాదం న్యూస్): అర్హులైన దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా మహిళ-శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారి రౌఫ్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ, తెలంగాణ వికలాంగుల సహాయక సమితి ద్వారా జిల్లాలోని ప్రతి దివ్యాంగుడికి సహాయ ఉ పకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని, జిల్లాకు 45 రెట్రోఫిట్మెంట్ స్కూటీలు, 14 బ్యాటరీ వీల్ చైర్స్, 18 మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిళ్లు, 1 బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వెహికల్, 5 హైబ్రిడ్ వీల్ చైర్లు, 14 ల్యాప్ టాప్స్ (డిగ్రీ విద్యార్థులకు), 7 ల్యాప్టాప్స్ (ఉన్నత సాంకేతిక విద్య), 22 టాబ్స్, 2 5జి స్మార్ట్ ఫోన్, 11 చేతి కర్రలు, 3 వీల్ చైర్లు, 1 చెవిటి మిషన్, 6 ట్రై సైకిళ్లు, 6 వీల్ చైర్స్, 23 క్రచెస్, 2 చెవిటి మిషన్లు, 23 వాకింగ్ స్టిక్స్, 11 స్మార్ట్ కేన్స్, 11 ఎం. సి. ఆర్. చెప్పల్ మంజూరయ్యాయని తెలిపారు. అర్హత కలిగిన వికలాంగులు ఈ నెల 18వ తేదీలోగా ఆన్లైన్లో పూర్తి వివరాలతో జాగ్రత్తగా దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు హెల్ప్ లైన్ నం. 155326 లో సంప్రదించాలన్నారు.

# సమరానికి సన్నద్ధం



మంత్రి సీతక్క ప్రకటనతో ఆశావహుల్లో ఆనందం

సర్పంచ్ పదవుల కోసం ప్రయత్నాలు

పంచాయతీ ఎన్నికలు కాంగ్రెస్ బిఆర్ఎస్‌లకు ప్రతిష్ఠాత్మకమే

" జూలైలో గ్రామపంచాయతి ఎన్నికలు జరుగుతాయని, త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుందని రాష్ట్ర మంత్రి దనసరి సీతక్క ఏ అనసూయ ప్రకటన చేయడంతో పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డుమెంబర్లుగా పోటీ చేయాలనుకునే ఆశావహుల్లో ఆనందం వ్యక్తమౌతోంది. పంచాయతీలకు పాలకవర్గాలులేక పర్సన్ ఇన్‌చార్జిల పాలనలో అభివృద్ధి కుంటుపడి ఎప్పుడు ప్రభుత్వం ఎన్నికలు పెడుతుందా అని అందరు ఎదురుచూస్తున్న సమయంలో మంత్రి సీతక్క చేసిన ప్రకటన తెలంగాణ ప్రజలకు నిజంగా తీపి కబురే. అయితే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ అధికారం చేజిక్కించుకొన్న ఏడాదిన్నర తర్వాత తెలంగాణలో వస్తున్న స్థానిక సంస్థల తొలి ఎన్నికలు ఇవే కావడంతో రెండు పార్టీలకు పంచాయతీ సమరం ప్రతిష్టాత్మకమని చెప్పవచ్చు. "

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం) రాజకీయ పార్టీల శ్రేణులు, ప్రజలు, చివరకు అధికార యంత్రాంగం సైతం ఎప్పుడా అని ఎదురుచూస్తున్న గ్రామపంచాయతీ ఎన్నికలు త్వరలో (జూలైలో) రాబోతున్నాయి. తెలంగాణలో గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ త్వరలో విడుదల అవుతుందని రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క స్వయంగా ప్రకటించడంతో రాజకీయ పార్టీలు, ఆశావహులు స్థానిక సమరానికి సన్నద్ధమవుతున్నాయి. గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా, వార్డు మెంబర్లుగా పోటీ చేయాలనుకునేవారు తమ రాజకీయ పార్టీల ముఖ్య నాయకుల మద్దతు కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. ఏ పార్టీ మద్దతు లేకుండా పోటీ చేయాలనుకునే స్వతంత్ర అభ్యర్థులు సైతం గ్రామపంచాయతీ సమరానికి సిద్ధమౌతున్నారు. మైదాన (నాన్ ఏజెన్సీ) ప్రాంతాల్లో సర్పంచ్, ఉప సర్పంచ్ పదవులకు తీవ్ర పోటీ నెలకొనే అవకాశాలు ఉన్నాయి. అయితే షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గ్రామపంచాయతీ సర్పంచ్ పదవులు అన్ని ఎస్టీలకే రిజర్వ్ చేయడంతో గిరిజనేతరులు ఉప సర్పంచ్ పదవులపై కన్నేశారు. ఉపసర్పంచ్‌లకు జాయింట్ చెక్ పవర్ అథారిటీ ఉండటంతో వార్డు మెంబర్లుగా గెలిచి ఉపసర్పంచ్ పదవి దక్కించుకోవాలనే ఆలోచనతో గిరిజనేతరులు గ్రామపంచాయతీ ఎన్నికల బరిలోకి దిగేందుకు సన్నద్ధమవుతున్నారు. సర్పంచ్, ఉప సర్పంచ్ పదవులలో తమ అనుచరులను గెలిపించుకొని గ్రామపంచాయతీల్లో పెత్తనం చేయాలనే ఆలోచనతో పలువురు మండల స్థాయి కీలక నాయకులు కనిపిస్తున్నారు.

### శరవేగంగా రాజకీయ సమీకరణాలు

గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా స్థానిక పరిస్థితులను బట్టి శరవేగంగా రాజకీయ సమీకరణాలు మారే సూచనలు కనిపిస్తున్నాయి ఇపుడు తాము ఆశించే సర్పంచ్ లేదా ఉప సర్పంచ్ పదవుల కోసం పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే చాన్స్ రాకుంటే మరో ఐదేళ్ళ వరకు ఆగాల్సి ఉంటుంది. కనుక అలా వేచిచూడటం నచ్చని వారు వేగంగా పార్టీలు మారి పోటీచేసే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఇక్కడ కాకపోతే అక్కడ అన్నట్లుగా ఆశావహులు రెండు మూడు పార్టీల వారితో లోపాయికారి మంతనాలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఏ పార్టీ నుంచి పోటీ చేయడం బెటర్ అని రాజకీయ పరిశీలకులను, అవగాహన పరులను అడిగి ప్రజాభిప్రాయం తెలుసుకుంటున్నారు. అయితే గత అసెంబ్లీ ఎన్నికలనాటి రాజకీయ పొత్తులు లేదా అవగాహనలే ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉంటాయా లేక ఇప్పటి అవసరాలను బట్టి మారుతాయా అనేది ఇప్పుడే చెప్పలేని పరిస్థితి. రాష్ట్రంలో ఉప్పునిప్పుగా ఉన్న అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీలకు గ్రామపంచాయతీ ఎన్నికలు ఎంతో ప్రతిష్ఠాత్మకం అని చెప్పవచ్చు. అయితే ఈ రెండు పార్టీలకు తీసిపోని విధంగా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా అడుగులు వేస్తున్న తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల ఎన్డిఏ కూటమి సైతం తెలంగాణలో జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో తమ సత్తా చాటాలని ఉవ్విళ్ళూరుతోంది. ఈ ఎన్నికలు వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు రిహార్సల్‌గా ఎన్డిఏ కూటమి భావించే చాన్స్ ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్న సీపీఐ ఈ లోకల్ బాడీ ఎన్నికల్లో కూడా అధికార కాంగ్రెస్ పార్టీతో జతకట్టే సూచనలే మెండుగా కనిపిస్తున్నాయి. అయితే సీపీఎం కాంగ్రెస్ పార్టీతో కలుస్తుందా లేదా అనేది వేచిచూడాలి.

పార్టీ రహితంగా ఇండిపెండెంట్ గుర్తులపై పంచాయతీ ఎన్నికలు జరిగినప్పటికీ రాజకీయ పార్టీల ప్రమేయమే అధికమని చెప్పకతప్పదు. ఎక్కువ పంచాయతీలు గెలిచి రాజకీయంగా తమ సత్తా చాటి గ్రామపంచాయతీల పాలన వ్యవహారాల్లో పెత్తనం చేయడానికి నాయకులు తహతహలాడుతున్నారు. ఈ నేపథ్యంలో తమ అనుచరులకు సర్పంచ్, ఉప సర్పంచ్ టిక్కెట్లు ఇప్పించుకోవడానికి రాజకీయంగా పావులు కదుపుతున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు వస్తున్నాయ్ అనగానే ఆయా పార్టీల ముఖ్య నేతలు కలుసుకొని అభ్యర్థుల ఎంపికపై కసరత్తు స్టార్ట్ చేసినట్లు తెలుస్తోంది.

### గెలుపు గుర్రాల కోసం వేట

జూలైలో పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి సీతక్క ప్రకటించ డంతో గ్రామాల్లో రాజకీయ సందడి మొదలైంది. పోటీ చేయాలనుకుంటున్న ఆశావహులు నాయకుల మద్దతు కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. ఇదే క్రమంలో గెలుపు గుర్రాల వేటలో లీడర్లు తలమునకలైనారు. పార్టీ నుంచి పంచాయతీ ఎన్నికలకు డబ్బు ఇవ్వకపోయినా ఖర్చుకి వెనుకాడకుండా సొంతగా డబ్బు పెట్ట గలిగిన అభ్యర్థుల కోసం వెదుకుతు న్నారు. దాదాపు అన్ని పార్టీలు ఇదే ఆలోచనతో ఉన్నాయి. ఎవరైన ఆశావహులు నాయకుల దగ్గరకు వచ్చి పోటీ చేసే చాన్స్ ఇవ్వమంటే ముందుగా లీడర్ల నోటి నుంచి వచ్చే ఒకే ఒక ప్రశ్న.. ఎన్నికల్లో ఎంత డబ్బు ఖర్చు పెడతావని అడుగుతున్నారు. డబ్బు ఖర్చు పెట్టలేనోడు ఎన్నికల్లో డుబ్బుకు కొరగాడు అనేది ఈ ప్రాంతంలో సామెత. అందుకే సర్పంచ్ అభ్యర్థులుగా డబ్బు ఉన్న వారిని ఎంపిక చేసే ఆలోచనతో నాయకులు ఉన్నారు....



### అభ్యర్థుల ఎంపిక అధికార పార్టీకి చిక్కులే

రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థుల ఎంపిక గ్రూపు రాజకీయాలకు నిలయమైన అధికార కాంగ్రెస్ పార్టీలో అంత ఈజీ కాదని తెలుస్తోంది. ఇప్పటికే నివురుగప్పిన నిప్పులా ఉన్న వర్గపోరు పంచాయతీ ఎన్నికల్లో బట్టబయలై వీధినపడే సూచనలు మెండుగా కనిపిస్తున్నాయి. మేజర్ పంచాయతీలతోపాటు కీలకమైన పంచాయతీల్లో తమ అనుచరులను నిలబెట్టి గెలిపించుకోవాలని మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డిల అనుచరులు పావులు కదుపుతున్నారు. భద్రాచలం నియోజకవర్గంలో భట్టి వర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య, పొంగులేటి అనుచరుడు ప్రస్తుత ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుల నడుమ రాజకీయ సంబంధాలు ఉప్పునిప్పులా ఉన్నాయి. ఈ ఇద్దరు నేతలు ఒకే వేదికపై కనిపించడం చాలా అరుదుగా కనిపిస్తోంది. ఈ ఇద్దరు నేతలు తమ అనుచరులకు సర్పంచ్ చాన్స్ ఇప్పించుకోవాలనే పట్టుదలతో ఉన్నారు. మంత్రి సీతక్క ప్రకటన వెలువడగానే ఈ ఇద్దరు నేతలు అలర్ట్ అయి ఎన్నికల బరిలోకి దింపే ఆలోచన ఉన్న వారి పేర్లు (లిస్టు) తయారుచేసి పంపాలని మండల నాయకులకు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. ఇప్పటికే అధికార కాంగ్రెస్ పార్టీలో పాత, కొత్త (వలస) అనే తారతమ్యం నాయకులు, కార్యకర్తల నడుమ చాలా స్పష్టంగా కనిపిస్తోంది. సర్పంచ్ అభ్యర్థులు తమ వర్గం వారంటే తమ వర్గం వారే అవుతారని పొదెం, తెల్లం అనుచరులు బాహాటంగా చెప్పుకొంటున్నారు. మంత్రి తుమ్మల వర్గం మాత్రం ఎలాంటి పదవుల కోసం పట్టుబట్టకుండా చాలా సైలెంట్ పాత్ర పోషిస్తోంది. కాంగ్రెస్‌లో వర్గపోరు అభ్యర్థుల ఎంపికలో చిచ్చు రగిలి వీధినపడితే ఎన్నికల్లో తమ అభ్యర్థుల గెలుపుకి దోహదపడుతుందని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కొండంత ఆశతో ఉన్నారు.

## సీనియర్ న్యాయవాది రామారావు మృతి బాధాకరం



.చింతపల్లి, జూన్ 14(నినాదం న్యూస్): దేవరకొండ పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది వివి రామారావు మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం హైదరాబాద్ లోని నాగోల్ లో రామారావు మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. రామారావు మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. రామారావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ప్రార్థించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణా రెడ్డి, నాయిని సుదీర్ రెడ్డి, మారం రవీందర్ రెడ్డి, పలువురు పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## గాంధీ విగ్రహం ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి



.వనపర్తి ప్రతినిధి, జూన్ 14 (నినాదం న్యూస్) గోపాల్ పేట మండలం పోలికేపాడు గ్రామంలో గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని గ్రామ మాజీ ఉప సర్పంచ్ మునీంద్రా, మాజీ వార్డు సభ్యులు కృష్ణయ్య, గద్దె రాములు, చంద్రయ్య, లింగం, బుచ్చయ్య లు డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయం పాత భవనం ముందు ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని వారన్నారు. ఇలాంటి దుశ్చర్యకు పాల్పడ్డా వ్యక్తులకు పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బస్టాండ్ ప్రాంతం, ప్రధాన కూడలి కావడంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని వారు కోరారు. గాంధీ విగ్రహం ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరుతూ పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు

# నీట్ ఫలితాల్లో అల్ఫోర్స్ అద్భుత విజయం



- తక్కువ మంది విద్యార్థులతో ఎక్కువ సీట్లు సాధించడం విజయాలకు నిదర్శనం
- ప్రకటించబడిన అన్ని ఫలితాలలో అల్ఫోర్స్ ముందంజలో ఉండడం గమనార్హం
- అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మెన్ డా. వి. నరేందర్ రెడ్డి

**కరీంనగర్, జూన్ 14(నినాదం న్యూస్):** శనివారం రోజున ప్రకటించబడిన నీట్-2025 ఫలితాలలో మా అల్ఫోర్స్ విద్యార్థులు అత్యద్భుత మార్కులు సాధించారని అల్ఫోర్స్ విద్య సంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు. వావిలాపల్లి క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, మా విద్యార్థులు వి.శశాంక్ రెడ్డి 599 మార్కులు సాధించారు. బి.వర్షిత్ 556 మార్కులు, అదిబాపిరోజ్ 553 మార్కులు, జె. మైథిలి 535 మార్కులు, యమ్.డి. అఫ్నాన్ 513 మార్కులు, బి.భువనకృతి 508 మార్కులు, ఏ. సాత్విక 507 మార్కులు. జె. అనూష 500 మార్కులు సాధించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థు లకు కృతజ్ఞతలు తెలిపారు. నీట్ కోచింగ్లో డాక్టర్స్ 30 ప్రత్యేక ప్రోగ్రామ్ ద్వారా కోచింగ్‌ను అందించిన మూడవ సంవత్సరములో అల్ఫోర్స్ విజయపరంపర కొనసాగుతుంది. 8మంది విద్యార్థులు 500అపై మార్కులు సాధించడము విశేషం. సుమారుగా 100 నుంది విద్యార్థులు వివిధ ప్రతిష్టాత్మక మెడికల్ కళాశాలలలో సీట్లు సాధించగలరని ఈ సందర్భంగా తెలియ జేస్తున్నాను, పటిష్ట ప్రణాళికతో విద్యాబోదన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల అకుంటిత దీక్ష, పట్టుదల కృషి వల్ల ఇంతటి ఘన విజయం సాధించడం జరిగింది. తక్కువ మంది విద్యార్థులతో అధికముగా సీట్లు సాధించడం అల్ఫోర్స్ విజయాలకు నిదర్శనం. నీట్ అయిన ఐఐ టి అయిన విద్యార్థులను విజయ మార్గంలో నడిపిస్తున్న సంస్థ అల్ఫోర్స్. ఇంత వరకు ప్రకటించబడిన అన్ని ఫలితాలలో అల్ఫోర్స్ ముందంజలో ఉండడం గమనార్హం. తెలంగాణ రాష్ట్రములో విద్యాభివృద్ధికై కృషి చేస్తున్న అల్ఫోరు తల్లితండ్రులు ప్రోత్సహిస్తూ తమ పిల్లలను అల్ఫోర్స్లో చేర్పిస్తున్నందుకు వారికి మన స్ఫూర్తిగా కృత్తతాభినందనలు తెలియజేయుచున్నాను.రాబోయే కాలములో అత్యధిక మంది విద్యార్థులను మెడికల్, ఐఐటి, ఎన్.ఐ.టిలలో సీట్లు సాధించే విధముగా తీర్చిదిద్దు తామని ఈ సందర్భముగా తెలియజేయుచున్నాను. ర్యాంకులు సాధించిన మా అల్ఫోర్స్ అణిముత్యాలను అభినందిస్తూన్నాను. ఇంతటి విజయానికి తోడ్పడిన అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజెశారు.



# డివిజన్ల పునర్విభజన ప్రక్రియ పూర్తి చేయాలి

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటాం - నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫూల్ దేశాయ్



కరీంనగర్, జూన్ 14(నినాదం న్యూస్) డివిజన్ల పునర్విభజన ప్రక్రియను నియమ నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని నిబంధనలు అతిక్రమిస్తే వారి పై చర్యలు తీస్కుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫూల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ డివిజన్ల పునర్విభజన ప్రక్రియలో భాగంగా శనివారం రోజు టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులు సిబ్బందితో కలిసి ఫీల్డ్ లెవల్ లో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించారు. నగరంలోని జ్యోతినగర్, చైతన్యపురి, భాగ్యనగర్, కిసాన్ నగర్, అశోక్ నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి క్షేత్ర స్థాయిలో ఫిర్యాదులను తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీ లిమిటేషన్ ప్రక్రియకు సంబంధించి డివిజన్ల వారిగా వచ్చిన ఫిర్యాదులన్నిటీని పరిశీలించి అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. వివిధ అంశాల వారిగా వచ్చిన ఫిర్యాధుల పై సలహా లు, సూచనలు చేస్తూ, అధికా రులకు ఆదేశాలు జారీ చేశా రు. డివిజన్ల పునర్విభజన ప్రక్రి యను పురపాలక శాఖ నిబం ధనల ప్రకారం ఫీల్డ్ లెవల్‌లో పరిశీలించి జన్యున్‌గా ఉన్న ఫిర్యాదులను పూర్తి చేయాల న్నారు. రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు సిబ్బంది సమన్వయంతో ఫిర్యాదులను పరిష్కరించాలని ఆదేశించారు. నిబంధనల ప్రకారం డివిజన్ల పునర్విభజన ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. ఎవరు నిబంధనలు అతిక్రమించిన వారి పై చర్యలు తప్పవన్నారు. బిల్ కలెక్టర్లు మీరు ప్రాతినిధ్యం వహిస్తున్న డివిజన్లలో హౌజ్ నెంబర్లు తప్పిపోకుండ సరైన వివరాలను అందించాలని అన్నారు. హౌజ్ నెంబర్లలో తప్పిదాలు జరిగితే సంబంధిత బిల్ కలెక్టర్లు, ఆర్ఐలపై చర్యలు తప్పవన్నారు. ఏ కమ్యూ నిటి ప్రజలకు అన్యాయం జరగకుండా పారదర్శకంగా డివిజన్ల పునర్విభజన ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశం లో ఇచార్జ్ డీసిపి బషిరోద్దిన్, ఏసిపిలు శ్రీధర్, వేణు, టిపిఎస్ లు రాజ్ కుమార్, తెజస్విని, సంధ్య, ఆర్వో భూమానందం, ఆర్ఐలు విజయ లక్ష్మి, కిష్టయ్య, హిదాయతుల్లా, సూపరింటెం డెంట్ సంజీవ్, టీపివోలు సాయి చరణ్, ఖాధర్, నధియా, సాయి కిరణ్, నవీన్, పాల్గొన్నారు..

# రాజీమార్గమే రాచమార్గం...

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్ రమేష్ బాబు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** రాజీమార్గాన్ని ఎంచుకొని వివాదాలు లేని జీవితాలను గడపాలని జయశంకర్ భూపా లపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ సి.హెచ్.రమేష్ బాబు అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణాల్లో శని వారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న విషయాల్లో పంతాలకు పోయి గొడవలు పెట్టుకుంటే నష్టమే తప్ప లాభం ఉండదన్నారు. జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకొని రాజీ పడి కేసుల్లో నుండి బయటపడాలని తెలిపారు. సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజు మాట్లాడుతూ క్షమా గుణాన్ని కలిగివుం డడం గొప్ప విషయం అన్నారు. ప్రతి ఒక్కరు సోదరభావంతో మెలగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి. శ్రీనివాస చా రి, ప్రధాన కార్యదర్శి వి. శ్రావణ్ రావు, డి.ఎస్.పి. సంపత్ రావు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి. ప్రియాంక, బెంచి మెంబర్లు సంగే మ్ రవీందర్, ఎం.రజినీకాంత్,

మంగళంపల్లి రాజ్‌కుమార్, లింగంపల్లి విష్ణు, భూక్యా రమేష్ నాయక్, మొయినుద్దీన్, మచ్చ వసంత, సంధ్య. పోలిసు అధికారులు నరేష్ కుమార్, మల్లేష్, సాంబ మూర్తి, న్యాయవాదులు ఎం.డి. రఫీక్, బ్యాంకు ప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, కోర్టు కానిస్టేబుళ్లు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతో సామాజిక న్యాయం

- మంత్రివర్గ విస్తరణ, టీపీసీసీ కమిటీలలో అన్ని వర్గాలకు పెద్దపీట
- సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ సమాజమంతా రుణపడి ఉంటుంది
- బీసీలలో అత్యధికంగా ఉన్న ముదిరాజ్ సమాజానికి మంత్రి పదవి ఇవ్వడం ఇందుకు నిదర్శనం
- సీఎం రేవంత్ రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపిన నీలం మధు



**పటాన్ చెరు జూన్ 14 (నినాదం న్యూస్):** సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మరోసారి రుజువైందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. మంత్రివర్గ విస్తరణతో పాటు టీపీసీసీ కమిటీల్లో అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని సీఎం రేవంత్ రెడ్డిని హైదరా బాద్ జుబ్లీహిల్స్‌లోని వారి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ... గత అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తా మని రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిలబెడుతు సీఎం రేవంత్ రెడ్డి మంత్రి వర్గ విస్తరణతో పాటు టీపీసీసీ కమిటీలో అందరికీ సమ ప్రాధాన్యత కల్పించారని కొని యాడారు. రెండో విడతలో ఇచ్చిన మూడు మంత్రి పదవులు ఒకటి బీసీలలో అత్యదికులైన ముదిరాజ్ సామాజిక వర్గంతో పాటు రెండు దళితులకు కేటాయించడాన్ని ఆయన స్వాగతిం చారు. బహుజనులతో పాటు యావత్ తెలం గాణ సమాజమంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటామని తెలిపారు. యావత్ తెలంగాణ ప్రజల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం అభివృద్ధితోపాటు సమన్యాయాన్ని విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు.


NINADAM CINEMA



## పాక్‌లో దంగల్‌ను అందుకే విడుదల చేయలేదు

### ఆనాటి వివరాలు వెల్లడించిన అమీర్ ఖాన్

బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ వైవిధ్యమైన సినిమాలతో ప్రేక్షకులని ఎంతగా అలరిస్తున్నారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అమీర్‌ఖాన్ దర్శకత్వం వహించడంతో పాటు- ప్రధాన పాత్రలో రూపొందిన తారే జమీన్ పర్ 2007లో విడుదలై సంచలన విజయం సాధించింది.. ఇప్పుడు ఈ చిత్రానికి సీక్వెల్‌గా రూపొందించిన సినిమా సితారే జమీన్ పర్ . 2018లో స్పానిష్ ఛాంపియన్స్ మూవీ ఆధారంగా హిందీలో రూపొందించిన ఈ సినిమాకు దివ్య నిధి శర్మ కథ అందించగా . ఆర్.ఎస్. ప్రసన్న దర్శకత్వం వహించాడు. పాక్ లో దంగల్ సినిమా విడుదల కావాలంటే వారు రెండు షరతులు పెట్టారు. మన జాతీయ గీతం, జాతీయ జెండాను మూవీ నుంచి తొలగించాలని అక్కడి సెన్సార్ బోర్డు చెప్పడంతో నేను దానికి ఏ మాత్రం అంగీకరించలేదు. గీతా ఫోగట్ మ్యాచ్ గెలిచిన సన్నివేశంలో భారత జెండాతో పాటు జాతీయ గీతం ఉంటుంది. ఆ రెండింటిని తొలగిస్తేనే ఈ చిత్రానికి అనుమతి ఉంటుందని పాక్ సెన్సార్ చెప్పింది. దీంతో వెంటనే నేను మా సినిమా పాకిస్తాన్ లో విడుదల కాదని చెప్పాను. పాకిస్తాన్ విడుదలను రద్దు చేయడం వల్ల కలెక్షన్స్ విషయంలో కాస్త ప్రతికూల ప్రభావం పడుతుందని నిర్మాతలు నాతో చెప్పారు. అయినప్పటికీ, భారతదేశానికి వ్యతిరేకంగా ఉన్న దేనికీ మద్దతు ఇవ్వకూడదని స్పష్టంగా ఆరోజే చెప్పాను అని అమీర్ ఖాన్ అన్నారు. సినిమా విడుదల వల్ల డబ్బు వస్తుంది, కానీ దేశ ప్రయోజనాల విషయంలో మేము రాజీ పడం. దేశానికి వ్యతిరేకంగా ఏ నిర్ణయానికీ మేము ఒప్పుకోము. ఇది నా ఒక్క నిర్ణయమే కాదు, అందరం కూడా అదే అభిప్రాయంతో ఉన్నామని అమీర్ స్పష్టం చేశారు. 2016లో విడుదలైన 'దంగల్' చిత్రం భారత రెజ్లింగ్ చాంపియన్స్ అయిన ఫోగాట్ సిస్టర్స్ జీవితం ఆధారంగా రూపొందింది. ప్రపంచవ్యాప్తంగా ...2,000 కోట్లకు పైగా వసూలు చేసిన ఈ చిత్రం చైనాలో కూడా ఘన విజయం సాధించింది. కానీ పాకిస్తాన్‌లో మాత్రం రాజకీయ కారణాల వలన విడుదల కాలేదు





## కుబేర మూవీ టీజర్

# విడుదలకు రంగం సిద్ధం

### హైదరాబాద్ వేదికగా నేడు గ్రాండ్ ఈవెంట్

శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తమిళ నటుడు ధనుష్, టాలీవుడ్ నటుడు నాగార్జున, రష్మిక మందన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం కుబేర టీజర్ విడుదలకు రంగం సిద్ధం అయ్యింది. హైదరాబాద్ వేదికగా ఆదవారం ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. వచ్చే వారం రిలీజ్ కాబోతున్న కుబేర సినిమాపై ఆడియెన్స్‌లో ఉన్న ఎక్స్‌పెక్టేషన్స్ అన్నీ ఇన్నీ కావు. ఎప్పు డెప్పుడు సినిమా రిలీజవుతుందా అని ఉత్కంఠగా వేయిట్ చేస్తు న్నారు. పాన్ ఇండియా లెవల్లో తెరకెక్కుతున్న ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర సినిమాస్, అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్లపై సునీ ల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తుండగా. ఈ జూన్ 20 న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే.. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదం జరగడంతో ఈ వేడుకను వాయిదా వేసుకున్నారు. తాజాగాఈ వేడుకకి సంబంధించి కొత్త డేట్‌ని ప్రకటిం చారు. కుబే రా ప్రీ రిలీజ్ వేడుకను జూన్ 15న హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించ బోతున్నట్లు తెలిపారు.



## దర్శకుడిగా మారుతున్న కమెడియన్ రామకృష్ణ



టాలీవుడ్ కమెడియన్ రాహుల్ రామకృష్ణ దర్శకుడిగా మారనున్నారు. నటులు చాలామంది హీరోలుగా లేదా దర్శకులుగా మారుతున్నారు. ఇప్పటికే వేణు బలగం సినిమాతో దర్శకుడుగా మంచి పేరు సంపాదించారు. ఈ క్రమంలో రామకృష్ణ కూడా త్వర లోనే మెగాఫోన్ పట్టి ఒక చిత్రాన్ని తెరకె క్కించనున్నారు. ఈ మేరకు ఆయన ప్రయత్నాలు మొదలు పెట్టారు. తాను దర్శకత్వం వహించనున్న తొలి ప్రాజెక్ట్‌కు సంబంధించి నటీమణుల ఎంపిక ప్రారంభించారు. ఇదే విషయాన్ని తెలియజేస్తూ ఎక్స్ వేదికగా శనివారం ఉదయం ఆయన పోస్ట్ పెట్టారు. దర్శకుడిగా నా తొలి ప్రాజెక్ట్.. మీలో ఎవరికైనా ఆసక్తి ఉంటే దయచేసి మీ షోరీల్స్, ఫొటోలను నా మెయిల్‌కు పంపించగలరని పేర్కొన్నారు. ఈ చిత్రానికి ఆయనే నిర్మాతగానూ వ్యవహరించనున్నట్లు-తెలుస్తోంది. షార్ట్ ఫిల్మ్స్‌తో నటుడిగా మారిన రాహుల్ రామకృష్ణ..'జయమ్ము నిశ్చయమ్మురా'తో పరిశ్రమకి ఎంట్రీ ఇచ్చారు. ఈ చిత్రానికి డైలాగ్ రైటర్‌గానూ వర్క్ చేశారు. 2017లో విడుదలైన 'అర్జున్ రెడ్డి' ఆయనకు గుర్తింపు తెచ్చిపెట్టింది.

# లిప్‌లాక్‌లకు తాను దూరం

- ఓ సినిమాలో అలా నటించినా..ఎడిటింగ్‌లో కట్
- అలనాటి హీరోయిన్ మధుబాల అంతరంగం



'రోజా' మూవీతో సినీ ప్రియుల హృదయాలు గెలుచుకున్న నటి మధుబాల. ఆ తరవాత జెంటిల్‌మెన్, అల్లరి ప్రియుడు వంటి సూపర్ చిత్రాల్లో మధుబాల పేరు సంపాదించుకుంది. మధుబాల ప్రస్తుతం 'కన్నప్ప' కోసం వర్క్ చేస్తున్నారు. ప్రస్తుతం సహాయ నటి పాత్రల్లో నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తోన్న ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ ఆరంభంలో ఎదుర్కొన్న పలు ఇబ్బందుల గురించి మాట్లాడారు. ముఖ్యంగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టినప్పుడు నటిగా తాను కొన్ని షరతులు పెట్టుకున్నానని తెలిపారు. ఒక సినిమా కోసం తాను ఆ రూల్ బ్రేక్ చేయాల్సి వచ్చిందన్నారు. తీరా చూస్తే ఆ సన్నివేశాన్ని తొలగించారని వెల్లడించారు. స్కిన్ షో లేదా ముద్దు సన్నివేశాల్లో నటించడం నాకు నచ్చేది కాదు. అందుకే కథానాయికగా ఎంట్రీ ఇచ్చిన సమయంలోనే ఆయా సన్నివేశాల్లో నటించకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఆ కారణంతోనే చాలా సినిమాలు వదులుకున్నా. అయితే, ఓ సినిమా కోసం నేను ఆ రూల్ బ్రేక్ చేయాల్సి వచ్చింది. సెట్‌లోకి అడుగుపెట్టిన తర్వాత కిస్ సీన్ చేయాలని టీమ్ చెప్పింది. నేను అందుకు అంగీకరించలేదు. కాకపోతే, ఆ సీన్ ముఖ్యమని టీమ్ చెప్పడంతో చేసేది లేకపోయింది. దాంతో లిప్ కిస్ సీన్‌లో యాక్ట్ చేశా. అది నన్నెంతో ఇబ్బంది పెట్టింది. తీరా చూస్తే ఎడిటింగ్ సమయంలో ఆ సన్నివేశం అవసరం లేదని టీమ్ భావించింది. దాంతో సీన్‌ను తొలగించేశారు. ఆ విషయంలో దర్శకుడితో నేను ఏమీ గొడవ పడలేదు. సినిమా కోసం ఎలాంటి సన్నివేశాల్లోనైనా యాక్ట్ చేయాల్సి ఉంటుందని కొంతమంది సీనియర్ నటీమణులను చూశాక నాకు అర్థమైందని మధుబాల చెప్పారు. సల్మాన్ ఖాన్, షారుక్ ఖాన్ చిత్రాల్లో నటించే అవకాశం తనకు వచ్చిందని.. ఆడిషన్స్‌లోనూ తాను పాల్గొన్నానని ఆమె తెలిపారు. అయితే, ఆయా సినిమాలు చివరకు వేరే వాళ్లను వరించాయన్నారు. 'బాజీగర్'లో నటించే అవకాశం మొదట తనకే వచ్చిందని మధు చెప్పారు. పాత్రకు సరైన ప్రాధాన్యం లేదనే ఉద్దేశంతో తాను ఆ ఆఫర్ వదులుకున్నానన్నారు. అదే రోల్‌లో శిల్పాశెట్టి యాక్ట్ చేశారని వివరించారు.

## క్రేజీ హీరోయిన్ శ్రీలీల బర్త్‌డే



రెండు సినిమాలకు సంబంధించి పోస్టర్ల విడుదల ప్రస్తుతం సౌత్‌లో క్రేజీ హీరోయిన్‌గా దూసుకుపోతోంది శ్రీలీల. అనతి కాలంలోనే తన అందం,అభినయం, ఎనర్జీతో మంచి క్రేజ్ సంపాదించుకున్న ఈ ముద్దుగుమ్మ జూన్ 14 తన పుట్టిన రోజును జరుపుకుంది. ఈ సందర్భంగా శ్రీలీలకు పలువురు విషెస్ చెప్పారు. ఆమె నటిస్తున్న రెండు భారీ ప్రాజెక్టుల నుంచి బ్యాక్ టూ బ్యాక్ స్పెషల్ పోస్టర్స్‌ను విడుదల చేశారు నిర్మాతలు. ఇందులో 'ఉస్తాద్ భగత్ సింగ్' ఒకటి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కు తున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయి కగా నటిస్తోంది. ఈ సినిమా నుంచి విడు దలైన పోస్టర్‌లో ఆమె గ్లామర్‌తో పాటు డ్రెస్సింగ్ టస్టైల్ కూడా ఫ్యాన్స్‌ను ఆకట్టు కుంది. ఇందులో శ్రీలీల మరోసారి ట్రెడిషనల్ లుక్‌లో కనిపించి ఫ్యా న్స్‌ను ఫిదా చేసింది. ఈ సిని మాలో ఆమె పాత్రకు సంబం ధించి ఇం కా పూర్తి వివ రాలు బయటకు రాలేనప్పటికీ, పోస్టర్ చూస్తేనే ఆమె పాత్ర పట్ల ఆసక్తి పెరిగింది. ఇక ఈ రెండు పోస్టర్లు బర్త్‌డే సందర్భంగా విడుదల కావడంతో శ్రీ లీల అభిమానులు సోషల్ మీడియాలో భారీగా పోస్టులు షేర్ చేస్తున్నారు.

6tPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741